RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

18వ వసంతంలోకి
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :279 బుధవారం ఫిబ్రవరి 04, 2026, పేజీలు -20 వెల :5/-

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

- రైతులతో ముఖాముఖి ముచ్చటించిన మంత్రి
- యూరియా యాప్ పై సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు
- తేనెటీగల పెంపకంతో అధికాదాయము పొందుతున్న రైతులు
- ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించిన మంత్రి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): రైతుల అవసరాల మేరకు ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తంలో అంశం నిర్ణయించి, దానికి తగ్గ రైతు అనుభవాలు, పొలాల నుండి ప్రత్యక్షంగా రైతులు వాటిని చూసేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులతో ముఖాముఖి ముచ్చటించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు తమ వ్యవసాయ అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రైతు శివ సమగ్ర వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఇఫ్కో కంపెనీ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా వినియోగం - మిగతా2లో

# ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

**మోడీ అమెరికాకు అమ్ముడు పోయారు**
**ఆదానీ కేసులో మోడీకి భయం పట్టుకుంది**
**అమెరికా ట్రేడ్ డీల్ పై రాహుల్ విమర్శలు**



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయినట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి మోదీ తలొగ్గినట్లు ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో మీడియాతో రాహుల్ మాట్లాడారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసు వల్ల ప్రధాని మోదీ తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు ఆరోపించారు. అదానీ పై అమెరికాలో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో కూడా మోదీ ఆందోళనలో ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. మోదీజీ భయపడుతున్నారని, - మిగతా12లో

## జీవన్ రెడ్డి వర్గీయులకు మొండిచేయి

- జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ అనుచరులకు పెద్దపీట
- కాంగ్రెస్ తీరుతో మరోమారు తీవ్ర అసంతృప్తిలో జీవన్ రెడ్డి


2లో

## కేసీఆర్ పై కడుపులో కత్తులు, నోటిలో విషం

**రేవంత్ రెడ్డి విమర్శల పై మండిపడ్డ హరీష్ రావు**



తెలంగాణ పత్రిక ప్రతినిధి: కేసీఆర్ పై కడుపులో కత్తులు, నోటిలో విషం పెట్టుకున్న రేవంత్ రెడ్డి తన అజీర్తిని, అక్కసును మరోసారి బయటపెట్టారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత హరీష్ రావు మండిపడ్డారు. హేట్ స్పీచ్ అంటే ఏమిటో చెప్పడానికి పుస్తకాలు అవసరం లేదు. రేవంత్ రెడ్డి ప్రసంగాలు చాలు. అమెరికా వెళ్లి హార్వర్డ్‌లో నాలుగు రోజులు చదువుకున్నా.. రేవంత్ రెడ్డి తన వెనకటి గుణం మాత్రం మార్చుకోలేదు. కనీస - మిగతా2లో

## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

- ఉచితాలను ప్రకటించడానికి కాదు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి


2లో

## దేశ గోప్యతను అడ్డుకోలేరు



- వాట్సాప్ ప్రైవసీ పాలసీ పై విచారణ
- ఇక్కడి చట్టాలను గౌరవించకుంటే వెళ్లిపోండి
- మెటా సంస్థ తీరు పై సుప్రీం ఆగ్రహం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటా పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు - మిగతా2లో

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్**


12లో



## అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయండి: బండి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: మాజీ సీఎం కేసీఆర్ పై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లాలో - మిగతా2లో

## మన సహనమే విజయానికి బాట

- విమర్శలు వచ్చినా ఓర్పుతో సహించాం
- అదే ఇప్పుడు మనలను ముందకు తీసుకెళ్లింది
- అమెరికాతో వాణిజ్య ఒప్పందం పై ప్రధాని మోడీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఇంతకాలం సహనంగా ఉన్నందువల్లనే అమెరికాతో వాణిజ్య ఒప్పందం అమనకు అనుకూలంగా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ముందడుగగా ఆయన అభివర్ణించారు. ఎన్ని విమర్శలు వచ్చినా - మిగతా2లో




## రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుం టోందని అన్నారు. మరో - మిగతా12లో

## మున్సిపల్ ఎన్నికల్లో జమా ఖర్చుల పై నిఘా

- ప్రతిపైసనూ లెక్కించనున్న అధికారులు

- మిగతా2లో



## తెలంగాణ సాధనలో నాకూ ఓ చరిత్ర ఉంది, అలా అని నేను జాతిపితని అవుతానా

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ప్రత్యేక రాష్ట్రం కోసం సొంత పార్టీ నేతలనే ఎదురించి మంత్రి పదవిని కూడా త్యాగం చేశా 1100 మంది ఆత్మబలి దానాలు చూసి సోనియమ్మ తెలంగాణ ఇచ్చింది. ఒక్కరిద్దరు కొట్లాడితేనే తెలంగాణ రాలేదు. కేసీఆర్ జాతిపిత అంటే ప్రజలు ఒప్పుకోరు.

## రైతులకు తీవ్ర ద్రోహం చేసిన మోడీ

**అమెరికాతో వాణిజ్య ఒప్పంద పై అఖిలేశ్ విమర్శలు**



తెలంగాణ పత్రిక ప్రతినిధి: భారత్ అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చు కోవడం పై సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్- మిగతా2లో

## జీవన్ రెడ్డి వర్గీయులకు మొండిచేయి

-మొదటిపేజీ తరువాయి

దీంతో కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి మోమారు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల టికెట్ల పంపిణీ విషయంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సీట్ల పంపకంలో.. తన గొంతు కోశారని, కాంగ్రెస్ అధిష్ఠానం తన వర్గానికి న్యాయం చేయలేదని అనుచరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా.. 29 టికెట్లు ఎమ్మెల్యే ఎం.సంజయ్ కుమార్ వర్గానికి, 21 టికెట్లు జీవన్ రెడ్డి వర్గానికి పార్టీ అధిష్ఠానం కేటాయించి నట్లు సమాచారం. ఈ అంశం జీవన్ రెడ్డి వర్గంలో మరింత అసంతృప్తిని పెంచినట్లు తెలుస్తోంది. మరోవైపు ఏడాదిన్నర కాలంగా సంజయ్ కుమార్, జీవన్ రెడ్డి మధ్య విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సంజయ్‌కు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడంపై జీవన్ రెడ్డి గతంలోనే ఘాటుగా విమర్శించారు. ఇప్పుడు టికెట్ల అంశంతో ఆ విభేదాలు మరింత ముదిరినట్టు తెలుస్తోంది. మున్సిపాలిటీ టికెట్ల కేటాయింపులో జీవన్ రెడ్డి రియాక్షన్‌పై జిల్లాలో ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్యాంప్ ఆఫీస్ వద్ద భద్రతా ఏర్పాట్లు పెంచారు పోలీసులు. కాంగ్రెస్ పార్టీలో జీవన్ రెడ్డి భవిష్యత్తు క్లైమాక్స్‌కు చేరుకుందనే చర్చలు జోరుగా వినిపిస్తున్నాయి.

## దేశ గోప్యతను అడ్డుకోలేరు

-మొదటిపేజీ తరువాయి

తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. వాట్సాప్ ప్రైవసీ పాలసీపై అసహనం వ్యక్తం చేసారు. భారత్‌లో కార్యకలాపాలు సాగించాలంటే ఇక్కడి చట్టాలను పాటించి తీరాల్సిందేనని స్పష్టం చేసారు. మా దేశ గోప్యతతో మీరు ఆడుకోలేరు. మా డేటాకు సంబంధించి ఒక్క అంకెను పంచుకోవడానికి కూడా మిమ్మల్ని అనుమతించము' అని అమెరికాకు చెందిన మెటాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మందలించారు. దేశ చట్టాలను పాటించకపోతే భారతదేశం విడిచి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీకి సంబంధించిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తాజాగా విచారించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను పంచుకోవడం దోపిడీ అని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. దేశంలోని లక్షలాది మంది పేదలు, చదువురాని ప్రజలు ప్రైవసీ పాలసీని అర్థం చేసుకోగలరా అని మెటా ప్రతినిధులను చీఫ్ జస్టిస్ సూటిగా ప్రశ్నించారు .కొన్ని సందర్భాల్లో మెటా పాలసీలు అర్థం చేసుకోవడం తమకే ఇబ్బందిగా మారుతోందని, అలాంటప్పుడు గ్రామీణ భారత దేశ ప్రజలకు ఎలా అర్థం అవుతుందని ప్రశ్నించారు. కాగా, మెటా ఇంజినీరింగ్ బృందం ఇతరుల వాట్సాప్ మెసేజ్‌లను చదవగలదని వాట్సాప్ అంతర్జాతీయ వినియోగదారుల బృందం ఇటీవల అమెరికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా సుప్రీంకోర్టు హెచ్చరికలు మెటాను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నాయి. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు. ఇక దేశంలోని లక్షలాదిమంది పేద, చదువురాని ప్రజలు ఈ విధానాలను ఎలా అర్థం చేసుకుంటారని ప్రశ్నించారు. 2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది.

## సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్

-మొదటి పేజీ తరువాయి

ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఆ పథకానికి బడ్జెట్ లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. ప్రతి జిల్లాకూ బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందన్నారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయండి: బండి

-మొదటి పేజీ తరువాయి

మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లాలో బండి సంజయ్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ శ్రేణులు కష్టపడి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.'నేను కేసీఆర్‌ని గజగజ వణికించా. నా తలకాయను కేసీఆర్.. ఆరు ముక్కలు చేస్తానని గతంలో అన్నారు. ఆయన సంగతి తేల్చేందుకు ఫామ్‌హౌస్‌కు వస్తానని చెప్పా. ఫామ్‌హౌస్‌లో ఉన్న కేసీఆర్‌ను బజార్‌కు లాక్కొచ్చా. కేసీఆర్ మెడలు వంచింది నేనే. నేను ఎవరికీ భయపడను. గడీల నుంచి కేసీఆర్‌ను నేనే బయటకు తీసుకువచ్చా' అని బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు.

# కేసీఆర్ పై కడుపులో కత్తులు, నోటిలో విషం

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి ప్రసంగాలు చాలు. అమెరికా వెళ్లి హార్వర్డ్ లో నాలుగు రోజులు చదువుకున్నా.. రేవంత్ రెడ్డి తన వెనకటి గుణం మాత్రం మార్చుకోలేదు. కనీస సంస్కారం రాలేదు. చిల్లర మాటల్లో, వెకిలి చేతల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు హైదరాబాద్‌లో జరిగిన రావి నారాయణ రెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై హితబోధ చేసిన కొద్ది నిమిషాలు కూడా గడవకముందే, అదే వేదికపై రేవంత్ రెడ్డి తన అసలు స్వభావాన్ని, తన మాటల ద్వారానే బయటపెట్టుకున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ముగియకముందే, రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారు. విద్వేష రాజకీయాలకు, నరంలేని నాలుకతో విషం చిమ్మే కుసంస్కారానికి నిలువెత్తు నిదర్శనం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు. దేశానికి గాంధీ జాతిపిత అయినట్లే, తెలంగాణను సాధించిన కేసీఆర్ జాతి పితనే. రేవంత్ రెడ్డినాలుగు కోట్ల ప్రజలు ఏకమై స్వరాష్ట్రం కోసం కొట్లాడుతుంటే ఆంధ్రా పాలకుల బూట్లు తుడుస్తున్న నీకు కేసీఆర్ గురించి, తెలంగాణ ఉద్యమం గురించి ఎలా తెలుస్తుందన్నారు.ఉద్యమకారుల పైకి తుపాకి ఎక్కుపెట్టిన నీకు ఉద్యమకారుల గురించి మాట్లాడే హక్కు ఉందా రేవంత్ రెడ్డి అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రశ్నిస్తే, నిలదీస్తే అరెస్టులు, కేసులతో నిరంకుశంగా వ్యవహరిస్తున్న నీకు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే హక్కు ఉందా.. రేవంత్ రెడ్డి అని ఘాటు విమర్శలు చేశారు. అధికారాన్ని ప్రజల బాగు కోసం కాకుండా, ప్రతిపక్షాలపై రాజకీయ కక్షల కోసం వినియోగిస్తున్న నీకు అధికార దుర్వినియోగం గురించి మాట్లాడే హక్కు ఉందా.. రేవంత్ రెడ్డి అన్నారు. లక్కీ లాటరీలో ముఖ్యమంత్రి అయిన నీకు ఇవన్నీ ఎలా తెలుస్తాయి..? ఎలా అర్థం అవుతాయి రేవంత్ రెడ్డి..? నువ్వు అమెరికాలోని హార్వర్డ్ వెళ్లినా, అంతరిక్షం వెళ్లినా నీ చెత్త బుద్ధి మారదు, నోటి మురికి పోదు అన్నది సుస్పష్టమైందని హరీష్ రావు ఎద్దేవా చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో జమా ఖర్చుల పై నిఘా

-మొదటిపేజీ తరువాయి

పోలింగ్ ఈనెల 11న జరుగనుండగా మంగళవారం నుంచి ఎన్నికల ప్రచారంపై అభ్యర్థులు చేసే ఖర్చు లెక్కింపు అధికారికంగా అమలులోకి వస్తుంది. ఎన్నికల ఖర్చును నిశితంగా తనఖీ చేస్తారన్న విషయాన్ని ప్రతీ అభ్యర్థి గుర్తుంచుకోవాలని అధికారులు సూచించారు. ఖర్చు రిజిస్టర్‌ను నిర్వ హిస్తున్నారా? ప్రతీ ఖర్చుకు బిల్ లేదా రశీదు ఉందా? ఖర్చు పరిమితి దాటిందా? పార్టీ చేసిన ఖర్చు మీ ఖర్చులో చూపించారా?, సోష ల్ మీడియా ఖర్చు చేపించారా? ప్రచారానికి ఎన్ని వాహనాలు వాడుతున్నారు? అనుమతి తీసుకున్నారా? వాహనాలపై ఫ్లెక్సీలు అనుమతి మేరకే ఉన్నాయా? ర్యాలీలు, రోడ్ షోలు అనుమతి తీసుకున్నారా? తదితర వాటిని తనిఖీ చేస్తారు. కనుక మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎన్నికల సంఘం నిర్దేశిరచిన నియమ నిబంధనలను తూ.చ. తప్పక పాటించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి గడువు వారం రోజులే ఉండడంతో బరిలో నిలిచన అభ్యర్థులు హైరానా పడుతున్నారు. మరోవైపు అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఖర్చు పరిమితిపై ఎన్నికల అధికారులు లెక్కింపు చేపట్టనున్నారు. పార్టీ అభ్యర్థి అయినా, స్వతంత్ర అభ్యర్థి అయినా ఇద్దరికీ ఖర్చు పరిమితి ఒకేలా ఉంటుంది. నగర పంచాయతీలకు రూ.2లక్షలు, గ్రేడ్3 మున్సిపాలిటీలకు రూ.3లక్షల వరకు, గ్రేడ్ 2 మున్సిపాలిటీలకు రూ.4లక్షల వరకు, గ్రేడ్1 మున్సిపాలిటీలకు రూ.5లక్షల వరకు అభ్యర్థులు ఖర్చు చేయవచ్చు. ఫ్లెక్సీలు, బ్యానర్లు, వాహనాల అద్దె, మైక్ లేదా డీజే, సభలు, సమావేశాల నిర్వహణ, సో షల్ మీడియా ప్రచారం, కార్యకర్తలకు భోజనాలు, తాగునీరుపై పెట్టిన వ్యయాలన్నిటినీ ఎన్నికల ఖర్చు కిందే లెక్కిస్తారు. పార్టీ చేసిన ఖర్చు కూడా అభ్యర్థి ఖర్చుగానే పరిగణిస్తారు. ప్రతీ అభ్యర్థి తప్పనిసరిగా ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ నిర్వహించాలి. ఎన్నికల అధికారికి మధ్యలో, ఎన్నికల తర్వాత 30 రోజులలోపు రిజిస్టర్ తప్పక చూపించాలి. ఖర్చుల పరిమితి మించితే ఎన్నిక రద్దయ్యే ప్రమాదం ఉంది. అనర్హత వేసే, భవిష్యత్తు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించే అవకాశం ఉంది. ఎన్నికల ఖర్చు విషయంలో పార్టీ అభ్యర్థికి ప్రత్యేక సడలింపు అంటూ ఏమీ ఉండదు. స్వతంత్ర అభ్యర్థికీ అదే పరిమితి వర్తిస్తుంది. అభ్యర్థుల ఖర్చులపై అధికారులు గట్టి నిఘా వేసి ఉంచుతారు. ప్రతీ రూపాయి లెక్కిస్తారు. అయితే అభ్యర్థి అనుమతితో లేదా ఆదేశంతో జరిగిన ప్రతీ ఖర్చు కచ్చితంగా లెక్కలోకి వస్తుంది.

# మన సహనమే విజయానికి బాట

-మొదటిపేజీ తరువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకుని వచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటు న్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. పార్లమెంట్ కార్యకలాపాలకు ముందు ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సన్మానించారు.

# రైతులకు తీవ్ర ద్రోహం చేసిన మోడీ

-మొదటిపేజీ తరువాయి

ఈ ఒప్పందం వల్ల అమెరికా వ్యవసాయోత్పత్తులకు భారత్ మార్కెట్‌ను తెరవడం.. దాదాపు 70 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ద్రోహం చేసినట్లేనని ఆయన ఆరోపించారు. ఈమేరకు ఆయన మంగళవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'రైతులపై బిజెపి మళ్లీ దాడి చేసింది. ఈ ఒప్పందంపై బిజెపి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి. ఈ ఒప్పందం చేసుకోవాలని మీపై జరిగిన ఒత్తిడి ఏమిటి? అమెరికన్ వ్యవసాయోత్పత్తులు, ఆహార ధాన్యాలకు భారతదేశ మార్కెట్లను తెరవడం మన దేశ రైతులను మోసం చేయడమే. ఇప్పటికే దేశంలో 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. స్వాతంత్య్రానికి ముందే బిజెపి సభ్యులు, వారి మిత్రపక్షాలు విదేశీయుల ఏజెంట్లుగా ఉన్నారు. నేటికీ వారు విదేశీ ఏజెంట్లుగానే ఉన్నారు. బిజెపి సభ్యులు, వారి మిత్రులు పదేపదే స్వావలంబన, స్వదేశీ గురించి మాట్లాడతారు. అలాంటిది.. దేశ ఆర్థిక వ్యవస్థను మోసం చేసినందుకు, అమెరికాతో ఒప్పందం చేసుకునేందుకు వారు ఎంత కమిషన్ సంపాదించారో ప్రజల్లోకి వెళ్లి చెప్పాలి' అని ఎక్స్ పోస్టులో అఖిలేష్ నిలదీశారు. అలాగే బిజెపి అనుసరిస్తున్న విధానాలు రైతులపై మాత్రమే కాకుండా దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి వర్గాలపై కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఎందుకంటే ఆహార ధాన్యాలు, వ్యవసాయ ఉత్పత్తుల నుండి లాభాలు ఆర్జించడానికి దారితీస్తుంది. దీనివల్ల కొత్తగా మధ్యవర్తులు ఆవిర్భవిస్తారు. ఫలితంగా అన్ని ఆహార పానీయాలు మరింత ఖరీదవుతాయి. అదే సమయంలో బిజెపి ఈ కంపెనీల నుండి విరాళాలను కూడా సేకరిస్తుంది. దీనివలన ఆహార, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు మరింత పెరుగుతాయి. క్రమంగా ఇది మన రైతుల వ్యవసాయాన్ని, వారి ఆదాయాన్ని తగ్గిస్తుంది. వారి భూమిని ధనవంతులకు, కార్పొరేషన్లకు అమ్మవలసి వస్తుంది. భూమిని స్వాధీనం చేసుకోవమే బిజెపి, వారి మిత్ర పక్షాల అంతిమ లక్ష్యం అని అఖిలేష్ ఎక్స్‌లో తీవ్రంగా విమర్శించారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రైతు శివ సమగ్ర వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఇఫ్కో కంపెనీ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా వినియోగం, దాని ప్రయోజనాలు, సరైన వాడక విధానంపై రైతులకు సమగ్రంగా వివరించారు. పీజేటీఎస్ఏయూ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు , డాక్టర్ అరుణశ్రీ యాసంగి వరిలో వచ్చే పురుగులు, తెగుళ్లు,వాటి సమర్థవంతమైన యాజమాన్యం పై రైతులకు శాస్త్రీయంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా యూరియా యాప్ అమలుపై మంత్రి స్వయంగా రైతులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సులభంగా జరుగుతుండటంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా లభ్యత, సమయానికి సరఫరా వంటి అంశాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు తెలిపారు. తేనెటీగల పెంపకం చేస్తూ అధిక ఆదాయం సాధిస్తున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన రైతు రామక్రిష్ణని, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభాలు పొందుతున్న రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు శివని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వినూత్న వ్యవసాయ విధానాలను మరింత మంది రైతులు అనుసరించేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కంది కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రాల వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందని, మధ్యవర్తుల బెడద తగ్గిందని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతుల అవసరాల మేరకు అంశాలను ముందుగానే నిర్ణయించాలని అధికారులకు సూచించారు. నిర్ణయించిన అంశాలకు అనుగుణంగా రైతుల అనుభవాలు, విజయగాథలను క్షేత్రస్థాయిలో పొలాల నుంచే ప్రత్యక్షంగా ఇతర రైతులు చూసేలా ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతున్న తీరును, రైతులకు చేరువయ్యేలా అధికారులు, శాస్త్రవేత్తలు చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీ కైవసం చేసుకుంటాం

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)ఫిబ్రవరి 03.





కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి, ఆమనగల్ మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించుకుందామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.సోమవారం కల్వకుర్తి పట్టణంలోని విజయేందర్ నివాసంలో పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీసింగ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పట్టణాలు అభివృద్ధి పథంలో రాణిస్తున్నాయన్నారు. కల్వకుర్తి పట్టణంలో 70 కోట్లతో , ఆమనగల్ పట్టణంలో 68 కోట్లు తో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలో మెజార్టీతో గెలుపొంది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని 22 వార్డులలో 20 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, ఆమనగల్ మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా శ్రీనివాస్ గౌడ్ లను నియమించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అభ్యర్థుల వీరే : 1వ వార్డు వడ్డే శివ, 2వ వార్డు ప్రియాంక రంజిత్, 4వ వార్డు, ఉమ్లి హనుమ నాయక్, 5వ వార్డు కర్ణాకర్ రెడ్డి, 6వ వార్డు రేణుక రాజశేఖర్, 7వ వార్డు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,8వ వార్డు పద్మ,10వ వార్డు షేక్ ఏజాస్, 12వ వార్డు మిర్యాల ప్రభావతి, 13వ వార్డు బృంగి ఆనంద్ కుమార్, 14వ వార్డు కొలుకుల హైమావతి శ్రీనివాసులు, 15వ వార్డు అస్మిత చంద్రకాంత్ రెడ్డి, 16వ వార్డు లలితా వెంకట్ రెడ్డి, 17వ వార్డు షాన్ వాజ్ ఖాన్, 18 వ వార్డు రజియా బేగం మక్బూల్, 19వ వార్డు సోఫీ మహమూద్, 20వ వార్డు చిమ్ముల లలితా శ్రీకాంత్ రెడ్డి, 21వ వార్డు మబ్బు రామరాజు, 22వ వార్డు రాజేష్ కుమార్ లకు భీ ఫామ్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు జిల్లెల రాములు, మాజీ సర్పంచ్ లు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, వావిళ్ళ సంజీవ్ కుమార్ యాదవ్, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, రవి గౌడ్, రమాకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో షేర్‌వాల్ టెక్నాలజీకి ప్రశంసలు

**-ఆరూరు గ్రామంలో ఇళ్లను పరిశీలించిన హౌసింగ్ ఎండీ వి.పి. గౌతమ్**

సదాశివపేట ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక)





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఆరూరు గ్రామపంచాయతీ పరిధిలో షేర్‌వాల్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఇళ్లను హౌసింగ్ శాఖ ఎండీ వి.పి. గౌతమ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన ఐదు లక్షల రూపాయల వ్యయ పరిమితిలోనే నాణ్యమైన ఇళ్లను పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ విధానంతో నిరుపేదలకు సుస్థిరమైన, భద్రమైన గృహాలు అందించవచ్చని పేర్కొన్నారు. లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ ప్రథమ పౌరురాలు శ్రీమతి నాయికోటి లావణ్య--మధు మాట్లాడుతూ, హౌసింగ్ ఎండీ ఆరూరు గ్రామానికి రావడం ఎంతో ఆనందకరమని తెలిపారు. ఆయన సూచనలు, సలహాలతో గ్రామంలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిడీ చలపతిరావు, ఆర్డీవో జనార్ధన్, ఎంపీడీవో కె.లక్ష్మి, ఎంఆర్ఓ బాలరాజ్, సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, డీఈ మాధవ రెడ్డి, ఏఈ హౌసింగ్ రేష్మ, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ గౌడ్, ఉపసర్పంచ్ విట్టల్, మాజీ సర్పంచ్ మధు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మా ప్లాట్ల సమస్యను పరిష్కరించండి

**-ఎమ్మెల్సీకి బాధితుల విన్నపం**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక





సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని పెద్ద చెరువు పరిధిలో తమ ప్లాట్లు కోల్పోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితులు మంగళవారం పెద్ద చెరువు వద్ద ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పైసా పైసా కూడబెట్టి ఇంటి స్థలాలు కొనుగోలు చేశామని, అయితే అధికారులు చెరువు తూము విడవకపోవడంతో చెరువు నిండి తమ ప్లాట్లు మునిగిపోయాయని వాపోయారు. ఈ సమస్యను పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారం జరగలేదని తెలిపారు. ఎఫ్‌టీఎల్ (ఫ్లూ) పెరగడంతో తమ ప్లాట్లు పూర్తిగా నీట మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**భూమికి భూమి ఇవ్వాలి**

చెరువు ఎఫ్‌టీఎల్ కారణంగా ప్లాట్లు కోల్పోయిన బాధితులకు భూమికి భూమి ఇవ్వాలని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, పెద్ద చెరువు పరిధిలో రీ-సర్వే నిర్వహించి హద్దులను స్పష్టంగా గుర్తించాలని ఆదేశించారు.

బాధితులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్సీ, నామమాత్రపు టీడీఆర్ ఇచ్చి సమస్యను ముగించే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. బాధితులకు మార్కెట్ విలువ ప్రకారం తగిన పరిహారం అందించాల్సిందేనని డిమాండ్ చేశారు.

# సింగరేణి కార్పొరేట్ ఎస్‌డపిసి నందు 4 రోజుల ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3

సింగరేణి వ్యాప్తముగా గల ఎస్‌డపిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల లో భాగముగా మంగళవారం నుండి 06.02.2026 వరకు కొత్తగూడెం ఎస్‌డపిసి ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించే 53 వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగకరమైనదని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్‌డ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్‌డ పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. అనంతరం ట్రాఫిక్ యస్.ఐ ప్రవీణ్ కుమార్ మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, డ్రైవర్ హ్యాండ్ సిగ్నల్స్, రోడ్డు భద్రతా నియమాల గురించి బోధించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ తో పాటు డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# చించాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ చారికి సన్మానం

ముధోల్:03ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)



ముధోల్ మండలంలోని చించాల ప్రభుత్వ పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులుగా రాజశేఖర్ చారి మంగళవారం బాధ్యతలను చేపట్టారు. దీంతో ఎన్ఎస్ యూ ఐ ముధోల్ నియోజకవర్గ నాయకులు శశికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పోటీ పరీక్షల్లో ప్రత్యేక తరగతులను నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. పదో తరగతి విద్యార్థులకు ఉత్తమ మార్కులను సాధించే దిశగా బోధనలు చేస్తామ ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యూ ఐ నాయకులు నిఖిల్,సంఘ చరణ్ ఉన్నారు.

# ఉపాధి హామీ పనులపై క్షేత్ర స్థాయి తనిఖీ

**-కూలీలకు భద్రతా సూచనలు -పనుల కొలతల్లో పారదర్శకతకు సర్పంచ్ ఆదేశాలు**



అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 3, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట మండలం, తిరుమలకుంట గ్రామం లో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామంలో కొనసాగుతున్న కాలువల శుభ్రత, మట్టి పనులు, మొక్కల నాటకం తదితర ఉపాధి హామీ కార్యక్రమాలను సందర్శించి పనుల నాణ్యతపై అధికారులతో పాటు కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులు గ్రామ అభివృద్ధికి కీలకమని, అందువల్ల ప్రతి పని ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో జరగాలని సూచించారు. ముఖ్యంగా కూలీలు పనిచేసే సమయంలో భద్రతా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా తగినంత నీరు తీసుకోవడం, తల కప్పులు ధరించడం వంటి జాగ్రత్తలను గుర్తు చేశారు. అలాగే పనులకు సంబంధించి ప్రభుత్వం కేటాయించిన మీటర్ల కొలతలు ఖచ్చితంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. “పనుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం ఉండకూడదు. కొలతల్లో తప్పులు జరిగితే కూలీలకు నష్టం జరుగుతుంది, ప్రభుత్వ నిధుల దుర్వినియోగంగా మారుతుంది” అని హెచ్చరించారు. అందుకే ప్రతి పని పూర్తైన వెంటనే పర్యవేక్షణ అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు ఉపాధితో పాటు మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని సర్పంచ్ పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామం స్వావలంబన దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ కార్యదర్శి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# జహీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న హనుమాన్ టెంపుల్ నిర్మాణం చేపట్టాలి

**-బీసీ మైనారిటీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మమ్మద్ ఇమ్రాన్**

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 3(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న హనుమాన్ టెంపుల్ నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీనగర్ ప్రజల చిరకాల కోరిక అయిన హనుమాన్ టెంపుల్ నిర్మాణం ఇప్పటివరకు పూర్తికాకపోవడం దురదృష్టకరమన్నారు. రాబోయే మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో గెలుపొందే కౌన్సిలర్ తప్పకుండా ఈ టెంపుల్ నిర్మాణ బాధ్యతను స్వీకరించి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఆలయ నిర్మాణం పూర్తయితే గాంధీనగర్ ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక అవసరాలు తీరడమే కాకుండా ప్రాంతంలో ఐక్యత, శాంతి మరింత బలపడుతుందని తెలిపారు. ఇప్పటివరకు వచ్చిన ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం వల్లే టెంపుల్ నిర్మాణం పెండింగ్‌లో ఉందని విమర్శించారు. కనీసం ఈ ఎన్నికల తర్వాత అయినా గెలిచే కౌన్సిలర్ ప్రజల ఆకాంక్షలను గౌరవించి హనుమాన్ టెంపుల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని మమ్మద్ ఇమ్రాన్ గట్టిగా డిమాండ్ చేశారు. గాంధీనగర్ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు బాధ్యతతో పని చేయాలని, ముఖ్యంగా ఆలయ నిర్మాణం విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి నందు స్వామి పేర్ల చందు ప్రదీప్ రాజు రామ్ చందర్, కిరాణా మధు శేఖర్ విజయ్ శ్రీనివాస్ కాలనీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# “ఎప్పటికప్పుడు మిషన్ భగీరథ నీటినాణ్యతను పరిశీలించాలి!

సదాశివనగర్, ఫిబ్రవరి3(తెలంగాణ పత్రిక):



మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా చేసే త్రాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆ పథక డిఈ ప్రవీణ్ రెడ్డి అన్నారు.మంగళవారం సదాశివనగర్ మండలంలోని వజ్జపల్లి తండాలో సమ్మర్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా తండాలో పర్యటించారు.తండాలో ఇంటింటికి తిరిగి మిషన్ భగీరథ నీటినాణ్యత నిర్వహణపై అవగాహన చేశారు.మిషన్ భగీరథ నీటిని సక్రమంగా నిర్వహించకుంటే చర్యలు తీసుకుంటామన్నారు.నీళ్ల ట్యాంకును ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు.నీళ్ల ట్యాంకు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్,ఉప సర్పంచ్ రవీందర్,ఎంపీడీఓ సంతోష్ కుమార్,భగీరథ ఏఈ శ్రీధర్ రెడ్డి,సూపర్వైజర్ నాగేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డి,మిషన్ భగీరథ సిబ్బంది,గ్రామస్థులు ఉన్నారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీ 11వ వార్డు అభ్యర్థిగా పొన్న దశరథ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి




సంగారెడ్డి ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి 11వ వార్డు ప్రజలకు నమస్కారం మన 11 వ వార్డు అభివృద్ధి పథంలో నడవాలి అంటే పొన్న దశరథ రెడ్డి గారికి కారు గుర్తుకు ఓటు వేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మన 11 వ వార్డులో ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తారు కావున అన్ని హామీలు ఇస్తున్నాడు కనుక మనము పొన్న దశరథరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు నమస్కరించి తెలియజేయునది ఏమనగా. కారు గుర్తుకు ఓటు వేసి ఏ వార్డుల లేనటువంటి మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. మన పాలకొండ వార్డులో ఇలాంటి నీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం కల్పిస్తానని తెలియజేశారు. అలాగే మన వార్డులో ముఖ్యమైన వీధుల్లో విద్యుత్ దీపాలు మరియు సీసీ కెమెరాలు ఏర్పాటు కృషి చేస్తానని తెలియజేశారు. సీసీ రోడ్లు లేని విధులకు సీసీ రోడ్లు వేస్తానని మరమ్మత్తులు అవసరం ఉన్న చోట రోడ్డు మరమ్మత్తు చేపిస్తామని హామీ ఇవ్వడం జరిగినది. పారిశుద్ధానికి పెద్దపీట వేసి అండర్ డ్రైనేజీ పైపులు లేని వీధులన్నీ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. అర్హులైనటువంటి వృద్ధాప్య మరియు వితంతువుల పింఛన్లు లేని వారికి తక్షణమే ఇప్పించి పూర్తి బాధ్యత తీసుకుంటానని తెలిపారు మన వార్డులో పుట్టబోయే ప్రతి ఆడపిల్ల మహాలక్ష్మికి నా సొంత సహాయంగా రూ. 50,000 ఫిక్స్ డిపాజిట్ చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగినది. మంచి పనులు చేసిన ప్రతి ఒక్కరిని గెలిపించే బాధ్యత ప్రజలకు ఉంటుందని అలాంటప్పుడు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి అన్ని పనులు చేపట్టే విధంగా నేను మీ అంటే ఉంటానని పొన్న దశరథ్ రెడ్డి తెలియజేశారు. ఏ సమస్య వచ్చినా నాకు తెలియజేస్తే అలాంటి పరిష్కారాలన్నీ నేను చూసుకుంటానని ప్రజలు ఇబ్బంది పడకుండా అందరి సహకారాలతో నన్ను భారీ మెజార్టీతో గెలిపించగలరని నమస్కరించి కోరుచున్నాను.

## ఉపాధి హామీ పక్కాగా..పారదర్శకంగా చేయాలి

-సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్

సదాశివనగర్, పిబ్రవరి3(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం వజ్జపల్లి తండాలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో గతంలో100 రోజులు పని దినాలు కల్పించేది కానీ ప్రభుత్వం కొన్ని స్వల్ప మార్పులు చేస్తూ ఉపాధి హామీ పనులను 125 రోజులకు పొడిగించారు.గ్రామ పంచాయతీలోని ప్రతి ఒక్క జాబ్ కార్డ్ కలిగిన కూలీలు పనులను చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్, సీనియర్ మేట్ పీర్యా, నాయకులు కపుర్య, భోజ్య, మోతిరం, పుల్యా, మోహన్ సింగ్, మంగ్య, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ శంఖారావం

-22 వార్డుల అభ్యర్థులకు భీ-ఫార్ముల పంపిణీ

-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా అధికారిక ఆరంభం

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 3, తెలంగాణ పత్రిక.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమైంది. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు బలపరిచిన 22 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులకు భీ-ఫార్ములను అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమం అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రాంగణం కిటకిటలాడింది. పార్టీ జెండాలు, నినాదాలతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. ఈ భీ-ఫార్ముల పంపిణీతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి అధికారికంగా శ్రీకారం చుట్టినట్లు అయింది. పార్టీ అధిష్టానం నిర్ణయాల మేరకు అభ్యర్థుల ఎంపిక ప్రజలతో నిత్యం మమేకమై సేవ చేసే నాయకులకే ఈసారి అవకాశం కల్పించినట్లు కాంగ్రెస్ నాయకత్వం స్పష్టం చేసింది. పార్టీ క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ అభ్యర్థుల ఎంపిక జరిగిందని తెలిపారు. భీ-ఫార్ములు అందుకున్న అభ్యర్థులు: దేరంగుల ప్రసాద్, దగ్గుమళ్ళ మౌనిక, చిన్నంశెట్టి శ్రీను, కట్టా సింధుజ, కొట్టే నాగ సునీత, జూపల్లి శశికళ, బూసి పాండురంగ, షేక్ రెహానా, కారం కనకదుర్గ, మిండా హరిబాబు, నార్లపాటి మహేష్, అట్టం రమ్య, జూపల్లి రమేష్ బాబు, కాంద్రకోట ఉదయ్ కుమార్, మోర్ల రాజేశ్వరి, దండ బత్తుల ఆదిలక్ష్మి, చారుగుండ్ల లక్ష్మీ శైలజ, తిరుమల శెట్టి వెంకన్న బాబు, జేష్ట సత్యనారాయణ చౌదరి, షేక్ నూర్జహాన్, తగరం నిర్మల (సిపిఎం), నార్లపాటి దివాకర్. అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ – ఎమ్మెల్యే జారె ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, “అశ్వారావుపేట సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. మున్సిపల్ ఎన్నికలు ప్రజలకు మెరుగైన పాలన అందించే పునాది. ప్రతి వార్డులో ప్రజా సమస్యలను నేరుగా పరిష్కరించే శక్తి కాంగ్రెస్ పార్టీకి ఉంది. ఈసారి అశ్వారావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలి” అని పిలుపునిచ్చారు.
తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, పేదల సంక్షేమం వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతోందని తెలిపారు. అభ్యర్థులకు స్పష్టమైన దిశానిర్దేశం భీ-ఫార్ములు అందుకున్న అభ్యర్థులు పార్టీ క్రమశిక్షణను పాటిస్తూ ప్రజల మధ్య ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ విధానాలను వివరించి ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహ వెల్లువ ఈ కార్యక్రమంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ప్రతి వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, కౌన్సిలర్ ఇన్చార్జీలు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

-ఏఐఎంఐఎం పార్టీ మండల అధ్యక్షులు షేక్ రబ్బానీ

జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 3(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరాసంగం మండలం లో ప్రసిద్ధి గాంచిన శ్రీ కేతకి సంగమేశ్వర దేవస్థానం లో మహాశివరాత్రి జాతర కోసం విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఝరాసంగం మండల ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షులు షేక్ రబ్బానీ అన్నారు. ఈ నెల 15, 16, 17వ తేదీల్లో శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై ఝరాసంగం మండల ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షులు షేక్ రబ్బానీ మాట్లాడుతూ ఉత్సవాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లు పకడ్బందీగా మహాశివరాత్రి జాతరను పండుగగా భావించి భక్తులు సులభంగా వేగంగా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. శివ స్వాములకు సులభ దర్శనం జరిగే విధంగా చూడాలని, దర్శన సమయం కూడా అరగంట అదనంగా పెంచాలన్నారు. పుర ప్రముఖులకు గతంలో మాదిరి అందజేసి సులభ దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలాని. ప్రస్తుతం భక్తుల కోసం రెండు క్యూలైన్ల సిస్టం ఉన్న దృష్ట్యా వీఐపీల కోసం మూడో క్యూలైన్ శివరాత్రి లోగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ ప్రాంగణం వద్ద భక్తులకు తాగునీరు, కుర్చీలు, పందిల్ల సౌకర్యం కల్పించాలని. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. బస్టాండ్ లో మూత్రశాలలు, తాగునీరుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని. కంట్రోల్ రూమ్‌ల వద్ద ప్రజా సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి మైకు ద్వారా భక్తులకు తెలియజేసే సౌకర్యం కల్పించాలన్నారు.జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు శాశ్వత సీసీ కెమెరాలను పెట్టాలన్నారు. జాతర విజయవంతం చేసేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సూక్ష్మస్థాయి ప్రణాళికలు రూపొందించాలన్నారు. జాతరలో ఆధ్యాత్మికత భక్తిభావం ఉట్టిపడేలా భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు ఉండాలన్నారు మహా శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన ఏర్పాట్లు చేయాలని. భక్తులు స్వామి వారి దర్శనాన్ని వేగంగా, సౌకర్యంగా చేసుకునేలా ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని కోరారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి జాతర సందర్భంగా ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వలంటీర్‌లను ఏర్పాటు చేయాలని. అగ్ని మాపక అధికారులు ఆలయ సిబ్బందికి అగ్ని మాపక పరికరాలు వాడే విధానంపై ముందస్తు అవగాహన కల్పించాలని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్య కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మూడు రోజులు తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని నీటి సరఫరా అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా నిరంతరం వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని మెరుగైన పారిశు ద్ధ్యం పనులు చేపట్టాలని. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని అన్నారు, అమృత గుండం దగ్గర కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ నుంచి దర్శనానికి వచ్చిన భక్తులను స్నానాలు చేసి బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలన్నారు ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఝరాసంగం మండల ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షులు షేక్ రబ్బానీ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఝరాసంగం మండల ఆయా గ్రామీణ ప్రాంతాలు, సైతం అవసరమైన ఏర్పాట్ల కోసం మసీదుల వద్ద విద్యుత్ దీపాలు ఎక్కడైనా అప్రోచ్ రోడ్డు గుంతల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని అన్నారు మసీదుల వద్ద హైమాస్ లైట్ వీధి దీపాల పని తీరు పర్యవేక్షించాలని మసీదుల వద్ద పారిశుద్ధ్య మురికి కాలువలు నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు మండల అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని పంచాయతి అధికారులను కోరారు సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు రంజాన్ మాసంలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర వ సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యుత్తు అధికారులకు సూచించారు. ఏదేని విద్యుత్తు సమస్య వచ్చినా తక్షణమే స్పందించేందుకు మసీదు పెద్దలకు ఆ ప్రాంతం యొక్క లైన్ మెన్ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచాలని అన్నారు ఇషా నమాజ్ తర్వాత రాత్రి సమయంలో జరిగే ప్రత్యేక ప్రార్థనలు సహర్ సూర్యోదయానికి ముందు వేకువజామున చేసే భోజనం ఈ సమయంలో విద్యుత్ శాఖ అధికారులకు రంజాన్ సమయాలను తెలియజేసి, ఆ సమయంలో పవర్ కట్స్ చేయకుండా చూడాలని ముందస్తుగా సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల ఆయా గ్రామాలలో వంటి ప్రాంతాలలో ఇబ్బందులను నివారించాలని కోరారు

# సంగారెడ్డి మున్సిపాలిటీ 11వ వార్డు అభ్యర్థిగా మీ గడ్డం తులసిరామ్ ను మెజారిటీతో గెలిపించాలని వినతి

సంగారెడ్డి ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి పట్టణ మున్సిపాలిటీ పదకొండవ వార్డు అభ్యర్థిగా గడ్డం తులసిరాం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చేతి గుర్తుకే మన ఓటు అని జోరు ప్రచారంలో మునిగిపోయారు. ఇదివరకు అదే వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ గా చేసిన అనుభవం ఉన్నది కనుక ఆయన చేసిన పనులు మంచిగా అనిపిస్తేనే ఓటు వేయాలని ఆయన సూచించారు. ఇలాంటి అప్పుడు ప్రజలు బాగోగులు చూసుకోవడం అనేది బాగుంటుంది కాబట్టి ఇలాంటి విషయాల్లో అయినా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల బాగోగులను చూసుకుంటానని తెలపడం జరిగినది. ఇదివరకు ఏ మొన్నపనులు కానిచోట అన్ని పనులను చేయిస్తానని మాట ఇవ్వడం జరిగినది. సీసీ రోడ్లు గాని, డ్రైనేజీ వ్యవస్థ గాని, గుంతల రోడ్లు గాని వాటిని సరి చేయడం నా యొక్క బాధ్యత అని తెలియజేశారు. ఇంతకుముందు చేసిన అనుభవంతో అన్ని పనులు చేపిస్తారని ఆశాభావంతో ప్రజలందరూ అతని వైపు మొగ్గు చూపుతున్నారని నిదర్శనం. అలాంటప్పుడు గడ్డం తులసిరా మాట్లాడుతూ, ప్రజలందరూ నా వాళ్లే కాబట్టి ప్రజల కోసం నేను పని చేస్తాను అనే నమ్మకంతో గౌరవనీయులైనటువంటి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారు నన్ను కోరి కోరి నిలబెట్టారని అలాంటప్పుడు ఆయనకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని ఆయన తెలియజేశారు. ప్రతి పనిలో ముందుండే తులసిరాం ఎప్పుడూ ముందే ఉండాలని జగ్గారెడ్డి గారు నాకు టికెట్ ఇచ్చి బీఫామ్ ఇచ్చి నిలబెట్టారని తులసి రామ్ తెలపడం జరిగినది. అన్నమాట ప్రకారం నేను అన్ని పనుల్లో ముందుండి ముందుకు నడిపిస్తానని 11వ వార్డును మంచిగా మారుస్తానని ఇలాంటి అప్పుడు ప్రజలందరూ



నమ్మకంతో ఓటేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని అందరికీ ధన్యవాదాలు చేస్తూ తెలియ జేసుకుంటున్నాను. ఈ యొక్క ప్రచార సభలో ప్రతి ఇంటికి తిరగడం జరిగినది కాబట్టి అందులో ముఖ్య నాయకులు శంకర్ జైపాల్ రెడ్డి, మరియు వీరేశం, సత్యం, రామకృష్ణారెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వీళ్ళందరి సాయ సహకారాలతో అందరు కూడా చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అందరికీ నమస్కారం.

# 24 గంటల్లో చైన్ స్నాచర్ అరెస్ట్

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 03 ( తెలంగాణ పత్రిక)**

చందానగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీసీఎస్ శేరిలింగంపల్లి జోన్, ఎస్ఓటీ శేరిలింగంపల్లి జోన్, సైబరాబాద్ బృందాలతో కలిసి సమన్వయంతో చర్యలు చేపట్టి, చైన్ స్నాచింగ్ నేరానికి పాల్పడిన నిందితుడిని 24 గంటల లోపే అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి దొంగతనానికి గురైన బంగారు ఆభరణాలను యథావిధిగా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి వివరాలు పేరు: డి. రాజేష్, వయస్సు: 32 సంవత్సరాలు చిరునామా: గోపీనగర్, లింగంపల్లి, రంగారెడ్డి జిల్లా కేసు సంక్షిప్త వివరాలు 31.01.2026 న మధ్యాహ్నం 12.40 గంటల సమయంలో, బీహెచ్ఈఎల్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజీ కాలనీ, రామాలయం టెంపుల్ రోడ్ వద్ద నుంచి ఇంటికి తిరిగి వెళ్తున్న 72 ఏళ్ల వృద్ధ మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తి లాక్కెళ్లాడని ఫిర్యాదు అందింది. అదే రోజు, సమీప ప్రాంతంలో మరో ఫిర్యాదు అందింది. అదే



ప్రాంతంలో 73 ఏళ్ల వృద్ధ మహిళ ఇంటికి వెళు ్తుండగా, గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలోని బంగారు గొలుసును కూడా లాక్కెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రెండు ఫిర్యాదులు అందిన వెంటనే, చందానగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీసీఎస్ శేరిలింగంపల్లి జోన్, ఎస్ఓటీ శేరిలింగంపల్లి జోన్, సైబరాబాద్ బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. లభ్యమైన ఆధారాలను విశ్లేషించి, క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టి, నేరం జరిగిన 24 గంటల లోపే నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు,



దొంగతనానికి గురైన బంగారు గొలుసులను యథాతథంగా స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ ప్రక్రియ సిహెచ్. శ్రీనివాస్, డీసీపీ, శేరిలింగంపల్లి జోన్, శోభన్ కుమార్, డీసీపీ, ఎస్ఓటీ, ముత్యం రెడ్డి, డీసీపీ, క్రైమ్స్ పర్యవేక్షణలో, ఎన్. ఉదయ్ రెడ్డి, అదనపు డీసీపీ, శేరిలింగంపల్లి జోన్ మార్గదర్శకత్వంలో, చందానగర్ పోలీస్ స్టేషన్, ఎస్ఓటీ, సీసీఎస్ బృందాల సంయుక్త కృషితో విజయవంతంగా జరిగింది..

# సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇంటింటి ప్రచారం

# 31 వ వార్డు అభివృద్ధి సందర్భంగా ఇంటింటికిప్రచారం

**సంగారెడ్డి ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి 31వ వార్డు అభ్యర్థి జగ్గరి సతీష్ రెడ్డి ప్రతి గడపకు తిరిగి ప్రచారం చేస్తుండడం సంతోషకరం ప్రజలు చెబుతున్నారు. జగ్గరి సతీష్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా సంగారెడ్డి మున్సిపల్ 31 వ వార్డు సతీష్ రెడ్డి కాంగ్రెస్ తరపున పోటీ చేయుచున్నారు కాబట్టి గడపగడపకు తిరిగి ప్రచారంలో మునిగిపోయారు. కాంగ్రెస్ పార్టీ సహాయ సహకారాలతో రానున్న రోజుల్లో మన 31 వ వార్డులో ఏ సమస్యలున్న పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నాను. మేము అధికార పార్టీ సహకారంతో మరియు సొంత వాటర్ ట్యాంకర్ డాక్టర్స్ తో మన 31 వార్డులో ఎలాంటి నీటి సమస్య లేకుండా చూసుకునే పూర్తి బాధ్యత నాది. బోర్లు ఏర్పాటు చేసి మన వార్డులో నెలకొన్న నీటి సమస్యను శాశ్వత పరిష్కారం కల్పిస్తాను. మన వార్డులో ముఖ్యమైన వీధుల్లో విద్యుత్ దీపాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడంతోపాటు వాటిని పోలీస్ కమాండ్ సెంటర్ కి అనుసంధానం చేసి ప్రజలకు మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సీసీ రోడ్లు లేని వీధులకు సిసి రోడ్లు వేస్తామని మనమత్తులు అవసరం ఉన్నచోట రోడ్లు మరమ్మత్తు చేస్తామని, కలెక్టర్ వెనకాల గల పార్కుని సుందరీకరణ మోడల్ పార్కుగా అభివృద్ధి చేస్తానని పారిశుద్యానికి పెద్దపీట వేస్తానని మన వీధులన్నీ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆయన కాంగ్రెస్ తరపున వాగ్దానం చేయడం జరిగినది.

**మహిళా సంక్షేమం.**

అర్హులైన పేద మహిళలకు కుట్టు మిషన్లను సొంత నిధులతో అందిస్తాను. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎల్లవేళలా మీ వెంట ఉండి అన్ని పనులు చేసి పెడతానని కోరడం జరిగినది ఇలాంటి సమస్యల్లో ఏ సమస్య ఉన్నా నాకు ఫోన్ చేస్తే చాలు మీ అందుబాటులో ఉంటానని ఆయన తెలపడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ జగ్గారెడ్డి గారు బీఫామ్ ఇచ్చి నిలబెట్టినందుకు ఆయన చెప్పిన వాగ్దానాలన్నీ



నెరవేరుస్తానని తెలియజేశారు. ప్రతి వీధిలో వాడలో గాని అనుకున్న విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలపడం జరిగినది. గడపల గడపకు తిరిగి అందరికీ చెప్పినందున అందరికీ ధన్యవాదాలు అంటూ ఆయన తెలుపుకుంటూ అందరూ కాంగ్రెస్ పార్టీకి చేతి గుర్తుకే ఓటు వేయాలని తెలియడం జరిగినది. ఇలాంటి అప్పుడు ప్రతి గడపకు చేతి గుర్తు స్టిక్కర్లు మరియు అందరి అభిమానాలు ఉండి అందరూ గెలిపిస్తే అందరికీ రుణపడి ఉండి పనులు చేసి పెడతానని ఆయన తెలపడం జరిగినది.

# వీణవంకలో ఆగని అక్రమ ఇసుక దందా

**-ఇసుక ట్రాక్టర్లపై దృష్టి సారించని అధికారులు..**

**వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 3 ( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలంలోని పలు గ్రామాలలో ఇసుక అక్రమ రవాణా ఇష్ట రాజ్యాంగ నడుస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని, మండల ప్రజలు వాపోతున్నారు. మానేరు తీర గ్రామాలైన కోర్కల్, కొండపాక, పోతిరెడ్డిపల్లి, చల్లూరు గ్రామాలకు చెందిన ఇసుక వ్యాపారులు ఇష్టారాజ్యంగా, అధికారుల అండదండలతో మండలాలు దాటుతూ,వేల రూపాయలకు ఇసుకను అమ్ముకుంటూ, యేచ్చేదగా ధనాన్ని ఆర్జిస్తున్నారు. కోర్కల్ గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్లు, దేశాయిపల్లి గ్రామం మీదుగా, కిష్టంపేటలో



నూతనంగా వేసిన సిసి రోడ్డు నుండి కిష్టంపేట గ్రామంలోకి, గన్ముకుల, బొంతుపల్లి మీదుగా హుజురాబాద్ కు, చల్లూరు గ్రామం నుండి ఎల్బాక, గంగారం నుండి కేశపట్నానికి, కొండపాక, పోతిరెడ్డిపల్లి ఇసుక ట్రాక్టర్లు ఇల్లందకుంట మీదుగా



కమలాపూర్ కు, హనుమకొండ వరకు కూడా మానేరు ఇసుకను అక్రమంగా తరలిస్తూ, ప్రజాధనాన్ని అక్రమంగా దోసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి, ప్రకృతి వనరులను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులారా... బీ అలర్ట్

**-ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండాలి**

**- కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 3, తెలంగాణ పత్రిక.**

మున్సిపల్ ఎన్నికల ప్రచారం మరో రెండు రోజుల్లో మరింత ఉధృతంగా సాగనున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (టీఎస్ఈసీ) ప్రభుత్వ ఉద్యోగులకు కఠిన హెచ్చరికలు జారీ చేసింది. ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని స్పష్టంగా ఆదేశించింది. రాజకీయ పార్టీల సభలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారాల్లో కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. ప్రత్యేకంగా సోషల్ మీడియాపై ఎన్నికల సంఘం నిఘా పెంచింది. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో ఏ పార్టీకి అనుకూలంగా పోస్టులు, స్టేటస్‌లు, ఫోటోలు, వీడియోలు షేర్ చేసినా అది ఎన్నికల కోడ్ ఉల్లంఘనగానే పరిగణిస్తామని అధికారులు తెలిపారు. ప్రచార ఫోటోలో ఒక్కసారి కనిపించినా క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**ఉద్యోగ భవిష్యత్తుపైనే ప్రభావం**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు పూర్తిగా తటస్థంగా ఉండాల్సిన బాధ్యత ఉందని టీఎస్ఈసీ గుర్తు చేసింది. ఉల్లంఘనలకు పాల్పడితే సస్పెన్షన్, శాఖాపరమైన విచారణతో పాటు ఉద్యోగం కోల్పోయే పరిస్థితి కూడా ఏర్పడుతుందని హెచ్చరించింది.

**ఫిర్యాదులకు ప్రత్యేక వ్యవస్థ**

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు ప్రచారంలో పాల్గొంటున్నట్లు ఆధారాలతో ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**న్యాయమైన ఎన్నికలే లక్ష్యం**

ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా జరగాలన్నదే తమ ప్రధాన లక్ష్యమని టీఎస్ఈసీ పేర్కొంది. ప్రభుత్వ




యంత్రాంగం ఏ పార్టీకి అనుకూలంగా పనిచేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేసింది.

**మరి జాగ్రత్తండోయి...**

ప్రచారానికి దూరంగా ఉండి, ఎన్నికల నియమావళిని గౌరవించడమే ప్రభుత్వ ఉద్యోగులకు భద్రతా మార్గం అని అధికారులు సూచిస్తున్నారు

## మల్లారెడ్డిపల్లిలో మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**-3 వ వార్డు మెంబర్ కర్రె నాని యాదవ్..**

**వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 3 ( తెలంగాణ పత్రిక).**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్రె కనుకమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా, అట్టి విషయాన్ని తెలుసుకున్న మల్లారెడ్డిపల్లి గ్రామ మూడో వార్డ్ మెంబర్ కర్రె నాని యాదవ్ మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేశారు. అనంతరం 50 కిలోల బియ్యాన్ని అందజేసినారు. ఈ కార్యక్రమంలో మార్త రాజేష్, కొమురె శ్రీనివాస్, రాయనవేని సమ్మయ్య, కర్రె శ్రీనివాస్, కర్రె వెంకటస్వామి, రాయనవేణి తిరుపతి, దూలం సురేష్, దూలం సదయ్య, పూదరి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐసీఎస్సీఆర్ పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ( పిడిఎఫ్)కు డా. కాయిత సతీష్ యాదవ్ ఎంపిక

**-అభినందనలు తెలిపిన పలువురు మేధావులు...**

**వీణవంక ప్రతినిధి, ఫిబ్రవరి 3 ( తెలంగాణ పత్రిక).**



వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామానికి చెందిన ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిశోధకుడు డా. కాయిత సతీష్ యాదవ్ ప్రతిష్ఠాత్మక భారతీయ సామాజిక శాస్త్ర పరిశోధనా మండలి (ఐసీ ఎస్ ఎస్ ఆర్ ) పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ( ఐ సి ఎస్ ఎస్ ఆర్ - పిడిఎఫ్) కు ఎంపికయ్యారు. 2026 ఫిబ్రవరి 2న ప్రకటించిన ఫలితాల్లో ఆయన ఎంపికైనట్లు వెల్లడైంది.డా. కాయిత సతీష్ యాదవ్ 2025 ఆగస్టులో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పూర్తి చేశారు. అనంతరం కొద్ది కాలంలోనే ఐసీఎస్సీఆర్ మద్దతుతో కొనసాగుతున్న తోటి ఆదివాసులపై మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ లో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్‌గా పరిశోధన కొనసాగిస్తున్నారు. తన పోస్ట్ డాక్టోరల్ పరిశోధనలో భాగంగా “డెకొలోనిజింగ్ ఇండైజెనౌస్ హిస్టోరీస్ అఫ్ తెలంగాణ స్టేట్: ఏ స్టడీ అఫ్ మెటీరియల్ నర్రాటివ్స్ ఇన్ స్క్రోల్స్, క్లోత్ పెయింటింగ్స్, అండ్ డాల్ ఐడోల్స్ ” అనే అంశంపై ప్రొఫెసర్ శ్రీలత మార్గదర్శకత్వంలో పరిశోధనలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రామ్ షెఫర్డ్ భీనవేణి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఎన్.వి. మాధురి, ప్రొఫెసర్ సింహాద్రి, డా. పరంధాములు చింతకింది, డా. శ్రీనివాస్ కత్తెరశాల, గెల్లు అశోక్ యాదవ్, ఐసీఎంఆర్ శాస్త్రవేత్త భాస్కర్ రెడ్డి, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థి మిత్రులు తదితరులు డా. కాయిత సతీష్ యాదవ్ ను ఈ సందర్భంగా అభినందించారు.

## ఇస్నాపూర్ 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా బురిగారి శోభ కృష్ణారెడ్డి బీఫామ్ స్వీకారం



**పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక**

సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సీనియర్ నాయకురాలు బురిగారి శోభ కృష్ణారెడ్డి అధికారికంగా బరిలోకి దిగారు. పార్టీ సీనియర్ నేతలు కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు ముదిరాజ్ చేతుల మీదుగా ఆమె బీఫామ్‌ను స్వీకరించారు. ఈ సందర్భంగా శోభ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మరోసారి అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కాట శ్రీనివాస్ గౌడ్, కాట సుధమ్మ, నీలం మధు ముదిరాజ్ ఆశీర్వాదాలు, అండదండలు ఎల్లప్పుడూ తనకు ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇప్పటికే ప్రజలకు చేరాయని, మరోసారి కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. భారీ మెజారిటీతో విజయం సాధిస్తాననే పూర్తి నమ్మకం ఉందన్నారు. దశాబ్దాలుగా గ్రామ సేవలో కొనసాగుతున్న తాను, ఒక ఉపాధ్యాయురాలిగా అనేక మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చానని, సామాజికవేత్తగా మహిళలను స్వయం ఉపాధి దిశగా నడిపించిన అనుభవం ఉందని తెలిపారు. రాజకీయంగా ఎంపీటీసీ, ఉపసర్పంచ్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలిగా పనిచేసి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్నానన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించడమే తన లక్ష్యమని, ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతానని శోభ కృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న శ్రీశైలం గౌడ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3:




కుత్బుల్లాపూర్‌లో 168 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి సేవలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, అతి పురాతన చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా ఉందని, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, ధర్మకర్త ఠాకూర్ రాజేందర్ సింగ్, శ్రీరాములు గౌడ్, నల్ల లింగం గౌడ్, మనోహర్, లక్ష్మణ్, పులి బలరాం, నర్సింగ్‌తో పాటు స్థానిక డివిజన్ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవం

-పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 3:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాలనీలోని శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో 19వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, సిద్ధనోల సంజీవ్ రెడ్డి, వన్నీరు గణేష్, మైసిగారి శ్రీనివాస్, నరేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కీసరగుట్ట మహా శివరాత్రి కళ్యాణానికి పట్నం దంపతులకు ఆహ్వానం



తెలంగాణ పత్రిక, కీసరగుట్ట, ఫిబ్రవరి 3:

కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా శివరాత్రి వేడుకల సందర్భంగా జరిగే కళ్యాణ మహోత్సవానికి హాజరు కావలసిందిగా దేవస్థానం చైర్మన్ తటాకం వెంకటేష్ శర్మ, దేవాలయ ఈవో కట్ట సుధాకర్ రెడ్డి మంగళవారం శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి సతీమణి పట్నం సునీతమ్మ దంపతులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కీసరగుట్టలో మహా శివరాత్రి ఉత్సవాలు ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 13వ తేదీన విఘ్నేశ్వర పూజలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. 14వ తేదీ శనివారం రాత్రి 9:30 గంటలకు ఉత్తరాషాడ నక్షత్ర యుక్త కన్యా లగ్నంలో శ్రీ భవాని--శివదుర్గ సహిత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని వివరించారు. అలాగే 15వ తేదీన మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, 16వ తేదీన సామూహిక అభిషేకాలు, 17వ తేదీన వసంతోత్సవం మరియు పుష్పయాగం, 18వ తేదీన పూర్ణాహుతితో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రవీణ్, సాయిలు, కుమార్, ముత్యాలు, వేద పండితులు సత్యనారాయణ శర్మ, వీరేశం శర్మ, భరత్ శర్మతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# వసంతపురం ఏదుట్ల శ్రీను భౌతికకాయాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 3 ఫిబ్రవరి 2026

మండల కేంద్రంలో సోమవారం గ్రామానికి చెందిన ఏదుట్ల శ్రీను తన వ్యవసాయ పొలంలో ట్రాక్టర్తో కరియట చేసి, వరి మడి ఎక్కే క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడి శీను ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్లో శ్రీను మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఆయన మాట్లాడుతూ శ్రీను మరణం చాలా బాధాకరం,ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.వారితో పాటు టిపిసిసి బిసి విభాగం ఉపాధ్యక్షులు,మాజీ వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రీ రంగపూర్ గ్రామ సర్పంచ్ మద్దిలేట్టి మరియు ముఖ్య నాయకులు పరామర్శించారు.

# 34వ డివిజన్ కార్పొరేటర్ బరిలో నిలుచున్న ఖాజా మజారుద్దీన్

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి3(తెలంగాణ పత్రిక)



కరీంనగర్ 34వ డివిజన్ కార్పొరేటర్ బరిలో నిలుచున్న ఖాజా మజారుద్దీన్ పేదల నేస్తం అభివృద్ధి తన సంకల్పం గా ప్రజల మధ్యలో ఉంటూ గత 20 సంవత్సరాల నుండి ఎంఐఎం పార్టీలో ప్రజల మధ్యలో ఉంటూ ప్రజాసేవకే అంకితమైన ప్రజల నాయకుడు ఖాజా మజరుద్దీన్ ఈరోజు పార్టీ గుర్తించి ఎంఐఎం టికెట్ ఇచ్చి పార్టీని బలోపేతం చేయడానికి ఒక యువా నాయకుడికి పట్టం కట్టిన ఎంఐఎం పార్టీ అధిష్టానం కరీంనగర్ గడ్డపై గెలుపే ధ్యేయంగా డివిజన్ ప్రజలు ఖాజా మజారుద్దీన్ ను గెలిపిస్తామని నిర్ణయించుకున్నారు 34వ డివిజన్ హుసేనిపుర,విజయనగర్ కాలనీ, సెల్ఫీ నగర్, కృష్ణానగర్, ప్రియదర్శిని కాలనీ మధురానగర్, ప్రజలు ఖాజా మజారుద్దీన్ మద్దతు తెలుపుతున్నారు మీ అమూల్యమైన ఓటు ఎంఐఎం గాలిపటం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలకు ఏ సమస్య ఉన్న అధికారులతో మాట్లాడి వారి సమస్యలను నెరవేరుస్తానని డివిజన్లో వాటర్ సమస్య డ్రైనేజీ సమస్య సిసి రోడ్ల నిర్మాణం ఎండ కాలం వస్తే కాలనీవాసులు నీళు లేక చాలా ఇబ్బందుల పాలవుతున్నారు. నేను గెలిచిన తర్వాత సమస్యను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీ 32 వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి అయినటువంటి జగ్గరి రమ్య సతీష్ రెడ్డి

సంగారెడ్డి ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి పరిధిలోని 32 వ వార్డు అభ్యర్థిగా శ్రీమతి జగ్గరి రమ్య కాంగ్రెస్ అభ్యర్థిగా ముందంజలో ఉన్నారు. ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాల ప్రకారం జగ్గరి రమ్మను గెలిపించాలని ఇంటింట ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి స్టిక్కర్లను అంటించి, జగ్గారెడ్డి బలపరిచినటువంటి అభ్యర్థిగా ఆమె తన వంతు కృషి చేస్తుందని తెలిపారు. కాలనీలో ఉన్నటువంటి సమస్యలన్నీ నెరవేరుస్తానని ప్రజలకు హామీ ఇస్కుంటూ ప్రతి గడపకు తిరుగుతున్నారు. ఇలాంటి అప్పుడు ప్రజలందరూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి శ్రీమతి జగ్గయ్య రమ్య ను గెలిపించాలని చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ చెప్పుకొచ్చారు. మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నానని ఆమె తెలిపారు జగ్గారెడ్డి బి ఫామ్ ఇచ్చి నిలబెట్టినందుకు ఆయన యొక్క వాగ్దానాలను నెరవేరుస్తానని హామీ ఇవ్వడం జరిగినది రోడ్లు గాని, డ్రైనేజీలు గాని, నీటి వసతి గాని, ఇతర శుభ్రమైనటువంటి పనులు చేపించేందుకు నిరంతరం నేను సిద్ధంగా ఉంటానని జగ్గారెడ్డి దగ్గర మాట ఇచ్చి పోటీ చేస్తున్నానని ఆమె తెలిపారు. అభివృద్ధి చేయడంలో ముందంజలో ఉంటామని వెనుకడు వేసేది లేదని ఆమె తెలపడంతో ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. ప్రతి విషయాల్లోనూ ఏ సమస్యలు ఉన్న 32 వార్డులో నాకు అడిగి చెప్పినట్లయితే ఆ యొక్క సమస్యలను నెరవేరుస్తానని ఆమె తెలియజేశారు. ఇలాంటి పనులకు ముందుండి



పని చేపిస్తాను వెనకడుగు వేసేది లేదని ప్రజలకు వాగ్దానం చేశారు అలాంటప్పుడు హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆమె తెలియజేశారు అందరికీ నమస్కారాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని తెలిపారు.

# బోధన్ మున్సిపల్ ఎన్నికలో భాగంగా తన స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే షకీల్  మీడియా సమావేశం

తెలంగాణ పత్రిక బోధన్ మండలం.. ఫిబ్రవరి 3..

నిజామాబాదు.జిల్లా బోధన్ పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే షకీల్ తన స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు మునిసిపల్ ఎన్నికల సందర్భంగా బోధనలోని తన పార్టీ తరఫునుంచి పోటీ చేసిన అభ్యర్థులకు భీపాము లు అందజేసిన మాజీ ఎమ్మెల్యే షకీల్ మరియు తన సతీమణి కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది సమావేశానికి బోధన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో వచ్చి పోటీ చేస్తున్న అభ్యర్థులకు సపోర్టు చేస్తున్నామని ఏ ట్టి పరిస్థితులలో అభ్యర్థులను గెలిపించి తీరాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్ గ్యారంటీలను ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదని మాజీ ఎమ్మెల్యే సైకిల్ అన్నారు వృద్ధులకు 2000.నుంచి 4000 ఇస్తామని మాట ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని అదేవిధంగా వికాలాంగులకు 4000 నుంచి 6000 ఇస్తామని ఇంతవరకు ఆచూకీ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బోధన్ లో కనీసం ఎమ్మెల్యే కార్యాలయం లేకపోవడం సిగ్గుచేటు అని




ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి నిజాంబాద్ వెళ్లాల్సి వస్తుందని స్థానికంగా ఉన్నటువంటి బోధన్ లో కార్యాలయం లేకపోవడం సిగ్గుచేటని ఆయన మీడియా మిత్రులు ముందల చెప్పడం జరిగింది అలాగే టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే షకీల్ మాట్లాడుతూ బోధన్ లో ఇసుక మాఫియా దందా.బాగా నడుస్తుందని ఎమ్మెల్యే కొంతమంది అనుచరులుగా పని చేస్తున్నారని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిజాంబాద్ లో ఇల్లు కడుతున్నాడు అని చెప్పి ఇష్టానుసారంగా నిజాంబాద్ కు వెళ్తున్నటువంటి ఇసుక వాహనాలు ఎమ్మెల్యే పేరు చెప్పి పైసలు వసూలు చేస్తున్నారని మంజీర నదిలో ఇసుక




లేకుండా మొత్తం తొవ్విస్తున్నారని మాజీ ఎమ్మెల్యే షకిల్ అన్నారు. బోధన్ పట్టణంలో బిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఇప్పటికైనా ప్రజలు బాగా ఆలోచించి ఓటు వేయాలన్నారు ఇట్టిమీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ ఆయన సతీమణి. ఫాతిమా బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోధన్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రవీంద్ర యాదవ్ బోధన్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రవి శంకర్ గౌడ్ నాగంపల్లి మధు. రవి కిరణ్ జాడి నర్సన పూజారి లింగం శ్రీనివాస్ రెడ్డి అశోక్ రెడ్డి బెంజరి గంగారం శ్రీనివాస్ బాబన్న మోబిన్. మరియు ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ఎర్రగుంట పీహెచ్‌సీలో ఆశా డే సమావేశం

## తల్లి, బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి: జిల్లా డిప్యూటీ డీఎం & హెచ్‌వో ప్రసాద్

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 3, తెలంగాణ పత్రిక.

ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా డే సమావేశాన్ని జిల్లా డిప్యూటీ డీఎం ఽ హెచ్‌వో శ్రీ ప్రసాద్ సందర్శించి ఆరోగ్య సిబ్బందికి కీలక సూచనలు చేశారు. మండల పరిధిలో నిధులు నిర్వహించే సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని గర్భిణీ మహిళలందరూ తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా ఆశా కార్యకర్తలు ప్రోత్సహించాలని సూచించారు. తల్లి, బిడ్డల ఆరోగ్యంపై ఎలాంటి అలసత్వం వహించరాదని స్పష్టం చేశారు. పిల్లలందరికీ శాతం వ్యాధి నిరోధక టీకాలు అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రతినెల ఆశా కార్యకర్తల ద్వారా మందులు సరఫరా చేయాలని తెలిపారు. అదేవిధంగా క్యాన్సర్ బాధితుల కోసం జిల్లా ఆసుపత్రిలో డే కేర్ సెంటర్ ప్రారంభించినట్లు వెల్లడించి, మండల పరిధిలో చికిత్స పొందుతున్న రోగులు అక్కడికి వెళ్లేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. దీనిలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు ప్రియాంక ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక, సిహెచ్ఓ సోమ్లా నాయక్, పబ్లిక్ హెల్త్ నర్స్ ఎస్తేర్ రాణి, హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా దొరకకపోవడంతో రైతుల ధర్నా

**-యాప్ ద్వారా యూరియా వద్దని నేరుగా ఇవ్వాలని**
**మెదక్ చేగుంట రోడ్డుపై బైఠాయించిన రైతన్నలు**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట. ఫిబ్రవరి.4 (తెలంగాణ పత్రిక)





చిన్నశంకరంపేట మండలంలోని పంటకు సకాలంలో యూరియా దొరక నందున రైతులు గవలపల్లి రైతు వేదిక వద్ద మెదక్- చేగుంట రోడ్డుపై రాస్తా రోకో నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ. ఈ యాప్ ద్వారా బుక్ చేసుకుంటే ఓటిపి వస్తుందని మాకు స్మార్ట్ ఫోన్స్ లేవని మాకు యాప్ వద్దని షాప్ లో ఇవ్వాలని పంటకు కాలంలో సరైన యూరియా దొరకడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు ఓవైపు యూరియా అందుబాటులో ఉందని చెబుతున్నప్పటికీ యూరియా దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కాగా ఈ యూరియా యాప్ నుండి రైతులకు యూరియా సప్లై చేయడం పట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, యాప్ తో కాకుండా నేరుగా యూరియా సప్లై చేయాలని రైతుల డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ నారాయణ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని వ్యవసాయాధికారి లక్ష్మి ప్రవీణ్ ను పిలిపించి మాట్లాడడంతో రైతులు రాస్తారోకో విరమించుకున్నారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్

లక్ష్మణ చందా మండల్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక





నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలం లోని నర్సాపూర్ డబ్ల్యు గ్రామం సర్పంచ్ రేణి మల్లేష్ మంగళవారం రోజున నర్సాపూర్ సరస్వతి కెనాల్ బ్రిడ్జ్ నుండి గ్రావెల్ పనులను ప్రారంభించారు ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ రానున్న మహాశివరాత్రి కి ఇదే రోడ్డుపైనే వచ్చే భక్తులు వాహనాల పై వెళుతూ ఉంటారని ఈ రోడ్డుపై చాలా గుంతలు ఉండటం వలన ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని అలాంటి నష్టం ఎవరికి జరగకూడదని ముందుగానే గ్రావెల్ వేయించినారు అదేవిధంగా నర్సాపూర్ గ్రామ రైతులకు కూడా ఇబ్బంది లేకుండా దీనిని వేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి గ్రామ కార్యదర్శి సాయి ప్రసాద్ మోహన్ రెడ్డి ఊర్మిల రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహణ

సంగారెడ్డి ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక) న్యూస్






అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణం, సంగారెడ్డిలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కేన్సర్ వ్యాధి ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వేగంగా వ్యాపిస్తున్న ప్రాణాంతక వ్యాధిగా మారిందని తెలిపారు. అయితే కేన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి సరైన వైద్య చికిత్స తీసుకుంటే పూర్తిగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా మహిళలు మరియు యువత ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు మరియు అధ్యాపకులు కేన్సర్ వ్యాధి లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలు మరియు ప్రారంభ దశలో గుర్తింపు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే బ్రెస్ట్ కేన్సర్ మరియు సర్వికల్ కేన్సర్ పై ప్రత్యేక అవగాహన కల్పించి, స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే యువతలో పెరుగుతున్న మౌత్ కేన్సర్, లంగ్ కేన్సర్ వంటి వ్యాధులకు ధూమపానం మరియు పొగాకు వాడకం ప్రధాన కారణమని తెలిపారు.

కేన్సర్ వ్యాధి నివారణలో ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామం మరియు మానసిక ఒత్తిడి నియంత్రణ ఎంతో అవసరమని నిపుణులు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు మరియు చికిత్సా సౌకర్యాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. కేన్సర్ వ్యాధి పట్ల సమాజంలో ఉన్న అపోహలు మరియు భయాలను తొలగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు కేన్సర్ పై అవగాహన పెంపొందించేందుకు పోస్టర్లు మరియు సమాచార పత్రాలు పంపిణీ చేయబడింది. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు మరియు సమాజానికి కేన్సర్ వ్యాధి నివారణపై అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు కేన్సర్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, న్యాయ అవగాహన మరియు సామాజిక సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో కేన్సర్ వ్యాధిపై సమగ్ర అవగాహన పెంపొందించబడింది.

# ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ**
**అధికారి వెంకటేశ్వరరావు.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3



జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ వార్షిక ప్రయోగ పరీక్షలను పకడ్బందీగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు సజావుగా కొనసాగుతున్న నేపథ్యంలో మంగళవారం ఆయన ములకలపల్లి, అశ్వరావుపేట మండలాల్లోని పలు జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ములకలపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ప్రయోగ పరీక్షల నిర్వహణ విధానం, ప్రయోగశాలల ఏర్పాట్లు, విద్యార్థుల హాజరు నమోదు, ప్రశ్నపత్రాల భద్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం అశ్వరావుపేట మండలంలోని ఒక ప్రైవేట్ జూనియర్ కళాశాలను కూడా తనిఖీ చేసి పరీక్షలు నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారా లేదా అన్న విషయాన్ని పరిశీలించారు. రెండవ రోజు నిర్వహించిన ప్రయోగ పరీక్షల హాజరు వివరాలను సమీక్షించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, ఉదయం నిర్వహించిన పరీక్షలలో సాధారణ విభాగానికి కేటాయించిన 1,295 మందిలో 1,263 మంది హాజరుకాగా 32 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. వృత్తి విద్య విభాగానికి కేటాయించిన 1,386 మందిలో 1,207 మంది హాజరుకాగా 179 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. మొత్తం ఉదయం జరిగిన పరీక్షలకు 2,681 మందికి గాను 2,470 మంది హాజరై 211 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. అలాగే మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలలో సాధారణ విభాగానికి కేటాయించిన 880 మందిలో 861 మంది హాజరుకాగా 19 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. వృత్తి విద్య విభాగానికి కేటాయించిన 1,365 మందిలో 1,308 మంది హాజరుకాగా 58 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. మొత్తం మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 2,245 మందికి గాను 2,169 మంది హాజరై 77 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, ప్రయోగ పరీక్షలు పూర్తయ్యే వరకు అన్ని పరీక్ష కేంద్రాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని కళాశాల యాజమాన్యాలను ఆయన ఆదేశించారు.

# రంజన్ నెలను ఘనంగా నిర్వహించుకుందాం

తెలంగాణ పత్రిక (ఫిబ్రవరి 3) కొడకండ్ల :



మండలకేంద్రంలో రంజన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామ ని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. స్థానిక మజీద్ ను స్పెషల్ డ్రైవ్ ద్వారా లేబర్ ను పెట్టి శుభ్రపరిచే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. త్వరలో రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ప్రారంభం కాబోతున్న సందర్భంగా ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. స్నేహ భావం తో పండుగను జరుపుకునేందుకు అన్ని సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో ఉపసర్పంచ్ ఎండీ షన్న, మాజీ కోప్షన్ సభ్యులు నసీరుద్దీన్, అజమ్ వార్డ్ సభ్యులు అరుణ్, వంశీ, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులదే ప్రభంజనం

**-జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు**

కూకట్‌పల్లి ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక)



రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ప్రభంజనం సృష్టించి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని బీజేపీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు అన్నారు. శుభం గార్డెన్స్ లో ఏర్పాటైన కార్పొరేటర్ అభ్యర్థుల సమావేశం అనంతరం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసిన అనంతరం బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంపై అల్లూరి రామరాజు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలో దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ప్రభంజనం కొనసాగుతోందని, తెలంగాణలోనూ పార్టీకి అన్నివర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోందని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల సభ్యులు మరింత సమిష్టిగా పని చేసి కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## 31వ వార్డు కాంగ్రెస్ ఎర్నేని కుసుమ బాబు ఏక గ్రీవం

**-వార్డు సభ్యులు కార్యకర్తలు అభినందనలు.**





కోదాడ : జనవరి 03(తెలంగాణ పత్రిక)

31వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కుసుమ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ ల ఉప సంహరణ లో కుసుమ బాబు పై పోటీలో ఉన్న వారు తమ నామినేషన్ ను ఉప సంహరించు కోవడంతో కుసుమ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. తన ఏక గ్రీవం కు సహకరించిన మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లకు, పోటీ నుండి ఉప సంహరించుకున్న అభ్యర్థులకు స్థానిక నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. తప్పకుండా వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తానన్నారు. ఏకగ్రీవం గా ఎన్నికైన కుసుమ బాబు, మాజీ సర్పంచ్ యెర్నేని బాబులకు స్థానిక నాయకులు, కార్య కర్తలు అభినందనలు తెలిపారు.

## ఎడ్ బిడ్ మల్లన్న ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

**-కుస్తీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే**
**-తులాభారం లో కూర్చున్న ఎమ్మెల్యే**





ముధోల్:03ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో గత నాలుగు రోజుల నుండి మల్లన్న జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. జాతరలో ప్రతిరోజు మల్లన్న దేవుని కార్యక్రమాలను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. మంగళవారం ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలను చేసి మొక్కులను తీర్చుకున్నారు. దీంతో ఎమ్మెల్యే బెల్లం ముద్దలతో తులాభారంలో కూర్చుని మల్లన్న దేవునికి మొక్కులను చెల్లించుకున్నారు. జాతర చివరి రోజు కావడంతో ఎమ్మెల్యే కుస్తీ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలు పాడిపంటలు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు.అనంతరం గ్రామావృద్ది కమిటీ, గ్రామస్తులు ఎమ్మెల్యేలను ఘనంగా శాలువాతో సన్మానించా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రాం చందర్ రెడ్డి, కల్లెడ కృష్ణయ్య, ధూమ్ నాయక్, సాయి నాథ్,పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న,నాయకులు సతీష్ రెడ్డి ,ధర్మ పూరీ శ్రీనివాస్, జీవన్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ లు

కామారెడ్డి ,ఫిబ్రవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు నారడి నాగరాజు మరియు రియాజ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ మరియు వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కాసర్ల స్వామి, పోలీస్ కృష్ణాజీ రావు మరియు పెద్దోళ్ల శశిధర్ రావు, నిట్టు లింగారావు, నీలం రాజలింగం, మునీరుద్దీన్, బాలస్వామి, దేవరి నరేష్, బాలకిషన్, తిమ్మక్పల్లి ప్రవీణ్, విశాల్, బాను, కే నరేష్, చిట్టకూరి రవి, మీసాల సత్యం, రాజ్ కుమార్ మీసాల నవీన్, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటాం

**-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



కామారెడ్డి , ఫిబ్రవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశించారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రం పరిసరాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పోలీసు సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా అభ్యర్థులు, వారి అనుచరులు గుంపులుగా చేరకుండా చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు జరిగితే సహించబోమని హెచ్చరించారు.

## వార్డు ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**-ఇంటింటా ప్రచారం నిర్వహించిన 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బాల్నే శైలజ జగన్**




నర్సంపేట ప్రతినిధి ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు బిజెపి పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి బాల్నే శైలజ జగన్ మంగళవారం రోజు ఇంటింటా తిరుగుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ 10 సంవత్సరాలలో ఒరుగబెట్టింది ఏమి లేదని, కాంగ్రెస్ పార్టీ 26 నెలలు గడుస్తున్న నర్సంపేట పట్టణానికి చెందిన మునిసిపాలిటీ వార్డులలో చిందర బందరంగా రోడ్లు చెత్త చెదారం దుర్వాసనతో డ్రైనేజీలు ఉన్నాయని దుయ్యబట్టారు..... బిజెపి పాలిత ముఖ్యమంత్రిలకు ఏ విధమైనటువంటి నిధులు ఇస్తున్నారో ప్రతిపక్ష పార్టీల రాష్ట్రాలకు అలాగే నిధులు ఇస్తుంది కేంద్రం అని అన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోధీ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానంగా 15 ఫైనాన్స్ కమిషన్ ద్వారా నిధులు విడుదల చేస్తుందని ఇదే కాకుండా అమృత్ స్వచ్ఛభారత్ మిషన్ స్మార్ట్ సిటీ పథకాల కింద నర్సంపేట పట్టణ నికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఆరోగ్య సేవలను కల్పిస్తుందని, ముఖ్యంగా చదువుకునే యువతకు పేద ప్రజలకు అనేక పథకాలు ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున కీలక ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగింది




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)03/02/26

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి , రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న కాంగ్రెస్ అభ్యర్థులకు అధికారిక దీ-ఫారాలు సంతకం చేసి జారీ చేశారు. ఈ బి-ఫారాలు క్రింది మున్సిపాలిటీలకు చెందిన అభ్యర్థులకు అందజేయబడ్డాయి: గద్వాల్ మున్సిపాలిటీ అయిజ మున్సిపాలిటీ ఆలంపూర్ మున్సిపాలిటీ వడేపల్లి మున్సిపాలిటీ జిల్లా స్థాయిలో పార్టీ బలపర్చే దిశగా ఈ చర్య కీలకంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఐక్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నారని జిల్లా అధ్యక్షుడు తెలిపారు. కాంగ్రెస్ జెండా --- ప్రజల అభివృద్ధి కోసం

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

**-భీమేశ్వర ఆలయంలో పూజలు**




వేములవాడ, ఫిబ్రవరి,03, తెలంగాణ పత్రిక.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రానున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా భీమేశ్వర ప్రధాన ఆలయానికి వచ్చే భక్తులు, వృద్ధులు, దివ్యాంగులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీల్‌చైర్ సదుపాయంతో నూతనంగా ఏర్పాటు చేసే ర్యాంపును పరిశీలించారు.అలాగే లడ్డూ కౌంటర్, పార్కింగ్ ప్రాంతాలు, క్యూ లైన్లు, చలువ పందిళ్లు, టెంట్లు, వీఐపీ రోడ్డు, టాయిలెట్స్, శివార్చన స్టేజీ, నూతనంగా ఏర్పాటు చేయనున్న క్యూ లైన్లు, పార్వతీపురం ధర్మశాల రోడ్డుతోపాటు ఆలయ పరిసరాల్లోని వివిధ ప్రాంతాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు.భీమేశ్వర స్వామి వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రోటోకాల్ కార్యాలయంలో రూ. 1000 వేద ఆశీర్వచనం, రూ.500 స్పెషల్ కోడె, రూ. 300 స్పెషల్ దర్శనం టికెట్స్ అందుబాటులో ఉన్నట్లు అధికారుల ద్వారా తెలుసుకున్నారు.అనంతరం శ్రీ భీమేశ్వర స్వామివారిని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం స్వామివారి మండపంలో ఆలయ ఈవో ఎల్ రమాదేవి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈలు శాంతయ్య, వరప్రసాద్, ఆలయ డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓలు జయకుమారి, శ్రావణ్ కుమార్, బ్రహ్మం అన్న, శ్రీనివాస్, ఆలయ అర్చకులు, వేద పండితులు మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జీడి వాగు పై హై లెవెల్ వంతెన వెంటనే నిర్మించాలి

**-జై ఆదివాసీ యువశక్తి మహిళా రాష్ట్ర కార్యదర్శి ఈసం ఇందు**




మంగపేట(ఏటూరునాగారం),ఫిబ్రవరి03(తెలంగాణపత్రిక

ఏటూరునాగారం మండలం గోగుపల్లి గ్రామ శివారులోని జీడి వాగు మీద ఏటూరునాగారం టు భద్రాచలం ప్రధాన రహదారి పై దశబ్దాల క్రితం నిర్మించిన లో లెవెల్ వంతెన శిథిలమై అనేక ప్రమాదలకు కారణమవుతోందని, వర్షాకాల సీజన్ లో భారీ వర్షాల వలన జీడి వాగు ఉప్పొంగి ఏర్పడే భారీ వరదల వలన ఈ వంతెన ప్రస్తుతం శిథిలావస్థకు చేరువైందని ఈ వంతెనపై వెళ్లాలంటేనే ప్రజలు తీవ్ర భయాందోళనలకు లోనవుతున్నారని ఈసం ఇందు తెలియజేశారు. అలాగే ఏటూర్ నాగారం నుండి భద్రాచలం వైపు వాహనాలు వెళ్లేటప్పుడు వంతెన ముందు పప్కాపూర్ క్రాస్ నుండి వంతెన మీదకు డీప్ స్లోప్ ఉందని ఈ డీప్ స్లోప్ కారణంగా వాహనాలు వేగంగా వచ్చి వంతెన మీదకు రాగానే జంపు అయి వాహనాలు నియంత్రణ కోల్పోయి ఎదురుగా వచ్చే వాహనాల మీదకు వెళ్లడమో లేక వంతెన మీద నుండి కింద పడడమో జరుగుతున్నాయని ఇలా జరగడం వలన అత్యంత ఘోరమైన ప్రమాదాలు అనేకం జరిగాయని, అనేక బతుకులు ఛిద్రమయ్యాయని అవి నేటికీ ఈ వంతెనపై నిత్య కృత్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దయచేసి ప్రభుత్వం మరియు ప్రభుత్వ పెద్దలు వెంటనే జీడి వాగు పై ఇంజనీర్లతో సర్వే చేయించి భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించే విధంగా జీడి వాగు దగ్గర ఉన్న మూల మలుపును కూడా సరి చేయించి ప్రమాదాలు జరగకుండా హై లెవెల్ వంతెన నిర్మించి ఈ రహదారి వెంట వెళ్ళు ప్రజలు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కూడా ప్రజల ప్రాణాలకు విలువ ఇచ్చి రోడ్డు విస్తరణ మరియు హై లెవెల్ వంతెన నిర్మాణం కొరకు అడ్డుపడకుండా సహకరించాలని కోరుతూ వేడుకొన్నారు.

# కల్లూరులో పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ రామ్ రెడ్డి



పొతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3.

పశు వైద్య కళాశాల కోరుట్ల, జాతీయ సేవ పథకం మరియు పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, నిజామాబాద్ జిల్లా, తెలంగాణ మరియు లయన్స్ క్లబ్ బోధన్ వారి ఆధ్వర్యంలో పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామంలో ప్రత్యేక పశు వైద్య శిబిరశీ నిర్వహించారు. సర్పంచ్ రామ్ రెడ్డి,ఉప సర్పంచి దశరథ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పశు వైద్య శిబిరం ద్వారా వివిధ వైద్య నిపుణుల సమక్షంలో అనేక రకాల జబ్బులకు, ఆరోగ్య సమస్యలకు, చర్మ వ్యాధి పరీక్షలు, పేడ పరీక్షలను నిర్వహించారు.గర్భకోశ నిపుణుల సమక్షంలో 20 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు 85 గేదెలకు, ఆవులకు , నట్టల నివారణ కొరకు మందులను త్రాగించడం జరిగింది. 299 పశువులకు వివిధ చికిత్సలు ఈ వైద్య శిబిరంలో 409 పశువులకు వైద్యం అందించారు. పశుపోషకులకు పశు పోషణ మరియు యాజమాన్య పద్ధతులు మరియు పశు వుల నుండి మనుషులకు మనుషుల నుండి పశు వులకు సంక్రమించే వ్యాధుల గురించి పశు గ్రాసాల గురించి అవగాహన కలిగించడం జరిగినది. పశుపోషకులకు మినరల్ మిక్చర్ , కాల్షియం అందివ్వడం జరిగినది. వెటర్నరీ కళాశాల, కోరుట్ల మరియు మామునూరు అధ్యాపక బృందం డా.జ్యోతి, డా.జగన్మోహన్, డా.దివ్య,డా వెంకటేష్, డా .చరిత, అసిస్టెంట్ డైరెక్టర్ డా. కిరణ్ దేశ్ పాండే,పశువైద్య అధికారి డా.సురేష్,జశ్రీశీ నారాయణ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సుధీర్, గోపాలమిత్ర సూపర్వైజర్ తిరుపతి,గోపాలమిత్ర నగేశ్,సాయిలు,పశుమిత్ర రాజేశ్,అటెండర్లు భూమేష్,భాస్కర్,సతీశ్ నాయకులు మేత్రి సాయిలు,పీరుగొండ పశు పెంపకందార్లు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు



తెలంగాణ పత్రిక ((ఫిబ్రవరి 3) కొడకండ్ల:

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగుతున్న యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు , ఉపసర్పంచ్ లు,మార్కెట్ డైరెక్టర్లు, నాయకులతో కలిసి మంగళవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికలాంగుల పునరావాస కేంద్రంలో వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తూ పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకై శ్రమిస్తున్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు నియోజకవర్గ యూత్ నాయకులు, మండల నాయకులు, ఏఎంసీ డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచ్ లు, వార్డు మెంబర్ లు, మహిళా నాయకులు.సోషల్ మీడియా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్లో మైనార్టీలకు తీరని అన్యాయం చేసిన ప్రభుత్వం

**-తెలంగాణప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**



కామారెడ్డి ,ఫిబ్రవరి 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిది)



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనార్టీలకు తీరని అన్యాయం చేసిందని తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఈ మేరకు షబ్బీర్ అలీ కామారెడ్డిలో లేఖల సమావేశంలో మాట్లాడుతూ దేశం మొత్తంలో బడ్జెట్ పెరిగిన మైనార్టీలకు మాత్రం వెసులుబాటు కల్పించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో అన్ని రాష్ట్రాలకు నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించక నిరాశ మిగిల్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఒక కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని ఈ బడ్జెట్ తో తేలిపోయిందని ఆయన పేర్కొన్నారు. సీఎం కోరిన ఏ ఒక్కటి దానికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించకపోవడశీ నిర్లక్ష్యం నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# కష్టపడితే కాంగ్రెస్‌దే విజయం -- టికెట్ రాని నేతలు అధైర్యపడొద్దు

**-మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు,**
**-పటాన్‌చెరు ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్**

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్తే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం ఐదు మున్సిపాలిటీల పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు అశోక్‌నగర్‌లోని కాటా శ్రీనివాస్ గౌడ్ నివాసంలో బీ--ఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజల మద్దతు ఉన్న నాయకులకే సర్వే ఆధారంగా పూర్తిస్థాయి పారదర్శకతతో టికెట్లు కేటాయించామని తెలిపారు. టికెట్ రాని నాయకులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాబోయే నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవుల్లో వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందరూ ఐక్యంగా పనిచేస్తే ఐదు మున్సిపాలిటీలు కాంగ్రెస్ వశమవుతాయని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రతి కార్యకర్త పార్టీ విజయం కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**-26 వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన విప్**




వేములవాడ, ఫిబ్రవరి, 3, తెలంగాణ పత్రిక.
మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు..మంగళవారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని 26 వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది, వేములవాడ లో నేను ఎమ్మెల్యే గా ఉన్నాను పట్టణంలో, రాజన్న ఆలయం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని,అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.. గతంలో బీజేపీ,బీఆర్ ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని,గతంలో వారికి అవకాశం ఇస్తే వేములవాడ పట్టణ అభివృద్ధిని విస్మరించరని,ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చేసిన అభివృద్ధి పనులను బేరీజు వేసుకోవాలన్నారు..రాజన్న ఆలయాన్ని 4 ఎకరాల విస్తరణలో అభివృద్ధి చేస్తున్నామని,ఒక కన్ను రాజన్న ఆలయం ఇంకో కన్ను పట్టణ అభివృద్ధిగా ముందుకు పోతున్నమని వెయ్యి సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం అన్నారు..50 ఏళ్ల రాజన్న భక్తులు,పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగుతున్నాయని,ప్రజలు కోరుకొనే విధంగా అభివృద్ధి చేస్తున్నాం అన్నారు..పట్టణ ప్రజలు మీకు విజ్ఞప్తి చేస్తున్నాను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి, మీ వార్డు అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు..మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ కి వేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారు వేములవాడ ఎమ్మెల్యే గా నేను మీకు అండగా ఉన్న ,నాకు చెయ్యి తిరిగే విధానంగా అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించలని పిలుపునిచ్చారు..

# ముగిసిన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు





కొడిమ్యాల, ఫిబ్రవరి 03(తెలంగాణ పత్రిక, ప్రతినిధి).
కొడిమ్యాల మండల స్థాయి సీఎం కప్ 2వ ఎడిషన్ ఎంపిక పోటీలు విజయవంతంగా మంగళవారం ముగిశాయి. స్థానిక కొడిమ్యాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మధ్యాహ్న 3 గంటలకు బహుమతి ప్రధానోత్స కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మండల విద్యాధికారి ఐత శ్రీనివాస్ వ్యవహరించారు. ముఖ్య అతిథిగా కొడిమ్యాల మండల తహసిల్దార్ కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఎస్ఐ సందీప్ కుమార్ తో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. కబడ్డీ పురుషుల విభాగంలో సూరంపేట ప్రథమ, నాచుపల్లి ద్వితీయ స్థానం, మహిళల విభాగంలో సూరంపేట ప్రథమ, తిరుమలాపూర్ ద్వితీయ స్థానం సాధించాయి. వాలీబాల్ బాలుర విభాగంలో హిమ్మత్రావుపేట ప్రథమ, నమిలికొండ ద్వితీయ, బాలికల విభాగంలో నమిలికొండ ప్రథమ, పూడూరు ద్వితీయ బహుమతులు సాధించాయి. ఖో ఖో బాలుర విభాగంలో కొడిమ్యాల ప్రథమ ,నాచుపల్లి ద్వితీయ స్థానం ,బాలికల విభాగంలో నాచుపల్లి ప్రథమ, కోడిమ్యాల ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నాయి. చెస్ బాలుర విభాగంలో ప్రథమ స్థానం కొడిమ్యాల కు చెందిన గౌతం కృష్ణ, ద్వితీయ స్థానం నాచుపల్లికి చెందిన సుశాంత్ లు గెలుపొందారు. అథ్లెటిక్స్ లో బాలుర విభాగంలో నాచుపల్లి, బాలికల విభాగంలో నమిలికొండ లు ఓవరాల్ ఛాంపియన్లుగా నిలిచాయి. ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్ కుమార్, ఎంఈఓ అయిత శ్రీనివాస్, ఎస్ఐ సౌదం సందీప్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు ఏ.విజయేంద్ర, ఎస్జిఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి లక్ష్మీ రామ్ నాయక్, ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి బూట్ల రాజ మల్లయ్య, హమీదుల్లాఖన్, ఫిజికల్ డైరెక్టర్లు బీరయ్య ,శివకృష్ణ, అనుప్ రెడ్డి, మల్లయ్య ఎంద్రికాయల శ్రీనివాస్ , సీ ఆర్ పీ చందు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ సెంటర్ ల పరిశీలన...!

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక:
మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ క్రీడా మైదానంలోని మినీ ఫంక్షన్ హాల్‌ను, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్ల కోసం గదులను కలెక్టర్ పరిశీలించారు. అంబేద్కర్ స్టేడియంలో టెంట్లు ఏర్పాటు చేసి, వార్డు వారిగా డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లు ఏర్పాటు చేసి ఎన్నికల సామగ్రి సమగ్రంగా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరిచేందుకు స్టేడియంలోని గదులలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్‌లో గాలి, వెలుతురు లేకుండా కిటికీలు, వెంటిలేటర్లను పూర్తిగా మూసివేయాలని సూచించారు. అలాగే స్ట్రాంగ్ రూమ్ లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటల నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం మినీ ఫంక్షన్ హాల్‌లో వార్డు వారిగా కౌంటర్లు ఏర్పాటు చేసి, బ్యారికేడింగ్ చేయాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ సిబ్బందికి త్రాగునీరు, విద్యుత్ సరఫరా, టెంట్ల ఏర్పాటు చేయడంతో పాటు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ హరి తదితరులు పాల్గొన్నారు.

# ' మహిళల అభివృద్ధి..రాష్ట్ర అభివృద్ధి

**- గొర్రె పిల్లల పంపిణీ చేసిన ఏపీడి**



సదాశివనగర్, ఫిబ్రవరి3(తెలంగాణ పత్రిక):
సదాశివనగర్ మండలం వజ్జపల్లి తండాలో ఐకేపీ ఇందిరా మహిళా శక్తి ద్వారా మంజూరైన రెండు లక్షల యూనిట్ విలువ గొర్రె పిల్లలను లబ్ధిదారురాలు మాలోత్ నీలను మంగళవారం జిల్లా సమైక్య ఏపీడి విజయలక్ష్మి స్థానిక సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్ తో కలిసి లబ్ధిదారులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం గొర్రె పిల్లల మదర్ యూనిట్లను,పౌల్ట్రీ ఫామ్స్,నాటు కోళ్ల పెంపకం వంటి ఉపాధి మార్గాలను సబ్సిడీపై పంపిణీ చేస్తోందని అన్నారు.ఈ పథకం ముఖ్య ఉద్దేశం మహిళా సంఘాల బలోపేతం చేయడమని తాము కృషి చేస్తున్నామన్నారు .మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఇందుకోసం మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళతామని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు బలంబాయి,డీపీఎం సురేష్ కుమార్,ఏపీఎం ప్రసాద్,సీసీలు అంజయ్య,ప్రతాప్,భూమయ్య,రాజు,నరేందర్ రెడ్డి,అకౌంటెంట్ రమేష్,సురేందర్,మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల బి ఫామ్ ల జారీ



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)03/02/26
అలంపూర్ నియోజకవర్గం లోని మూడు మున్సిపాలిటీలకు సంబంధించిన బి ఫారం లను విడుదల చేసిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ అలంపూర్, వడ్డేపల్లి, ఐజ మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఖరారు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల వేళ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలు అయినటువంటి ఐజ మున్సిపాలిటీ, వడ్డేపల్లి మున్సిపాలిటీ, ఆలంపూర్ మున్సిపాలిటీలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ బి ఫాములను ఈరోజు శాంతినగర్ లోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ అభ్యర్థులకు అందజేయడం జరిగింది.

# సబ్ క్యాంపస్లో మూడవ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం



కామారెడ్డి ,ఫిబ్రవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి జిల్లా బిటిఎస్ వద్దగల తెలంగాణ యూనివర్సిటీ సబ్ క్యాంపస్లో మంగళవారం మూడవ సెమిస్టర్ పరీక్షలు మొదలయ్యాయి పరీక్ష జరుగుతున్న గదులను ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో సంవత్సరం విద్యార్థులకు మూడవ సెమిస్టర్ పరీక్షలు నేటి నుండి 13వ తేదీ వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని అన్నారు మొత్తం అకౌంట్ 63 మంది విద్యార్థులకు గాను 161 మంది పరీక్షలకు హాజరయ్యారని ఇద్దరు అయ్యారని తెలిపారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ 5వ వార్షికోత్సవం




కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి2.

కోటగిరి మండలంలోని సుద్దులం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అయిదవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి హోమం నిర్వహించారు. ఈ హోమంలో గ్రామస్తులు పాల్గొని పూజలు నిర్వహించి గ్రామాన్ని సుభక్షంగా ఉంచాలని గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుణ్ణి వేడుకున్నారు. పాడిపంటలు పండి గ్రామ అభివృద్ధికి రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని గ్రామస్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీనాబాయి జగన్నాథరావు ఉప సర్పంచ్ జాదవ్ సుస్మిత సోపాన్ వార్డు మెంబర్లు విజయ్ వీరయ్య రాజు లక్ష్మి గ్రామ పెద్దలు యాదగిరి గౌడ్ మాజీ సర్పంచ్ గోపు సాయిలు గోవింద్ సురేష్ ప్రకాష్ రాములు సురేష్ పటేల్ గోపపర్వయ్య మాణిక్ ఈశ్వర్ నాగుల వెంకటి నాగుల సాయికుమార్ సాయిలు తోటరాజు అనిల్ గోపి శంకర్ రేణుక ఎల్లమ్మ భజన మండలి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ద

## కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3

కొత్తగూడెం జిల్లా కార్పోరేషన్ 21వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి చింతలపూడి శ్రావణ గుర్తు స్తుతి కొడవలి నక్షత్రం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని నాయకులు గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం మాజీ సోసైటి చైర్మన్ మండె వీర హనుమంతరావు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఎం పార్టీ 21వ డివిజన్ అభ్యర్థి చింతలపూడి శ్రావణి గెలుపు ను కాంక్షిస్తూ కాంగ్రెస్ సిపిఎం కార్యకర్తలు కష్టపడి పనిచేసే శ్రావణి ని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వడుగు నరసింహారావు కొమారి రవీందర్ లింగం లక్ష్మయ్య దండు కృష్ణయ్య సట్టు ఆదినారాయణ బాలు నాగ వీరభద్రరావు బాలు నరసింహారావు చల్లా వెంకటేష్ చల్లా వీరయ్య మల్లిపెద్ది నాగరాజు మండే కొండయ్య లింగం వీర నాగేశ్వరరావు కందుల సాయి ఓర్సు రాములు సిపిఎం పార్టీ నాయకులు చింతాల శ్రీనివాసరావు నాగచందర్ బుడిగె హనుమంతరావు దండు నాగేశ్వరరావు లింగం నాగేందర్ పాండవుల సత్యనారాయణ రాజన్న దుర్గయ్య బుడిగె మధు గూని అప్పారావు లింగం రామారావు ఊరు పెద్ది రాము తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ లో వైభవంగా జరిగిన ఊర పండగ ఉత్సవాలు

-నీకు తో ముగిసిన ఉత్సవాలు




కామారెడ్డి, ఫిబ్రవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో జనవరి 30న ప్రారంభమైన ఊర పండగ ఉత్సవాలు ఐదు రోజులపాటు రంగ రంగ వైభవంగా జరిగాయి మంగళవారంతో పూల పండగ ఉత్సవాలు ముగిసిపోయాయి. స్థానిక కుల సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో సర్పంచ్ ఐరన్ నరసయ్య నాయకత్వంలో ఊరు పండగ ఉత్సవాలు ఘనంగా అందరిని మెప్పించే విధంగా జరిగాయి. జనవరి 30న ప్రారంభమైన ఉత్సవాలు సారలమ్మ విగ్రహ ప్రతిష్ట బొడ్రాయి ప్రతిష్ట పూర్ణమ వద్ద ఊర పండగ కట్ట మైసమ్మ వద్ద మంగళవారం గావు రంగం ప్రత్యేక పూజలతో ముగిసిపోయాయి ఉత్సవాలలో డప్పు వైద్యాలు శివసత్తుల ముత్యాలు మహిళలు బోనాలతో పోతరాజుల విన్యాసాలతో పండ్ల వారి విన్యాసాలతో అందర్నీ ఆకట్టుకుంది గ్రామంలో బోనాల తీసుకువచ్చి కట్టమైసమ్మకు సమర్పించారు గ్రామాన్ని చల్లగా చూడాలని కట్టమైసమ్మను వీడుతున్నారు భక్తులు మాకు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్వ పండుగ ఉత్సవాలలో గ్రామ సర్పంచ్ తోపాటు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మాజీ జెడ్పిటిసి తీగల తిరునాళ్ల గౌడ్ గ్రామంలోని అన్ని కుల సంఘాల ప్రతినిధులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున బురుజు వద్ద జరిగిన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున వేలాదిమంది ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సోమవారం గురుడమ వద్ద జరిగిన మంగళవారం కార్యక్రమాలలో కట్ట మైసమ్మ వద్ద జరిగిన కార్యక్రమాలలో వేలాది మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

# శ్రీ రేణుక దేవి జమదగ్ని కళ్యాణ మహోత్సవము

-ఏడు అంతస్తుల బోనము, ఏరుకల బుట్టి కార్యక్రమం

-మిద్దె రామగౌడ్ శిష్య బృందం ఒగ్గు కథ

-బుధవారం సాయంత్రంతో జాతర ముగింపు

భిక్కనూరు ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల శ్రీ రేణుక దేవి(యేల్లమ్మ) జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి,లోక కళ్యాణర్థం ప్రతి ఏటా గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ రేణుక దేవి జమదగ్ని మహర్షి కళ్యాణం అంగరంగ వైభవంగా డబ్బు చప్పులతో వేద బ్రాహ్మణుల వేదమంత్రాలతో లోక కళ్యాణర్థం అమ్మవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ మండలాలతో పాటు వివిధ జిల్లాల నుంచి వేకువజాము నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారి కళ్యాణంలో పాలుపంచుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని అమ్మవారికి ఒడి బియ్యం పోసి తీర్థప్రసాదలు స్వీకరించారు, గౌడ సంఘం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం "అన్నదాన కార్యక్రమము"పెద్ద ఏత్తున ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తపరిచారు, రాత్రి 7 గంటలకు అమ్మవారికి అలంకరించి ఏడు అంతస్తుల బోనముతో పాటు ఏరుకల బుట్టితో పెద్ద ఏత్తున బోనాలు గ్రామంలో పలువీధిలలో గుండా పోతరాజుల విన్యాసాలతో డప్పు చప్పులతో ఘనంగా బోనాలు ఊరేగింపుగా అమ్మవారి దేవాలయానికి చేరుకున్నాయి, రాత్రి 9 గంటలకు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఒగ్గు కథ మిద్దె రామగౌడ్ శిష్య బృందంచే ఒగ్గుకథ అమ్మవారి కథ నిర్వహించారు, ఈ క్రమంలో దేవాలయ ప్రాంగణం భక్తులతో



కిక్కిరిసిపోయినది,ఈ క్రమంలో గట్టి పోలీసు బందోబస్తు ఎస్సై ఆంజనేయులు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు, భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు,బుధవారంతో సాయంత్రంతో జాతర ముగింపు జరుగుతుంది అని గౌడ సంఘం అధ్యక్షులు ప్రతినిధులు తెలిపారు.


# ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు

దేవరుప్పుల, ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక):

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ప్రజాసేవలో ఎప్పుడూ ముందుండే యశస్విని రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని నాయకులు కొనియాడారు. ఎమ్మెల్యే నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ముఖ్యంగా మహిళల సాధికారత, పేదల సంక్షేమం, గ్రామీణ అభివృద్ధికి ఆమె కృషి చేస్తుందన్నారు. దేవరుప్పుల మండల ప్రజల ఆశీర్వాదాలతో యశస్విని రెడ్డి మరెన్నో ఉన్నత




శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సీతారాంపురంలోని అనాధ వృద్ధ శరణాలయంలో ఘనంగా ఎమ్మెల్యే యశస్విని జన్మదిన వేడుకలు శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. దేవరుప్పుల మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి వృద్ధులకు కేక్ తో పాటు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో విజయ డైరీ జిల్లా అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఉప్పల సురేష్



బాబు, యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు వరీకల రతన్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, ఎండి రసూల్, భూక్యా సజ్జన్, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, రాంబోజి గూడెం సర్పంచ్ పరిధుల ధనలక్ష్మి భాస్కర్, మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, తీగల వెంకన్న, గుగులోత్ నరేందర్, యూత్ సోషల్ మీడియా పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ లోడంగి అశోక్, మొగుల్ల హరీష్, వార్డ్ నెంబర్ బాష్పాక కుమార్, సోమన్న, పులిగిల్ల అఖిల్, ఆకుల సంతోష్, చింత ఉపేందర్, బానోత్ వెంకన్న, మాసంపల్లి సాత్విక్, కలకుంట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ నుండి పోటీ చేయు 30 మంది కౌన్సిలర్ అభ్యర్థుల జాబితా విడుదల చేసిన

-మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక

నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేయు 30 మంది కౌన్సిలర్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం సుదీర్ఘంగా ఆలోచించి అన్ని సామాజిక వర్గాలతో కూడిన బలమైన కౌన్సిలర్ అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎన్నికలలో తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ అభ్యర్థుల ఎంపికకు సహకరించిన పార్టీ నాయకులకు ,పార్టీ శ్రేణులకు ,కార్యకర్తలకు నా కృతజ్ఞతలు.ఆశావాహులకు భవిష్యత్తులో పార్టీ అండగా ఉంటుంది. ఇదే స్ఫూర్తితో, సమన్వయంతో పార్టీ అభ్యర్థుల గెలుపుకు, కారు గుర్తు విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.....

1 వ వార్డు కదారి కవిత – కుమారస్వామి
2 వ వార్డు గోలి అనిత – శ్రీనివాస్ రెడ్డి
3 వ వార్డు మండల కుమారస్వామి
4వ వార్డు బీరం నాగిరెడ్డి
5 వ వార్డు బొడుగు సంధ్యారాణి – శ్రీనివాస్
6వ వార్డు వేణుముద్దల శ్రీధర్ రెడ్డి
7 వ వార్డు మోతే తిరుపతిరెడ్డి
8 వ వార్డు పెండెం కళ్యాణి – వెంకటేశ్వర్లు
9 వ వార్డు రాయుడి కీర్తి దుష్యంత్ రెడ్డి
10 వ వార్డు నాగిశెట్టి పద్మ ప్రసాద్
11 వ వార్డు పెండ్యాల జ్యోతి – ప్రభాకర్
12 వ వార్డు ఇస్లావత్ రజిత రాజన్న నాయక్
13 వ వార్డు అంగోత్ సుధాకర్ లాల్
14 వ వార్డు బుస శిరీష – రాజు
15వ వార్డు మీరాల ఐలయ్య యాదవ్
16 వ వార్డు బానోతు నవీన్ నాయక్
17 వ వార్డు నల్లా మనోహర్ రెడ్డి
18 వ వార్డు దొమ్మటి రమ్య – సంతోష్ గౌడ్.
19 వ వార్డు గాలి శ్రీనివాస్ యాదవ్
20 వ వార్డు వాసం కరుణ – సాంబయ్య
21 వ వార్డు శివరాత్రి స్వామి
22 వ వార్డు మాదాసి ప్రవీణ్.
23 వ వార్డు మంద రిషిత – ప్రసాద్
24 వ వార్డు పెండెం శివానంద్
25 వ వార్డు నాడెం సునీత – శాంతి కుమార్
26 వ వార్డు మండల శ్రీదేవి – శ్రీనివాస్



27 వ వార్డు గిరగాని హైమావతి – సాంబయ్య గౌడ్
28 వ వార్డు చింతల రేఖా టార్జాన్
29 నాగెల్లి పద్మ వెంకటనారాయణ గౌడ్
30 వ వార్డు బండి ప్రవీణ్ కుమార్

# పేదవాడి కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో వార్డులను అన్ని రకాలుగా అభివృద్ధి

రామయంపేట ఫిబ్రవరి 03 తెలంగాణ పత్రిక

రామయంపేట మండల కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్ని వార్డుల లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థల ప్రచారం జోరు అందుకున్నాయి.రామాయంపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకి ఓటేసి భారీ మెజారిటీతో తమను గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో వార్డులను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నారు.సమాజంలో ప్రతి పేద ప్రజలు గౌరవంగా బ్రతకాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఇప్పటికే 35 కోట్లు మంజూరు చేశామని అభివృద్ధి పనులు నడుస్తున్నాయని మున్సిపల్ ఎన్నికల తర్వాత మరో 50 కోట్లు రామాయంపేట మున్సిపాలిటీకి వెచ్చిస్తున్నామని వారు తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డుతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు.అలాగే ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, మహిళలకు వడ్డీ లేని రుణాలు,రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ,రైతు భరోసా పథకం,సన్న వడ్లకు రూ.500 బోనస్,మహాలక్ష్మి పథకంతో ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నట్లు గుర్తు చేశారు.ప్రజలు కోరుకున్న ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో వార్డులను అన్ని రకాలగా అభివృద్ధి



చేస్తామని హామీ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ ఇంచార్జ్ చిటుకుల మహిపాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి,అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బైరం స్వప్న కుమార్,పుష్పాంజలి రమేష్ రెడ్డి,గజవాడ నాగరాజు,గజవాడ లావణ్య నాగరాజు,పుట్టి సందీప్, పోచమ్మల నవనీత గణేష్,దేవుని రంజిత్,దాకి స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సరాఫ్ యాదగిరి,విప్లవ్ కుమార్ తదితర కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను చేసిన తప్పేంటి ?

## రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా పనిచేయడమే నా తప్పా ?

-నాలుగు దశాబ్దాలుగా పార్టీకోసం పని చేయడమే పాపమా ?

-కష్టకాలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన కార్యకర్తలకు అండగా ఉండటం నా బాధ్యత.

-నాలుగు దశాబ్దాలుగా క్రమశిక్షణ గల కార్యకర్త పార్టీ కోసం పని చేస్తున్న.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 3

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల జగిత్యాలకు వచ్చిన మిత్రుడు ఎంతటి వారైనా పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని అన్నారు.నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ పార్టీ తో అనుబంధం ఉంది.జగిత్యాల లో 2019 మినహా అన్ని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసింది.ప్రస్తుతం జగిత్యాల మున్సిపాలిటీ లో 50 వార్డుల్లో కనీసం 40 గెలుపొందుతాం.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు..టిక్కెట్లు ఆశించడం తప్పా ? కాంగ్రెస్ పార్టీ నిబద్ధత గల రాజకీయ పార్టీ.రాహుల్ గాంధీ ఆలోచన కు అనుగుణంగా రాజ్యంగా నిబంధనలు కు అనుగుణంగా కొనసాగుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ.జగిత్యాల ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపు చట్టం కింద నోటీసు ఇవ్వగా స్పీకర్ కు తాను బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అని అఫిడవిట్ ఇచ్చారు అని గుర్తు చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూర్చోబెట్టుకొని మున్సిపల్ ఎన్నికల టికెట్ల పై చర్చించడం ఏమిటి క్రమశిక్షణ ఎవరు ఉల్లంఘిస్తున్నారు.దేశం అంతా రాజ్యంగ పరిరక్షణ పాటుపడటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని రాహుల్ గాంధీ పిలుపు నిచ్చారు.ఐదేళ్లు శాసన మండలిలో ఒంటరిగా పోరాటం చేసిన. బీఆర్ఎస్ ఎమ్మెల్యే తో చర్చించి జాబితా రూపొందించడం ఏమిటి.? పదేళ్లు కష్టపడిన కార్యకర్తల తినే కాడి పళ్ళెం లాకెళ్ళితే ఎంత ఆవేదన ఉంటది.ఫైనల్ జాబితా చేర్పులు, మార్పులు ఏమిటి,పార్టీ లో ఏం జరుగుతోంది. మున్సిపల్ అధికారులు ప్రకటిస్తే గానీ ఎవరు కాంగ్రెస్ అభ్యర్థి అనేది తెలిసేలా లేదు.క్రమశిక్షణ గల కార్యకర్తగా రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా మాట్లాడటమే నేను చేసిన తప్పా? ఎవరు క్రమశిక్షణ ఉల్లంఘిస్తున్నారు? ఎన్నికల్లో జెండా మోసిన వారికి అవకాశం ఇస్తామనీ మీరే చెప్పారు.దశాబ్ద కాలంగా పార్టీని నమ్ముకున్న కాంగ్రెస్ కార్యకర్తల కు వలసవాదులకు,అవకాశ వాదులకు జరుగుతున్న పోటీ ఇది.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కులు కాపాడాల్సిన బాధ్యత నా పై ఉంది.అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ,మీనాక్షి నటరాజన్ ఇక్కడ జరుగుతున్న పరిణామాలను పరిశీలించాలి. గతంలో లిఖిత పూర్వకముగా లేఖ కూడా రాసిన.పార్టీ కోసం పనిచేసిన వారి అవకాశాలను కాజేస్తే సహించేది ఎలా ? జీవితంలో ఒక్కసారి కూడా కాంగ్రెస్ పార్టీ జెండా పట్టని వారికి బీ ఫారం ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలు ఏం కావాలి.రాయికల్ లో ఏకాభిప్రాయంతో జాబితా ఇస్తే సగానికి పైగా కాంగ్రెస్ జెండా పట్టని వారికి బీ ఫారం ఇస్తే,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బరి లో నుండి ఉపసంహరించుకున్నారు. నేను చేసిన తప్పు ఏందీ ? పాపం ఏమిటి ? తెలంగాణ ఉద్యమ సమయంలో రెండుసార్లు పార్టీ ఆదేశాల మేరకు క్రమశిక్షణ గల కేసీఆర్ పై రెండు సార్లు పోటీ చేసిన.నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తున్న.గాంధీ భవన్ లో మున్సిపల్ ఎనికలపై చర్చించే అంతర్గత సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొనడం పై నేను ప్రశ్నించడమే తప్పు అయితే నా పై చర్య తీసుకోండి.నా మీద కోపం కార్యకర్తల పై చూపడం ఏమిటి.నేను ప్రతిపాదించిన జాబితా పై అభ్యంతరం ఉంటే కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రకటించాలి కదా.ఫైనల్ జాబితాలో పేర్లు ప్రకటించిన వారి పేర్లు మార్చడం ఏమిటి.పార్టీ ఆలోచన విధానాన్ని సిద్ధాంతాన్ని ఎవరు అతిక్రమిస్తున్నారు.దేశంలో రాహుల్ గాంధీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అంటూ పని చేస్తుంటే ఇక్కడ ఏం జరుగుతుంది.కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారికి అండగా నిలవడం నా బాధ్యత అవునా కాదా ? చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారి కోసం ప్రజల్లోకి వెళ్లాల,వలస వాదులకు అనుగుణంగా ప్రచారం చేయాలా అని నిలదీశారు. దశాబ్దకాలంగా కాంగ్రెస్ పార్టీ జెండా మోయడంమే తప్పా అని నిలదీశారు.విలేకరుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోవాలా? నిజమైన కాంగ్రెసు పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తాను.నా అన్యాయం గురించి మాట్లాడటం లేదు,కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుంటే మాట్లాడుతున్న.2014 లో కాంగ్రెసు నుండి ఎన్నికైన యాదయ్య బీఆర్ఎస్ లో చేరితే కాంగ్రెస్ పార్టీ ఉప నాయకుడిగా శాసనసభ లో చర్చ లేవనెత్తడంతోపాటు గవర్నర్ ఫిర్యాదు కూడా చేసినం అని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా ఉండటం తప్పా. పార్టీ ఫిరాయింపులతో పార్టీ బలోపేతం అవుతాదా అని సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్యే సంజయ్ స్పీకర్ కు ఇచ్చిన అఫిడవిట్లో తాను బీఆర్ఎస్ పార్టీ మారలేదు అని పేర్కొన్నారు.జెండా మోసిన కార్యకర్తలకు అండగా నిలుస్తాను.కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయం అఖిల భారత నాయకులు రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తా అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

## సమ్మక్క--సారక్క జాతర విజయానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు: ఆలయ చైర్మన్ నీలం బిక్షపతి

ఫిబ్రవరి 03: ( తెలంగాణ పత్రిక )

అమీన్పూర్‌లో నిర్వహించిన మినీ మేడారం సమ్మక్క--సారక్క జాతరను విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆలయ చైర్మన్ నీలం బిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించినందుకు నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా పోలీసు శాఖ, జిహెచ్ఎంసి అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అమీన్పూర్ ప్రాంతంలో సమ్మక్క--సారలమ్మ జాతర ప్రారంభానికి తానే ముందుండి పూనుకున్నానని, అప్పటి ఎమ్మెల్యే జగ్గారెడ్డి, సర్పంచ్ శశికళ యాదవ్ రెడ్డి తదితరుల సహకారంతో గద్దెలను ప్రతిష్ఠించి, ఇప్పటివరకు ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి ఎన్నడూ లేని విధంగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారని, భక్తులందరిపై అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. వచ్చే జాతరను మరింత వైభవంగా, మరిన్ని హంగులతో నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల కొంతమంది ఈ ఆలయ నిర్మాణానికి తామే ముందున్నట్లు సోషల్ మీడియా వేదికలలో చేస్తున్న ప్రచారం హాస్యాస్పదమని నీలం బిక్షపతి అన్నారు. ఆలయ నిర్మాణం, గద్దెల ప్రతిష్ఠకు తానే ముందుండి చేసిన కృషికి సంబంధించిన ప్రత్యక్ష రుజువులు ఉన్నాయని స్పష్టం చేశారు.



## బ్యాంకర్లతో డీసీసీ డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి.

-స్వశక్తి మహిళా సంఘాలకు రుణాల పంపిణీ మరింత పెంచాలి

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 03 ( తెలంగాణ పత్రిక)





ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బ్యాంకర్లతో డీసీసీ ,డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. వి హబ్ త్వరలో అందుబాటులో వస్తుందని, మహిళలు మరింత వ్యాపార రంగంలో ఎదిగేందుకు బ్యాంకుల కూడా ముందుకు రావాలన్నారు.2025-26 లో జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1916 కోట్లు పంపిణీ లక్ష్యానికి గాను 1471 కోట్ల పంపిణీ చేశామని, వ్యవసాయ టర్మ్ రుణాల క్రింద 651 కోట్ల పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ పై దృష్టి సారించాలన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు. 2025-26 లో 1215 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 926 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 5 వేల 111 స్వశక్తి సంఘాలకు 361 కోట్ల 60 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. మెప్మా క్రింద నిర్దేశించుకున్న లక్ష్యం కంటే అదనంగా 494 సంఘాలకు 63 కోట్ల 2 లక్షల రూపాయల రుణం పంపిణీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.మహిళా సంఘాలకు పంపిణీ చేసిన రుణాలు రికవరీ పై కూడా శ్రద్ధ పెట్టాలని, ఎక్కడా ఎన్.పి.ఏ రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం స్వానిధి క్రింద వీధి వ్యాపారులకు రుణ పంపిణీ నిర్దేశిత లక్ష్యం ప్రకారం జరగాలన్నారు. రుణాలు చెల్లించిన వీధి వ్యాపారులకు మరో విడత రుణాలు అందించాలని కలెక్టర్ సూచించారు. యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో వాడుకోవాలని అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 8 కోట్ల 57 లక్షల సబ్సిడీతో 119 యూనిట్ల, స్టాండ్ అప్ ఇండియా క్రింద 5 కోట్ల 17 లక్షల సబ్సిడీతో 57 యూనిట్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ముద్ర రుణాల కింద 14,718 మందికి 173 కోట్ల రూపాయలు అందించామన్నారు.చిన్న ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటులో భాగంగా జిల్లాలో 74 దరఖాస్తులను ఆమోదించి రుణాలు పంపిణీ చేశామని, మరో 37 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వీటిని పరిశీలించి అర్హులకు రుణాలు పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. పీఎం విశ్వకర్మ స్కీం క్రింద జిల్లాలో 1270 మంది అర్హులైన అభ్యర్థులకు 11 కోట్ల 43 లక్షల రుణాలు పంపిణీ చేశామన్నారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ , వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయిజ మున్సిపాలిటీలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన 20.అభ్యర్థులకు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)03/02/26

బి ఆర్ ఎస్ పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు బలపరిచిన ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.....

## జిల్లాస్థాయి చిత్రలేఖ పోటీలలో ప్రతిభ కనబరిచిన కాకతీయ విద్యార్థిని

-అభినందించిన కళాశాల ప్రిన్సిపల్ వి మాధవరెడ్డి... ఏవో వీరారెడ్డి కళాశాల అధ్యాపక బృందం ......



నర్సంపేట ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక

జిల్లా స్థాయి లో నిర్వహించిన చిత్ర లేఖనం పోటీలలో కాకతీయ విద్యార్థినికి ప్రథమ బహుమతి. జిల్లా స్థాయి లో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో వివిధ జూనియర్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో కాకతీయ గ్రాడ్యుయేట్ జూనియర్ కళాశాల నర్సంపేట కి చెందిన కుమారి రాగం శ్రీజ కు ప్రథమ బహుమతి లభించడం జరిగింది. ఇట్టి వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీధర్ సుమన్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. మారుమూల గ్రామం ఓటాయి నుండి కళాశాలకు వచ్చి జిల్లా స్థాయి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని రాగం శ్రీజను కళాశాల ప్రిన్సిపాల్ వి. మాధవ రెడ్డి, ఏ. ఓ వీరా రెడ్డి కళాశాల అధ్యాపక బృందం అభినందించడం జరిగింది.

## ఉచిత మెగా కంటి శిబిరాన్ని విజయవంతం చేయాలి

-కర పత్రము ఆవిష్కరించిన సర్పంచ్ వట్టికూటి నాగయ్య




చిలుకూరు ఫిబ్రవరి 03: ( తెలంగాణ పత్రిక )

మండలంలోని బేతవోలు గ్రామంలో ఫిబ్రవరి 5వ తారీకు గురువారం రోజున స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్టు కోదాడ ఆధ్వర్యంలో, మెగా నేత్ర శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ వట్టికూటి నాగయ్య తెలిపారు, ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు, నిర్వాహకులు ప్రధాన కార్యదర్శి ఓరుగంటి కిట్టు మాట్లాడుతూ, వృద్ధప్యంలో పొరలు ఏర్పడిన కళ్ళను డాక్టర్స్ పరిశీలించి గుర్తించిన వారికి లయన్స్ కంటి ఆసుపత్రి సూర్యాపేటకి బస్సు ద్వారా తీసుకెళ్లి సర్జరీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, సబ్సిడీ ద్వారా రూ 250 కళ్ళజోళ్ళు కూడా అందజేస్తారు,ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ ఇట్టి మల్ల ఏడుకొండలు, ప్రధానోపాధ్యాయులు రామిశెట్టి రామ నరసయ్య, స్వర్ణ భారతి అధ్యక్షులు నీలా సత్యనారాయణ, కార్యదర్శి చారు గండ్ల ప్రవీణ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు,

## కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ స్టేడియంలో “సీఎం కప్ 2025” క్రీడలు

భిక్కనూరు ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండల కేంద్రంలో ఇటీవల జరిగిన మండల స్థాయి సీఎం కప్ క్రీడల్లో మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల తేదీ;04;02;2026 నుండి తేదీ: 05;02;2026 వరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ స్టేడియంలో జరిగే నియోజకవర్గ క్రీడలలో పాల్గొనాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలతో గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో” సీఎం కప్ 2025”పేరుతో క్రీడాకారులకు పోటీలను నిర్వహించడం జరుగుతుంది, కామారెడ్డి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడం జరుగుతుంది, కామారెడ్డి నియోజకవర్గ స్థాయిలో ఎంపిక చేసిన క్రీడాకారులను ఈనెల 09 నుండి 12 వరకు జరిగే కామారెడ్డి జిల్లా స్థాయి పోటీలకు పంపబడును అని మండల పరిషత్ అధికారి రాజ్ కిరణ్ రెడ్డి తెలిపారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## ఆయిల్ పామ్‌తో స్థిర ఆదాయం కలెక్టర్

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక



ఆయిల్ పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలంపాటు స్థిర ఆదాయం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా నిర్వహించిన మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఒకే రోజులో 32 మంది రైతుల ద్వారా 110 ఎకరాల్లో మొక్కలు నాటినట్లు తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తోందని, నాలుగో ఏడాది నుంచి దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ ఫారూక్, వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు పాల్గొన్నారు


## బెల్లాల్ గ్రామంలో ఉచిత డెంటల్ క్యాంప్



తెలంగాణ దినపత్రిక: ఫిబ్రవరి 3. బోధన్ మండలం:

బోధన్ మండలం బెల్లాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమ వారం రోజు ఉచిత డెంటల్ క్యాంప్ నిర్వహించ జరిగింది.దఈ క్యాంప్ లో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ రమావత్ రాజు,ఉప సర్పంచ్ అన్నపూర్ణ, హాజరైనారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల పట్ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది. గ్రామ ప్రజలు దంత సమస్యతో బాధపడుతున్న వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా సలహాలు మందులు అందించడంతో క్యాంప్ విజయవంతంగా ముగిసింది.అనంతరం గ్రామ ప్రజలు డెంటల్ క్యాంప్ ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో దంత డాక్టర్లు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు, సర్పంచ్ , ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు రూప్సింగ్, మల్లేష్, సంగీత, కవిత పంచాయతీ కార్యదర్శి గంగాధర్ గ్రామ పెద్దలు లక్ష్మణ్, నీలకంఠం గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం



నార్సింగి ఫిబ్రవరి 03 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని జాప్తి శివనూర్ సమీపంలో44వ జాతీయ రహదారి పై అతివేగంగా ప్రయాణిస్తున్న కారు ముందు వెళు తున్న ఆటో ను ఢీ కొట్టగా వ్యక్తి గాయపడిన సంఘటన చోటు చేసుకుంది.ఎస్ఐ సృజన తెలిపిన వివరాల ప్రకారం గాజుల రామారం, హైదరాబాద్ కు చెందిన తుమ్మల సురేశ్ తన మిత్రుడు సీ.హెచ్ రమేష్ తో స్వంత పని నిమిత్తం స్వగ్రామం నుంచి ఈ నెల ఒకటవ తేదీన తన ఆటోలో రామాయంపేట కు బయలుదేరాడు. మార్గ మధ్యలో దాదాపు సా.4:45 గం లకు సరోజినీ నగర్ వద్ద చేరుకోగానే హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వైపు కారులో ప్రయాణిస్తున్న కిషోర్ రెడ్డి అనంతపూర్ నివాసి కారును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ముందు వెళుతున్న ఆటోను వెనుక నుంచి ఢీ కొట్టగా అటో వెళ్ళి ముందు ఉన్న కరెంట్ స్తంభానికి ఢీ కొంది. ప్రమాదంలో అటో నడుపుతున్న సురేష్ కు కుడి కన్ను తల వెనుక భాగం కుడి చేతికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రునికి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.సురేష్ బంధువులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సృజన తెలిపారు.

# మాతృదేవత 'రేణుక ఎల్లమ్మ' వైభవం

-త్యాగానికి ప్రతిరూపం.. భక్తికి చిరునామా!

కామారెడ్డి, ఫిబ్రవరి 3 ( తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి )

ఆమె సకల శక్తి స్వరూపిణి.. త్యాగానికి నిలువుటద్దం.. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి. దక్షిణ భారత దేశంలో, ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో 'రేణుక ఎల్లమ్మ' పేరు వినబడని గ్రామం ఉండదు. పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా, కష్టాల్లో తోడుండే తల్లిగా ఎల్లమ్మ వెలుగొందుతోంది. వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మాతృమూర్తి గాథ భక్తిని, విస్మయాన్ని కలిగిస్తుంది.

**జననం మరియు వివాహం**

పురాణాల ప్రకారం, రేణుక దేవి రేణుక మహారాజు కుమార్తె. ఆమె పరమ శివభక్తురాలు. చిన్నతనం నుంచే ఆధ్యాత్మిక చింతనతో పెరిగిన ఆమెను, గొప్ప తపస్సంపన్నుడైన జమదగ్ని మహర్షికి ఇచ్చి వివాహం జరిపిస్తారు. పెళ్లయిన తర్వాత భర్త సేవలో తరిస్తూ, ఉత్తమ ఇల్లాలుగా పేరుపొందింది. వీరికి ఐదుగురు కుమారులు, వారిలో కనిష్ఠ పుత్రుడు సాక్షాత్తు విష్ణువు అవతారమైన పరశురాముడు.

**పాతివ్రత్య మహిమ.. ఆపై పరీక్ష**

రేణుక దేవికి ఒక అద్భుత శక్తి ఉండేది. ఆమె ప్రతిరోజూ ఉదయాన్నే తుంగభద్ర నదికి వెళ్లి, అక్కడ ఇసుకతో కుండను చేసి, గాలిలో ఉన్న పామును చుట్టగా కుదురులా మార్చుకుని నీటిని తెచ్చేది. ఆమె పాతివ్రత్య మహిమ వల్ల ఆ ఇసుక కుండ నీటిని నిలిపి ఉంచేది. కానీ, ఒకరోజు నదికి వెళ్ళిన సమయంలో గంధర్వుల జలక్రీడలను చూసి రేణుక దేవి మనసులో క్షణకాలం చలనం కలిగింది. ఆ చిన్న పొరపాటు వల్ల ఆమె శక్తులు కోల్పోయింది. ఇసుక కుండ కాస్తా కరిగిపోయింది. రిక్తహస్తాలతో వచ్చిన భార్యను చూసిన జమదగ్ని మహర్షి తన తపశ్శక్తితో ఏం జరిగిందో తెలుసుకుని ఆగ్రహోదగ్రుడయ్యాడు.

**పరశురాముని మాతృభక్తి - పునర్జన్మ**

కోపంతో ఊగిపోయిన జమదగ్ని, తన కుమారులను పిలిచి తల్లిని సంహరించమని ఆదేశించాడు. మొదటి నలుగురు కుమారులు అందుకు నిరాకరించగా, తండ్రి ఆజ్ఞను జవదాటని పరశురాముడు తన గొడ్డలితో తల్లి తలను నరికాడు. కుమారుని విధేయతకు మెచ్చిన జమదగ్ని "ఏం కావాలో కోరుకో" అని అడిగారు. వెంటనే పరశురాముడు తన తల్లిని పునర్జీవితురాలిని చేయమని కోరాడు. జమదగ్ని మంత్రజలంతో ప్రాణం పోయగా, రేణుక దేవి తిరిగి బతికింది. అయితే, ఇదే సమయంలో పొరపాటున ఆమె తల మరో దిగువ కులపు స్త్రీ (మతంగి) శరీరానికి, లేదా వేరొక రూపంలో అనుసంధానమైందని కథలు ప్రచారంలో ఉన్నాయి. అందుకే ఆమెను 'ఎల్లమ్మ' (అందరి తల్లి) అని పిలుస్తారు.

**-ప్రసిద్ధ క్షేత్రాలు - సంస్కృతి**



సవదత్తి (కర్ణాటక): రేణుక ఎల్లమ్మ దేవికి అత్యంత ప్రసిద్ధ క్షేత్రం. ఇక్కడ ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. బల్కంపేట ఎల్లమ్మ (హైదరాబాద్): తెలంగాణలో బోనాల పండుగ సందర్భంగా బల్కంపేటలో జరిగే ఉత్సవాలు కన్నులపండువగా ఉంటాయి. జోగిని వ్యవస్థ లో భాగంగా ఎల్లమ్మ భక్తుల్లో 'జోగిని' లేదా 'మాతంగి' సంప్రదాయం ఒక ప్రత్యేకమైన (ప్రస్తుతం సామాజిక మార్పులకు లోనైన) భాగం. రేణుక ఎల్లమ్మ కేవలం ఒక పురాణ పాత్ర మాత్రమే కాదు.. ఆమె గ్రామీణ సంస్కృతికి వెన్నెముక. ప్రకృతికి, శక్తికి రూపంగా ఆమెను భక్తులు పూజిస్తారు. కష్టాలు వచ్చినప్పుడు "ఎల్లమ్మ తల్లి రక్షిస్తుంది" అనే నమ్మకమే పల్లె ప్రజల జీవన శక్తి. త్యాగం, ఆత్మగౌరవం మరియు మాతృత్వానికి ప్రతీకగా రేణుక ఎల్లమ్మ చరిత్ర చిరస్థాయిగా నిలిచిపోతుంది.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ వచ్చిన తరవాత పేదలకు ఇందిరమ్మ ఇళ్లతో భరోసా కల్పించందని అన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్లు కట్టిస్తామని అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని ఆరేపల్లిలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందన్నారు. హుస్నాబాద్ పట్టణం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ గెలిస్తేనూ పట్టణ అభివృద్ధి సాధ్యమన్నారు. బిఆర్ఎస్ బిజెపిల వ్లల ఒరిగేదేమీ లేదన్నారు. వారికి ఓటేసినా దండగేనని అన్నారు. ఈయన వెంట సహకార సంఘం మాజీ ఛైర్మన్ బొలిశెట్టి శివయ్య, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాయికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఉన్న తమను కాదని పార్టీ కండువా కప్పుకోకుండా ఉన్న నూతన అభ్యర్థులకు బీఫారాలు ప్రకటించడంపై పలువురు కాంగ్రెస్ నాయకులు రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు తాటిపాముల మమత, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బత్తిని నాగరాజు తమ పదవులకు, పార్టీకి రాజీనామా చేశారు. పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్ రెండవ వార్డ్ అభ్యర్థిగా ప్రకటించగా అతను పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.

# ట్రంప్ ఒత్తడికి ప్రధాని తలొగ్గారు

-మొదటిపేజీ తరువాయి

మోదీజీ భయపడుతున్నారని, నాలుగు నెలలుగా వాణిజ్య ఒప్పందం స్తంభించిందని, కొన్ని కారణాల తప్ప ఏమీ మారలేదని, నిన్న సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారని గాంధీ అన్నారు. నరేంద్ర మోదీపై తీవ్రమైన వత్తిడి ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మోదీ ఇమేజ్‌కు చెందిన బెలూన్ వేల కోట్లతో తయారైందని, అది ఏ క్షణమైనా పేలుతుందని ప్రతిపక్ష నేత అన్నారు. మన ప్రధాని అమెరికా వత్తిడికి తలొగ్గారని, భారత దేశ ప్రజలు దీని గురించి ఆలోచించాలని, భారతీయ రైతులు ఆ డీల్ గురించి ఆలోచించాలని, మీ శ్రమ, రక్తం, చమటను మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కేవలం రైతులే కాదు. యావత్ దేశాన్ని అమ్మేశారని, అందుకే తనను సభలో మాట్లాడనివ్వడం లేదని రాహుల్ అన్నారునాలుగు నెలలుగా నిలిచిపోయిన భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంత అకస్మాత్తుగా సంతకాలు జరగడంపై రాహుల్ గాంధీ పలు ప్రశ్నలు గుప్పించారు. ఈ డీల్ వివరాలు కేంద్రం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ట్రంప్ ఒత్తిడితోనే మోదీ ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారని, దేశాన్ని అమ్మకానికి పెట్టారని, తమ ఇమేజ్ ఎక్కడ దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ వణుకుతున్నారు. భారత్-అమెరికా ట్రేడ్ డీల్ నాలుగు నెలలుగా నిలిచిపోయింది. దానిపై సోమవారం రాత్రి నరేంద్ర మోదీ సంతకం చేశారు. ఆయనపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. నరేంద్ర మోదీ ఇమేజ్ దెబ్బతినవచ్చు. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నేతను మాట్లాడనీయక పోవడం ఇదే మొదటిసారి. ట్రేడ్ డీల్ విషయంలో రాజీపడ్డారు. దేశాన్ని అమ్మేశారు. ఇంతవరకూ మలచుకుంటూ వస్తున్న తన ఇమేజ్ ఇప్పుడు దెబ్బతింటుందోనని మోదీ భయపడుతున్నారు' అని రాహుల్ విమర్శించారు. మోదీ భయపడడానికి కారణాలను రాహుల్ వివరిస్తూ.. 'అదానీపై అమెరికాలో కేసు ఉంది. నిజానికి ఇది మోదీపై కేసు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో చాలా విషయాలున్నాయి. దానిని అమెరికా ఇప్పటికీ విడుదల చేయలేదు. ఆ ఒత్తిడి కూడా ఉంది. ఒత్తిడికి కారణమవుతున్న రెండు పాయింట్లు ఇవే. దేశం దీనిని అర్థం చేసుకోవాలి' అని అన్నారు.

# రేవంత్‌ను చూసి యువత ఛీ కొడుతోంది

-మొదటిపేజీ తరువాయి

మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చారంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు.మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు. 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమని హెచ్చరించారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అడ్డదారిలో రేవంత్ గద్దె ఎక్కారన్నారు. ఇప్పుడు అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి సీఎం ఫోటోలకు ఫోజు కొట్టారన్నారు. ఆ తర్వాత మొత్తానికే చేతులెత్తేయడంతో తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని మాజీ మంత్రి విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును తెలంగాణ సమాజం నిత్యం గమనిస్తోందని మాజీ మంత్రి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు సీఎం ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని విమర్శించారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని వ్యాఖ్యలు చేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## బాచుపల్లి స్మశాన వాటికను తొలగించండి...

**– కొలను హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేత**



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి ప్రాంతంలో గత 50 సంవత్సరాలుగా కొనసాగుతున్న స్మశాన వాటికను తొలగించాలనే ప్రతిపాదనపై స్థానిక ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఇటీవల ఏర్పడిన కొత్త కాలనీ వాసులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ, స్మశాన వాటికను తొలగిస్తే సుమారు 50 వేల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని గ్రామస్థులు తెలిపారు. అదేవిధంగా గతంలో ఎంపీపీ, మున్సిపల్ కార్పొరేషన్ కాలంలో స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు కూడా చేపట్టినట్టు వారు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మంగళవారం ఐటీ & పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని కలిసి సమస్యపై వినతిపత్రం సమర్పించారు. ప్రజలకు అనేక సంవత్సరాలుగా ఉపయోగపడుతున్న స్మశాన వాటికను కొనసాగించాలని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక గ్రామ ప్రజలు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి

**– జిల్లా మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 03, తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికలను నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల వ్యయాలపై పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలని వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ ఆదేశించారు.మంగళవారం ఆయన సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలను సందర్శించి, ఎన్నికల అధికారులు, సహాయ వ్యయ పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల ఎన్నికల వ్యయాల నమోదు, లెక్కల నిర్వహణ, రోజువారీ వ్యయ నివేదికల సమర్పణ విధానం వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చును నిబంధనల ప్రకారం నమోదు చేయాలని, వ్యయ రిజిస్టర్లు రోజువారీగా అప్డేట్ చేయాలని ఆయన సూచించారు. ప్రచార కార్యక్రమాలు, వాహనాల వినియోగం, ప్రచార సామగ్రి, సభలు, సమావేశాలు తదితర ఖర్చులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ సమన్వయంతో పనిచేసి అక్రమ ఖర్చులు, అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలని తెలిపారు.అభ్యర్థులకు ఎన్నికల వ్యయాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, వారు సమయానికి ఖర్చుల వివరాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిక్షణలో నోడల్ అధికారులు నవీన్ కుమార్, భారతి పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాదించాలి

**– మెదక్ డిఈవో విజయ లక్ష్మీ**




పాపన్నపేట, ప్రతినిధి ఫిబ్రవరి 03 :(తెలంగాణ పత్రిక )

పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాధికారి విజయ లక్ష్మీ సూచించారు. మంగళవారం కొత్తపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఆమె పలు రికార్డులను పరిశీలించి,ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల సూచనల తో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి,ఉపాధ్యాయులు దత్తు రెడ్డి తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ డెలివరీ గడువులోగా పూర్తి చేయాలి

**–ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03, తెలంగాణ పత్రిక





సీఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) డెలివరీ గడువులోగా పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేసుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సీఎంఆర్ డెలివరీపై రైస్ మిల్లుల యజమానులతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. 2024--25 ఖరీఫ్ సీజన్, 2024-25 రబీ సీజన్ కు మిల్లుల వారీగా వారికి కేటాయించిన ధాన్యం, డెలివరీ చేయకుండా పెండింగ్ లో ఉన్న ధాన్యం వివరాలపై సుదీర్ఘంగా చర్చించారు. రైస్ మిల్లుల వారీగా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా గడువులోగా పూర్తి చేసేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. మిల్లర్లు నిబంధనల ప్రకారం సీఎంఆర్‌ను సమయానికి డెలివరీ చేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.ఖరీఫ్ 2024-25 సీజన్ కు సంబంధించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించడానికి 16-02-2026 చివరి తేదీ అని, రబీ 2024-25 సీజన్ కు సంబంధించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించడానికి 28-02-2026 చివరి తేదీ అని వెల్లడించారు.జిల్లాకు కేటాయించిన సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయడం మిల్లర్లు బాధ్యతగా భావించాలని సూచించారు. గత అనుభాలను దృష్టిలో ఉంచుకుని వచ్చే సీజన్ లో లక్ష్యాన్ని సమర్థవంతంగా చేరుకునేలా ముందుచూపుతో వ్యవహరించాలని ఆదేశించారు. సమావేశంలో ఇంచార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి రాధాబాయి, పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో మార్పు రావాలంటే కొత్త తరానికి అవకాశం ఇవ్వాలి

**– 13 వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి కంజర్ల రేణుక**

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి3(తెలంగాణ పత్రిక)



కరీంనగర్ 13వ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థిగా కంజర్ల రేణుక తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఆమె తన డివిజన్ ప్రజలను కలిసి ఆశీర్వాదం కోరారు.తనను ఒక బిడ్డగా, అక్కాచెల్లిగా భావించి ఆదరించాలని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. రాజకీయాల్లో మార్పు రావాలంటే కొత్త తరానికి,యువతకు అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. డివిజన్ అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు సంఘీభావం తెలిపారు.

## కోటగిరిలో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్లు డైరీలను ఆవిష్కరణ

కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3.



కోటగిరి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్లు డైరీని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు ఈ ఆవిష్కరణ సందర్భంగా తెల్ల రవికుమార్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ రూపొందించిన బిఆర్ఎస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ డైరీలను ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీకి గానీ నాయకులకు, కార్యకర్తలకు అంత మంచి జరగాలన్నారు.పార్టీకి పునర్ వైభవం రావాలని కోరుకున్నారు. స్థానిక మునిసిపాలిటీ ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థులకు గెలిపించి పార్టీ పునర్నిర్మాణం చేపట్టి బిఆర్ఎస్ నాయకులు అధికారం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో తేల రవికుమార్ సమీర్ మోరే కిషన్ శ్రీనివాస్ గౌడ్ ఫారుక్ సుధాం నవీన్ శంకర్ గౌడ్ ఎండి నజీర్ కప్పసంతోస్ అరవింద్ గంగా ప్రసాద్ గౌడ్ సందీప్ ఆంజనేయులు బాబు పటేల్ రాజు దత్తు అమీర్ మారుతి గంగాధర్ మసూద్ మోసిన్ సాయి తేజ యోగేష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు నరకం చూపుతున్న ముత్యంపేట కామారెడ్డి రోడ్డు

కామారెడ్డి, ఫిబ్రవరి 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)





కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం ముత్యంపేట రోడ్డు మరమ్మత్తులు కు నిధులు మంజరై రెండు సంవత్సరాలు గడిచిన రోడ్డు పనులు చేయడంలో గుత్తేదార్పూర్తిగానిర్లక్ష్యంవ్యవహరిస్తున్నారు.ముత్యంపేట నుండి కామారెడ్డి వరకు రోడ్డుపండ్లు విస్తరించి పూర్తిచేసిన ముత్యంపేట నుండి దోమకొండ వరకు గల రోడ్డును అసంపూర్తిగా వదిలేశారు దీనితో వచ్చి పోయే ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ బండి స్లిప్ పై కింద పడుతుందో తెలియని పరిస్థితి కామారెడ్డి వరకు పోతామా లేదా అని భరోసా లేని పరిస్థితి నెలకొంది రోడ్డు పనులు వేగంగా పూర్తి చేసి వెళ్లడానికి అనుకూలంగా చేయాలని మండలంలోని ఆయా గ్రామాల వారుష్ట కోరుతున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తన ఇష్టం వచ్చినట్టు తన ఇష్ట రాజ్యాంగ పనులు చేస్తూ తీవ్ర జాప్యం చేస్తున్నాడని వాహనదారులు ఆరోపిస్తున్నారు. మామూళ్ల మత్తులో అధికారులు ఉంటూ పనులు పూర్తి చేయించడంలో పూర్తి గా విఫలమయ్యారని ఆయగ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అసంపూర్తి రోడ్డుపై ప్రయాణించడం వలన వాహన అలు తరచూ చెడిపోతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తమ గోడును పట్టించుకునే వారు కరువయ్యారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని అసంపూర్తి రోడ్డును పూర్తి చేయించుటకు శ్రద్ధ తీసుకోవాలని వాహనదారులు మండల ప్రజలు కోరుతున్నారు.

# గంజాయి మాఫియాతో పోరాడి వీరమరణం

**– పెద్ద గూడూరులోఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు ఘన నివాళులు**

**– సీఐ బిక్షపతి ఆధ్వర్యంలో సంతాప సభ రెండు నిమిషాల మౌనం, శ్రద్ధాంజలి**

పెద్ద గూడూరు /కొత్తగూడ/ గంగారం:- జనవరి 03. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-




మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో నిజామాబాద్ జిల్లాలో గంజాయి స్మగ్లర్ల దాడిలో, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల, గూడూరు ఎక్సైజ్ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్. బిక్షపతి ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో, సౌమ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. సంతాప సభలో సీఐ ఎన్. బిక్షపతి మాట్లాడుతూ.. గంజాయి వంటి అక్రమ కార్యకలాపాల నిర్మూలన కోసం, విధి పట్ల అపారమైన అంకితభావంతో పని చేసిన సౌమ్య త్యాగం ప్రతి ఎక్సైజ్ సిబ్బందికి స్ఫూర్తిదాయకం. ఆమె కుటుంబానికి ప్రభుత్వం సంపూర్ణంగా అండగా నిలవాలని పేర్కొన్నారు. అలాగే గంజాయి స్మగ్లింగ్‌పై ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని, ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా మరింత అప్రమత్తతతో విధులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో గూడూరు ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొని అమర వీరాంగన సౌమ్యకు ఘన నివాళులర్పించారు.

## మెదక్ బల్దియా పైన భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలి

**– రాజస్థాన్ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షులు అశోక్ పరమాణి**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 ఫిబ్రవరి



ఈరోజు మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల కో కన్వీనర్ మరియు రాజస్థాన్ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షులు అశోక్ పరమాణి గారు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వాది రంజిత్ మోహన్ మున్సిపల్ ఎన్నికల పర్యటనలో భాగంగా మెదక్ కార్యాలయానికి విచ్చేసి భారతీయ జనతా పార్టీ ప్రకటించిన బిజెపి అభ్యర్థులందరికీ మాట్లాడి ఈ ఎన్నికలు సందర్భంగా మెదక్ మున్సిపల్ పీఠం పైన భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలని మనకు స్ఫూర్తినివ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి మెదక్ మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ ఎంఎల్ఎన్ రెడ్డి, నందా రెడ్డి పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ మెదక్ జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ సుభాష్ గౌడ్ ముక్కా సుధాకర్ మల్లారెడ్డి బెండవీన లింగా గౌడ్, భారతీయ జనతా పార్టీ ప్రకటించిన అభ్యర్థులు వార్డు ప్రబారీలు బిజెపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం


# రైతులందరూ 'ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్' ద్వారానే యూరియా పొందాలి

**– మండల వ్యవసాయ అధికారి గాజుల శ్యామ్**

నర్సంపేట /దుగ్గొండి /ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక



ఈ యాసంగి సాగు కాలంలో రైతులకు యూరియా కొరత లేకుండా, క్యూ లైన్ల ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ,(ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్) సోమవారం రోజు నుంచి మండల రైతులకు అందుబాటులోకి వచ్చిందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గాజుల శ్యామ్ మాట్లాడుతూ యాప్ ద్వారా బుకింగ్ చేసుకునే టప్పుడు రైతులు గుర్తుంచుకోవాల్సిన ముఖ్యవిషయాలు, యాప్ డౌన్లోడ్: రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుండి ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ను తమ స్మార్ట్‌ఫోన్‌లలో డౌన్లోడ్ చేసుకోవాలి. నమోదు: మొబైల్ నంబర్ ఓటిపి ద్వారా లాగిన్ అయ్యి, పట్టాదారు పాస్‌బుక్ నంబర్ లేదా ఆధార్ నంబర్ ఆధారంగా వివరాలు నమోదు చేయాలి. స్టాక్ తనిఖీ: యాప్‌లో, మండలం ఎంచుకుంటే సమీపంలోని సొసైటీలు లేదా ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వ వివరాలు కనిపిస్తాయి. స్లాట్ బుకింగ్: రైతు తన సాగు విస్తీర్ణం, పంట రకం ఆధారంగా కావాల్సిన బస్తాల సంఖ్యను ఎంచుకుని స్లాట్ బుక్ చేసుకోవాలి. గడువు: బుకింగ్ చేసుకున్న తర్వాత ఒక ఐడి నంబర్ వస్తుంది. బుక్ చేసిన 24 గంటల లోపు సంబంధిత డీలర్ వద్దకు వెళ్లి ఎరువులు తీసుకోవాలి. లేనిపక్షంలో బుకింగ్ రద్దవుతుంది. విడతల వారీగా: భూమి విస్తీర్ణాన్ని బట్టి యూరియాను విడతల వారీగా (15 రోజుల వ్యవధిలో) పొందే వెసులుబాటు ఉంది. స్మార్ట్‌ఫోన్ లేని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. గ్రామంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓ లేదా ఎరువుల దుకాణాల వద్ద ఉండే వాలంటీర్ల సహాయంతో తమ బుకింగ్ పూర్తి చేసుకోవచ్చు. కౌలు రైతులు కూడా ఆధార్ ద్వారా ఈ సదుపాయాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హనుమంతు రాజేష్ సహకార సంఘం సీఈవో భిక్షపతి రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం బూటకపు హామీలతో మహిళలను మోసం చేస్తుంది.

**– బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు కొప్పిరాల శైలశ్రీ.**

నర్సంపేట ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక




నర్సంపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంగళవారం రోజు నర్సంపేట పట్టణ బిజెపి కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, మహిళా ఓటర్లు బిజెపికి అండగా నిలవాలని కోరారు. విశ్వ గురువు భారత ప్రధాని నరేంద్ర మోడీ మహిళా సాధికారత అభ్యున్నతే ధ్యేయమే లక్ష్యంగా పనిచేస్తున్నారని మహిళా మోర్చా నాయకురాలు కొప్పిరాల శైలశ్రీ కొనియాడారు. అదేవిధంగా మహిళల కోసం పార్లమెంటు రాష్ట్ర అసెంబ్లీలలో 33% సీట్ల రిజర్వేషన్ కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియం', 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చే లక్ష్యంగా లఖ్‌పతి దీదీ పథకాన్ని, ఉచిత గ్యాస్ కనెక్షన్ల ద్వారా పొగ లేని వంటిల్లు, ఉజ్వల యోజన, బేటీ బచావో–బేటీ పడావో, ముద్రా యోజన వంటి మహిళా సంక్షేమ పథకాలను బిజెపి కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళలు కేవలం కార్యకర్తలుగానే కాకుండా నిర్ణయాధికారాల్లో భాగస్వాములు కావాలని, స్థానిక సమస్యలపై పోరాడి నాయకులుగా ఎదగాలని శైలశ్రీ పిలుపునిస్తున్నారు. నర్సంపేట మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు బండి సుజాత, మార్త ఉషారాణి, సూత్రపు సరిత, మార్త సంధ్యారాణి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో 42మంది బిఆర్ఎస్ అభ్యర్థులకు పార్టీ బి-ఫారాలను అందజేసిన మాజీ ఎమ్మెల్యే

మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 3:(తెలంగాణ పత్రిక):-



మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయకర్త, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మరియు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చేతులమీదుగా అభ్యర్థులకు బి ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయకర్త, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ గతంలో చేసిన అభివృద్ధి పనులే మనల్ని గెలిపిస్తాయని ప్రత్యర్థి పార్టీల ప్రలోభాలకు లొంగకుండా, ప్రజల నమ్మకాన్ని కాపాడుకుంటూ విజయం దిశగా అడుగులు వేయండి. అని ఆయన అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ అభ్యర్థులందరూ సమన్వయంతో పనిచేసి గులాబీ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. మనం చేసిన అభివృద్ధి కళ్ళ ముందు కనిపిస్తోంది. ప్రతి గల్లీలోనూ, ప్రతి వార్డులోనూ మనం వేసిన రోడ్లు, చేసిన పనులే మన తరపున సాక్ష్యం చెబుతాయి. 42 వార్డుల్లోనూ పార్టీ పటిష్టంగా ఉందని, విజయం మనదేనని నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నభిమోజు నాగార్జున చారి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిట్టిబాబు నాయక్, నల్లమోతు సిద్దార్థ, దుర్గంపూడి నారాయణరెడ్డి, హతిరాం నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదులు యాదవ్, కట్టా మల్లేష్ గౌడ్ చౌగాని బిక్షం గౌడ్, బాలాజీ నాయక్, కుర్ర శ్రీను నాయక్, అశోక్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్, బంటు శ్రీనివాస్, పోకల రాజు, జొన్నలగడ్డ రంగారెడ్డి, చిర్ర మల్లయ్య, సుధాకర్ రెడ్డి, పేరాల కృపాకర్ రావు, కౌన్సిలర్ అభ్యర్థులు, మాజీ కౌన్సిలర్లు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడపోటీల గురించి చర్చించిన కలెక్టర్

కామారెడ్డి , ఫిబ్రవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



సి.యం. కప్ 2025 కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అనుమతితో మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ విక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో సీఎం కప్ 2025 క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన తేదీలు, స్థాయిలు, క్రీడల ప్రదేశాలు తదితర అంశాలపై చర్చించారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలు : 03-02-2026 నుండి 07-02-2026 వరకు జిల్లా స్థాయి (విజేతల పోటీలు): 09-02-2026 నుండి 14-02-2026 వరకు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం కప్ 2025 ను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు, క్రీడా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్వహించు క్రీడాంశాలు :అథ్లెటిక్స్, వాలీబాల్, సాఫ్ట్‌బాల్, విలువిద్య, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఖో-ఖో, చెస్, కరాటే, కుస్తీ, బేస్‌బాల్, యోగా, నెట్‌బాల్, హాకీ, ఫుట్‌బాల్. ఈ సమావేశంలో జిల్లా యువజన , క్రీడల శాఖ అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా అడిషనల్ ఎస్.కె. స్టాఫ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధి హీరాలాల్, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జైపాల్ రెడ్డి, వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# పదో వార్డులో వైద్య సేవల కోసం అంబులెన్స్ ఏర్పాటు చేయిస్తా

**– కౌన్సిలర్ అభ్యర్థి నీ నీలం కళావతి రమేష్**

కామారెడ్డి ,ఫిబ్రవరి 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలోని పదోవార్డులో ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందేలా ప్రత్యేక అంబులెన్స్ ఏర్పాటు చేస్తానని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని నీలం కళావతి రమేష్ అన్నారు. వార్డులో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా అభ్యర్థిని నీలం కళావతి రమేష్ వార్డులో మహిళలకు బొట్టుపెట్టి తన మేనిఫెస్టో ప్రతులను ఓటర్లకు అందజేశారు. తాను చేయబోయే పనులను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేపట్టారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని వివరించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా వార్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. ప్రజలు ఆలోచించాలని, ప్రభుత్వంలో భాగస్వామ్యమైన తనకు ఓటువేసి గెలిపించడం ద్వారా అభివృద్ధికి నిధులు వస్తాయని తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# కోతుల బెడదతో ఒకరికి తీవ్ర గాయాలు ఆస్పత్రిలో చేరిక

**– కోతుల బెడదకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి**

భిక్కనూరు ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతుంది, గ్రామ పరిసరాల్లో గుంపులుగా తిరుగుతున్న కోతులు ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాయి, తాజాగా ఈ కోతుల దాడిలో గ్రామానికి చెందిన లింగంపేట తిరుమల గౌడ్ వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి, బాధితుడు తన ఇంటి ముందు పనులను చేసుకుంటుండ గా ఆకస్మాత్తుగా కోతుల గుంపు దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు, ఈ ఘటనలో చేతులకు లోతైన గాయాలు కాగా వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు, బాధితుడు చికిత్స పొందుతున్నట్లు సమాచారం, గ్రామంలో కోతుల బెడద కారణంగా పిల్లలు,వృద్ధులు బయటకి రావడానికి భయపడుతున్న పరిస్థితి నెలకొంది, కోతులు ఇండ్లలోకి ప్రవేశించి ఆహార పదార్థాలకు వెళ్లి చిందరవందరం చేస్తున్నాయి అని గ్రామస్తులు వాపోతున్నారు, పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు కోతులను తరలింపులో శాశ్వత పరిష్కారం దొరకలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గ్రామ సర్పంచ్ పాలకవర్గం అధికారులు వెంటనే స్పందించి కోతుల బెడద నుంచి గ్రామస్తులను రక్షించాలని, బాధితునికి న్యాయం చేయాలని గ్రామస్తులు తెలిపారు.

# ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలి

**–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 ఫిబ్రవరి

ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇంటర్ విద్యాధికారులకు సూచించారు. మంగళవారం కూల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్ను పరిశీలించారు. ల్యాబ్ రూముల్ని, ల్యాబ్ మెటీరియల్ పరిశీలిoచి, ప్రాక్టికల్స్ ఏ విధంగా జరుగుతున్నాయి అని విద్యార్థులను ఆరా తీశారు. విద్యార్థుల రికార్డులను,సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఇంటర్ విద్యార్థులు ప్రాక్టికల్స్ ని ప్రశాంతంగా చేసుకొని, ఆర్ట్స్ గ్రూప్ విద్యార్థులు స్పెషల్ క్లాసులు అటెండ్ కావాలన్నారు. ఈ నెల 10 వ తేదీ వరకు జరగనున్న ప్రాక్టికల్స్ ని ప్రశాంతంగా జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యాధికారి మాధవి, చీఫ్ సూపర్డెంట్ నవీన్, కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సేవనే ఊపిరి మీ సమస్యలే నా బాధ్యత

**– 66 వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి బండ శ్రీకాంత్**



కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి3(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ బీఆర్ఎస్ అభ్యర్థిగా బండ శ్రీకాంత్ తన సేవా దృక్పథాన్ని చాటుకుంటూ ప్రజల ముందుకు వస్తున్నారు. టవర్ సర్కిల్, తిలక్ రోడ్ వంటి ప్రధాన ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. బండ శ్రీకాంత్ ప్రధానంగా ప్రజా సమస్యలు, మురికి కాలువల సమస్యల నుండి రేషన్ కార్డులు లేని పేదల వరకు, ప్రతి సమస్యపై అధికారులతో పోరాడి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఇల్లు లేని పేదల సొంతింటి కల నెరవేర్చడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. కేవలం ఎన్నికలప్పుడే కాకుండా, ఎల్లప్పుడూ మీ మధ్య ఉంటూ మీ కష్టసుఖాల్లో భాగస్వామినవుతానని ప్రజలకు భరోసా ఇచ్చారు. సేవా భావంతో మరింత బలంగా పనిచేసేందుకు తనకు మద్దతు తెలపాలని, బీఆర్ఎస్ అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని కోరారు. "ప్రజా సేవనే ఊపిరి – మీ సమస్యలే నా బాధ్యత" అనే నినాదంతో ఆయన ముందుకు సాగుతున్నారు.

## ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో విలేకరులకు మాస శేఖర్ ఘన సత్కారం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక

ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో విలేకరులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఏఐఎస్‌సీఆర్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, చిలుకానగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాస శేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాస శేఖర్ విలేకరులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి దిశానిర్దేశం చేస్తోందని ప్రశంసించారు. ప్రజల సంక్షేమం సామాజిక న్యాయం అభివృద్ధి అంశాల్లో మీడియా మిత్రుల సహకారం ఎప్పటికీ అవసరమని పేర్కొన్నారు రాబోయే రోజుల్లో ప్రజా హిత కార్యక్రమాలు సామాజిక సేవా కార్యక్రమాల్లో మీడియాతో సమన్వయంతో ముందుకు సాగుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ తో పాటు పలువురు విలేకరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు

- జిల్లావ్యాప్తంగా 13,381 బస్తాల ఎరువుల బుకింగ్
- 9,436 బస్తాల కొనుగోలు
- రైతులు యాప్ సేవలు వినియోగించుకోవాలి
- జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03,

రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఫెర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు ఎరువులు కొనుగోలు చేస్తున్నారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని అన్ని ఫెర్టిలైజర్ షాప్ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలోని రైతులు యాప్ ద్వారా 13,381 ఎరువుల బస్తాలు బుకింగ్ చేశారని, 9,436 బస్తాలు కొనుగోలు చేశారని వెల్లడించారు. అన్ని చోట్లా రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్, ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులందరూ యాప్‌లో యూరియా బుక్ చేసుకుని తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు.

## పోలింగ్ నిర్వహణను నిశితంగా పరిశీలించాలి: అదనపు కలెక్టర్ శ్రీనివాస్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక)



రంగారెడ్డి జిల్లాలో పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను సూక్ష్మ స్థాయిలో నిశితంగా పరిశీలించాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా పోలింగ్ జరగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో, జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పోలింగ్ కేంద్రాల పరిశీలనకు నియమితులైన మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా మైక్రో అబ్జర్వర్లకు పోలింగ్ కేంద్రాలు కేటాయిస్తామని, పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలింగ్‌కు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో సామాగ్రి సక్రమంగా అందిందా లేదా పరిశీలించాలని, మాక్ పోలింగ్ నిబంధనల ప్రకారం జరిగిందా లేదా గమనించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందా, ఓటింగ్ గోప్యత పాటించబడుతోందా అన్నది నిశితంగా పరిశీలించి, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## గవిద్యారంగానికి, తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో తీవ్ర అన్యాయంకంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03, తెలంగాణ పత్రిక



కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 202627 కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని, అదే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా విమర్శించారు మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని కనీసం పట్టించుకునే పరిస్థితి కూడా లేదని మండిపడ్డారు. బడ్జెట్‌లో చేసిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో మాత్రం విద్యార్థులకు ఎలాంటి ఉపయోగం లేకుండా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి బీజేపీకి చెందిన 8 మంది ఎంపీలు ఉన్నప్పటికీ, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కుల విషయంలో వారు నోరు మెదపలేని దయనీయ స్థితిలో ఉన్నారని విమర్శించారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా చేతులు కట్టుకొని కూర్చోవడం సిగ్గుచేటు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అదే టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీలు పార్లమెంటులో ఉంటే తెలంగాణకు ఈ స్థాయిలో అన్యాయం జరిగేది కాదని గుర్తు చేశారు. బడ్జెట్ ప్రసంగాలు ఎంత గొప్పగా చేసినా, పేదలు-మధ్యతరగతి ప్రజలకు విద్య మాత్రం ఇప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిందన్నారు. ఫీజులు, విద్యా ఖర్చులు రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ, విద్యార్థులకు ఊరట కలిగించే ఒక్క నిర్ణయం కూడా ఈ బడ్జెట్‌లో లేదని విమర్శించారు. విద్యారంగ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ బడ్జెట్‌ను పునఃసమీక్షించి, విద్యారంగానికి తగిన నిధులు కేటాయించడంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన హక్కులు, నిధులను వెంటనే మంజూరు చేయాలని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అరెల్లి వినయ్, మహమ్మద్ అమీర్, కుర్ర విష్ణు,సోహెల్, షైక్ ష్రైబ్ అక్తర్, పల్లపు మని,పాల్గొన్నారు

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, రౌడీషీటర్ల పై ప్రత్యేక నిఘా

- మున్సిపాలిటీ ఎన్నికల భద్రత పై రాష్ట్ర డీజీపీ గారి దృశ్య సమీక్ష
- మున్సిపల్ ఎన్నికల చట్టాలపై పోలీసు అధికారులకు లీగల్ అవగాహన

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 ఫిబ్రవరి



సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా నేపథ్యంలో మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్., గారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, అధికారులతో దృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, జిల్లాలోని పోలీసు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఎన్నికలను పూర్తి శాంతియుతంగా, స్వచ్ఛందంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి స్థాయి పోలీసు అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని డీజీపీ ఆదేశించారు. నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, రిస్క్ ఎలిమెంట్స్‌పై ముందస్తు బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండల, పోలీస్ స్టేషన్ వారీగా సమస్యాత్మక మరియు అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాన కలిగి ఉండాలని, ఎన్నికల రోజు మరియు కౌంటింగ్ రోజున ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. విజేత ర్యాలీలపై ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. మున్సిపల్ ఎన్నికల చట్టాలపై రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ శ్రీ ఏపూరి రాములు గారు పోలీసు అధికారులకు సమగ్ర లీగల్ అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం తయారీ, నిల్వ, రవాణా, అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీజీపీ గారు అడిగిన ప్రశ్నలకు జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్., గారు జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న భద్రతా చర్యలు, బందోబస్తు ప్రణాళికలు, పోలీసు బలగాల వినియోగంపై వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, రంగా నాయక్, సీఐలు రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, ఆర్ఐలు రామకృష్ణ, శైలేందర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిపిఐ పార్టీ మద్దతుతో రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తునం శ్రావణ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడ కాంగ్రెస్ పార్టీతోనే తొర్రూరు పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ పాలనలో పట్టణ అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినప్పటికీ, బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో చేసిన భారీ అప్పులకు మిత్తి కడుతూ కూడా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే తొర్రూరు పట్టణం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరగాలి





- మున్సిపాలిటీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన
- అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 ఫిబ్రవరి

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని అవుసులపల్లి, ఔరంగాబాద్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయనున్న భద్రతా ఏర్పాట్లపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అవసరమైన భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ గారు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదనపు ఎస్పీ గారి వెంట మెదక్ రూరల్ ఎసై లింగం, హవెలిఘనపూర్ ఎసై సత్యనారాయణ, ఏఎసై విట్టల్, సిబ్బంది ఉన్నారు.

# పట్టణంలో ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ స్థానిక సర్పంచ్ మల్లు గారి పద్మ తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలసి ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ హెచ్ పి గ్యాస్ శ్రీరామ ఏజెన్సీ ద్వారా 60 ఉచిత గ్యాస్ కనెక్షన్లు ( బుడ్డి స్టవ్ రెగ్యులేటర్ )పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ కట్టెల పొయ్యిలతో కళ్ళలో నుండి నీరు కారడంతో అనేక అనారోగ్యం సమస్యలు వచ్చేవి దీనిని దృష్టిలో పెట్టుకొని ఆడ తల్లులపై దయవుంచి ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇస్తున్నటువంటి నరేంద్ర మోడీకి మా గ్రామ మహిళల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాము బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో గల ఆడతల్లిన కళ్ళలో వెలుగులు నింపడానికి ఆరోగ్యాన్ని కాపాడడానికి శివరాత్రి 2.0 కానుకగా 25 లక్షల మహిళలకు ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఇవ్వడానికి శ్రీకారం చుట్టారు కావున అర్హులైన వారందరూ సకాలంలో సంబంధిత ధ్రువపత్రాలను శ్రీరామ హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ వారికి అందించి బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఇస్తున్నటువంటి ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్ పొందవలసిందిగా కోరుతూ ప్రతి గ్యాస్ బుడ్డి పై 300 రూపాయల సబ్సిడీనీ ఇవ్వడంతో పాటు సంవత్సరానికి 12 గ్యాస్ సిలిండర్లను అందిస్తున్న భారతదేశ బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ కి



భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం లబ్ధిదారులు ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి వార్డు సభ్యులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ మరియు జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ బిజెపి సీనియర్ పత్తి స్వామి కిషన్ రావు డాక్టర్ సత్యనారాయణ శ్రవణ్ యాదవ్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ చారి ఎల్లం రాజు తిరుపతి నాయకులు పాల్గొన్నారు

# రోడ్డు పై పారుతున్న సాగు నీరు, వ్యవసాయ దారులకు ఇబ్బందులు.

- వ్యవసాయ దారుడు చిగుర్ల(నత్తి మల్లేశం)

చందుర్తి, ఫిబ్రవరి 03, తెలంగాణ పత్రిక.

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో సనుగుల, రామారావ్ పెల్లి సరిహద్దు భూముల్లో (తాళ్లల్ల పోచమ్మ కు) వెళ్లే దారిలో నిత్యం సాగు నీరు రోడ్డు పైకి రావడంతో వ్యవసాయ దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇలా సాగు నీరు వృథాగా పారుతూ, రోడ్డు పైన నిలిచి బురద మాయం అవుతుంది.మట్టి రోడ్డు గుంతలు పడి నీరు నిలిచి ఉండడం వల్ల వ్యవసాయ దారులకు వాహనచోదకులకు ప్రాణ సంకటంగా మారింది.దీని కారణంగా అటు వైపు వచ్చిపోయే వాహన దారులకు ప్రమాదం పొంచి ఉందని కిష్టంపేట కు చెందిన వ్యవసాయ దారుడు చిగుర్ల(నత్తి) మల్లేశం మంగళవారం ఆవేదన వ్యక్తం చేసాడు.ఆ వైపు వెళ్లే వ్యవసాయ దారులు,రాకపోకలు సాగించే టూవీలర్, స్ప్రేడ్ కావడం తో పాటు ఫోర్ వీలర్ వాహన చోదకులు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని బురద గుంతలను దాటుతున్నారు. నిత్యం నీరు వృథాగా పారుతున్న నేపథ్యంలో పలువురు రైతులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సాగు నీరు రోడ్డు పైకి రాకుండా నియంత్రించాలని అధికారులను కోరుతున్నానని ఈ సందర్భంగా తెలిపారు.




# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి రాష్ట్ర హౌసింగ్ సెక్రెటరీ మరియు ఎం.డీ వీ.పీ.గౌతమ్

సంగారెడ్డిఫిబ్రవరి 03 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.

ఇందిరమ్మ గృహ లబ్ధిదారులందరూ నిర్దేశిత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ కార్యదర్శి, మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ కార్యదర్శి మరియు మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ మంగళవారం జిల్లాలోని సదాశివపేట, కోహిర్ , జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లోనీ గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను కలిసి ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపులు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ దశలను బట్టి వెంటదివెంట బిల్లులు చెల్లిస్తున్నామని, ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిపై హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల క్షేత్రస్థాయి పరిస్థితిని మండలాల వారీగా హౌసింగ్ ఎం.డీకి వివరించారు. జిల్లాకు 12,479 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వాటిలో 8081 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, అందులో 6549 ఇండ్లు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులకు నిర్మాణ దశల వారీగా బిల్లులు వెంటవెంటనే మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం అందిస్తూ నిర్మాణ పనులు చేపట్టేలా ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే 1930 మంది లబ్ధిదారులకు రూ.21 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీ.పీ.గౌతమ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఇల్లు కట్టుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకుని అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరగాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులకు ఎలాంటి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లాలో అనేక మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి



సంతృప్తికరంగా ఉందని, అయితే కొన్ని మండలాల్లో నిర్మాణాలు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రౌండ్ కాని ఇళ్లను వెంటనే గ్రౌండ్ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 4,000 ఇండ్లు రూఫ్ లెవెల్లో ఉన్నాయని, వాటిని మార్చి 31లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు ఏఈలు, ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయాలన్నారు. మోడల్ హౌస్లు పూర్తికాని ప్రాంతాల్లో ఎంపీడీవో కార్యాలయాల్లో హౌసింగ్ ఏఈలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఇందిరమ్మ ఇళ్లను సూపర్ చెక్ చేయాలని, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాల్లో సరైన సలహాలు, సూచనలు ఇస్తూ మోటివేట్ చేయాలని సూచించారు. న్యూ టెక్నాలజీ ద్వారా తక్కువ ఖర్చుతో నిర్మించిన ఇళ్లను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సర్పంచులు, లబ్ధిదారులకు చూపించి అపోహలను తొలగించాలని తెలిపారు. అదేవిధంగా డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కాలనీలకు సంబంధించిన అన్ని ఎంబిలు రికార్డు చేసి, లబ్ధిదారులకు స్వాధీనం చేయని ఇండ్లన్నింటిని హౌసింగ్ శాఖకు స్వాధీనం చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ ఏజెన్సీలకు ఆదేశించారు. రెండు నెలల్లోగా ఫైనల్ స్టేజీలో ఉన్న అన్ని ఇండ్లు పూర్తిచేసి, లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ జిల్లా పీడీ చలపతిరావు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ డీఈలు, ఈఈలు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయిలోని విద్యార్థులను క్రీడాకారులు చేయడమే సీఎం కప్ లక్ష్యం

- అంగరంగ వైభవంగా సీఎం కప్ క్రీడోత్సవాల ముగింపు వేడుక

ఆత్మకూరు, ఫిబ్రవరి 03, ( తెలంగాణ పత్రిక)

గ్రామీణ విద్యార్థులను ప్రగతి బాటలో నడిపిస్తూ, క్రీడాకారుల భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడోత్సవాల ముగింపు వేడుక బుధవారం ఆత్మకూరు జడ్పీహెచ్ఎస్ క్రీడా ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగింది విద్యార్థుల్లో స్వీయ క్రమశిక్షణ, నైతిక విలువలు, జీవన సమతుల్యత అలవర్చుకోవడంతో పాటు క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు సీఎం కప్ ఎంతగానో దోహద పడుతు ఒదని వక్తలు పేర్కొన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా పలు క్రీడల్లో ప్రతిభ చూపి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సీఎం కప్ బహుమతులు అందజేశారు. విజేతల ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో



ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పర్వత గరి మహేశ్వరి రాజు, ఎంఆర్వో జగన్మోహన్ రెడ్డి, ఎస్సై మండల విద్యాశాఖ కన్వీనర్ విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి, ఎస్జీఎఫ్ఐ సెక్రటరీ రజిత, శంకర్, సురేష్, శ్రీలక్ష్మి, సుమలత తదితరులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థులు, పుర ప్రముఖులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేశారు.

# కేంద్ర ప్రభుత్వం ఓబీసీ కాలమును చేర్చనందుకు కేంద్ర ప్రభుత్వ గెజిట్ చించి నిరసన తెలిపిన బీసీ జేఏసీ

- కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ ను తక్షణమే సవరించి ఓబీసీ కాలమ్ ను చేర్చాలి లింగంగౌడ్ డిమాండ్



మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 3:(తెలంగాణ పత్రిక):-

కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో కుల గణన కోసం జనవరి 22,2006 రోజున కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని దీనిలో 12వ ప్రశ్నలో మీరు ఎస్సీ,ఎస్టీ ఇతరులు అని అడిగారు. కానీ ఆ కాలములో ఓబీసీ అని ప్రత్యేకంగా చేర్చనందుకు పట్టణంలోనీ ఆచార్య జయ శంకర్ విగ్రహం ముందు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో గెజిట్ నోటిఫికేషన్ చించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఓబీసీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఓబీసీ ప్రధానిగా ఉన్న ఓబీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. ఓబీసీల కాలాన్ని ప్రత్యేకంగా చేర్చకపోవడం మూలంగా దేశవ్యాప్తంగా ఉన్న 70 కోట్ల మంది ఓబీసీలు తమ అస్తిత్వాన్ని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓబీసీల కులగణన చేపట్టకుండా ఓబీసీల లెక్కలు తెలవకుండా ఓబీసీలకు న్యాయమైన వాటా దక్కదన్నారు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అవుతున్న ఓబీసీల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. కులగణన జరిగితేనే విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో, బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, ప్రణీత్, హనుమంతు, రోహిత్, సిద్దు, షంషు, సైదులు, సతీష్, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందనలు

- అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక భేటీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక

ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం సమాజాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలులో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల వరకు సమర్థవంతంగా తీసుకెళ్లడంలో మీడియా మిత్రుల సహకారం అవసరమని తెలిపారు. రాబోయే రోజుల్లో ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా హిత కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు

# కట్ట మైసమ్మకు బోనా లు సమర్పించిన గౌడ సంఘం ప్రతినిధులు

కామారెడ్డి, ఫిబ్రవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఐదు రోజులపాటు జరిగిన ఊర పండగ ఉత్సవాలలో భాగంగా చివరి రోజు మంగళవారం స్థానిక గౌడ సంఘం ప్రతినిధులు ఎల్లమ్మ ఆలయం నుండి ఘటం బోనాలను కట్ట మైసమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ స్థానిక గౌడ సంఘం ప్రతినిధులు ఎల్లమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## చందుర్తి మండల అధ్యక్షులుగా గడికంటి జోషఫ్

చందుర్తి, ఫిబ్రవరి 03,తెలంగాణ పత్రిక.



చందుర్తి మండలం లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నేదురి మధు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గసికంటి జోషఫ్, ఉపాధ్యక్షులుగా చెన్నవేణి నరేష్, ప్రదాన కార్యదర్శిగా అరెల్లి సత్తయ్య, కోశాధికారిగా ఏనుగుల శ్రీనివాస్, ప్రచారకార్యదర్శిగా మల్యాల కమలాకర్, సహాయక కార్యదర్శిగా పొక్కిలి ప్రవీణ్ ఎన్నికయ్యారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు మధుకి తోటి మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ లపై అవగాహన





మెదక్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక):

పదవ తరగతి తర్వాత సరైన కెరీర్ ను ఎంచుకోవడం అనేది మీ జీవితంలో అత్యంత కీలకమైన నిర్ణయం అని షామీయా చాకో స్పోకెన్ ఇంగ్లీష్ ఫ్యాకల్టీ హైదరాబాద్ వారు మంగళవారం జిల్లా పరిషత్ హై స్కూల్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 2026లో మారుతున్న టెక్నాలజీ అవకాశాలను బట్టి మీ ఆసక్తిని బట్టి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అందులో ప్రధానంగా సైన్స్ స్ట్రీన్ ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, డిఫెన్స్ డేటా సైన్స్, వైపు వెళ్లాలనుకునే వారికి మంచి అవకాశాలుంటాయన్నారు. మీ ఆసక్తిని బట్టి లెక్కలు ఇష్టమా సైన్స్ ప్రయోగాలు ఇష్టమా సమాజం వ్యాపారం గురించి తెలుసుకోవడం ఇష్టమా అనే విషయాలు ఆలోచించి ముందుకు అడుగు వేయాలని సూచించారు. బై.పి.సి, చదవాలనుకున్న వారికి డాక్టర్, ఫార్మసీ, అగ్రికల్చర్, బయోటెక్నాలజీ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కామర్స్ చదవాలనుకునేవారు బిజినెస్ అకౌంట్స్ ఫైనాన్స్ ఆసక్తి ఉంటే సి. ఎ, సి .ఎస్; ఎంబీఏ; చదవాలనుకునే వారికి ఇది సరైన పునాది అన్నారు. సివిల్ సర్వీస్, లా, జర్నలిజం, సైకాలజీ డిజైనింగ్, రంగాల ఆసక్తి ఉన్నవారికి చాలా మంచి అవకాశం అన్నారు. పాలిటెక్నిక్ డిప్లమా టెక్నికల్ రంగాల్లో త్వరగా స్థిరపడాలని వారికి ఇది బెస్ట్ ఆప్షన్ అన్నారు. ఐ.టి.ఐ చేయాలనుకున్నవారు చేసిన అనంతరం త్వరగా ఉపాధి పొందుతారని సూచించారు. అందులో ఎలక్ట్రిషన్, ఫీటర్, ప్లంబర్, డీజిల్ మెకానికల్, వంటి వృత్తి పరమైన విద్యా కోర్సులు ఉంటాయని అన్నారు. ఒకేషనల్ కోర్సులు నర్సింగ్, హోటల్ మేనేజ్మెంట్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి ప్రత్యేక రంగాల్లో కూడా శిక్షణ కోసం వీటిని ఎంచుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ఐకాన్ అవార్డు గ్రహీతను సన్మానించిన బిజెపి నాయకులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశంకు ఇటీవల ఇండియన్ ఐకాన్ అవార్డు రావడం జరిగింది నేడు వారిని మండల బిజెపి నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడె రమేశ్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాయకులు కిషన్ రావు శ్రవణ్ యాదవ్ దేవేందర్ యాదవ్ ఎల్లం రాజు తిరుపతి నాయకులు పాల్గొన్నారు.

# గజిబిజి రాత... మార్కులకు కోత

- అందమైన చేతి రాత.. అధిక మార్కులకు చేయూత
- ఆకట్టుకునే రాతపై ఎస్సెస్సీ, ఇంటర్ విద్యార్థులకు అవగాహన
- ప్రముఖ చేతిరాత నిపుణుడు ఎజాస్ అహ్మద్ సలహాలు

నంగునూరు, ఫిబ్రవరి 3(తెలంగాణ పత్రిక)





చదివిన అంశాలను ఆకట్టుకునేలా రాయాలి. రాసిన అంశంలో స్పష్టత ఉండాలి. ప్రశ్నకు సమాధానం రాసే ప్రతిభ ఉన్నా కుదిరించి రాయక పోవడం వల్ల మార్కులు తగ్గుతున్నాయి. రాసిన అంశంలో స్పష్టత కలిగి ఆకట్టుకునేలా ఉంటే పరీక్షల్లో మెరుగైన ఫలితం సాధించవచ్చు. అక్షర దోషాలు, రాతలో గజిబిజి, కొట్టివేతలు లేకపోతే పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు పొందవచ్చు. ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 25 వ తేదీ నుంచి,పదో తరగతి వార్షిక పరీక్షలు మార్చి14 వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 9,91,488 రెగ్యులర్ విద్యార్థులు, 10వేల మంది సప్లిమెంటరీ విద్యార్థులు కలిపి మొత్తం 10,01,488 మంది ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసేందుకు పరీక్ష రుసుం చెల్లించారు. బాలురు 2,58,000 మంది, బాలికలు 2,51,000 మంది కలిపి మొత్తం 5,09,000 మంది ఎస్.ఎస్. సి. పరీక్షల రుసుము చెల్లించారు. పరీక్షల సమయం సమీపిస్తోంది. సిలబస్ పూర్తయింది. ఆయా విద్యాసంస్థల్లో పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు పరీక్షల సన్నద్ధత దశకు చేరుకున్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను మననం చేసుకుంటూ పరీక్షలకు తయారు అవుతున్నారు. పరీక్షలలో పరీక్షా పత్రంపై పలు మెళకువలు పాటిస్తూ సమాధానాలు రాయాలని సిద్దిపేటకు చెందిన చేతిరాత ప్రముఖ నిపుణులు ఎజాస్ అహ్మద్ సూచించారు.

**సంవత్సరం పాటు చదివింది మూడు గంటల్లో రాస్తేనే....**

సంవత్సరం పాటు చదివిన సబ్జెక్టులోని అంశాలను మూడు గంటల్లో రాయాల్సి ఉంటుంది. సైన్స్ కు సంబంధించి భౌతిక రసాయన శాస్త్రం, జీవశాస్త్రం పరీక్షలకు గంటన్నర చొప్పున సమయం ఉంటుంది. పరీక్షలలో 24 పేజీల ఆన్సర్ బుక్ లెట్ ను ఇస్తారు. ఎస్.ఎస్. సి. పరీక్షలకు సంబంధించి సైన్స్ సబ్జెక్టులో భౌతిక రసాయన శాస్త్రానికి 12 పేజీలు, జీవ శాస్త్రానికి 12 పేజీల ఆన్సర్ బుక్ లెట్లు ఇస్తారు. అదనపు సమాధాన పత్రాలు ఇవ్వరు. ఈ పేజీలలో మాత్రమే సమాధానాలను రాయాలి. ప్రతి పేజీలో 24 లైన్లు(గీతలు) ఉంటాయి.

**పచ్చ, ఎరుపు సిరా వాడొద్దు..**

సమాధాన పత్రంలో సమాధానాలు రాసేటప్పుడు ఎరుపు, పచ్చ సిరా పెన్నులు వాడరాదు. శీర్షికలను స్కెచ్ పెన్నులతో రాయవచ్చు. ఒక ప్రశ్నకు సమాధానం పూర్తయ్యాక పెన్సిల్ తో గీత గీయవచ్చు. లేదంటే ఒక లైను వదిలి పెడితే సరిపోతుంది. పరీక్ష ప్రారంభంలో నెమ్మదిగా చివరి నిమిషాల్లో వేగంగా రాసి పరీక్షను ముగించ వద్దు. ప్రశ్నపత్రంలో ఇచ్చిన ప్రశ్నల సంఖ్యకు రాసే సమాధానాల నిడివి ఆధారంగా సమయాన్ని విభజించుకుని సమాధానాలు రాయాలి. ముందుగా సమాధానం బాగా తెలిసిన ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. వరుస క్రమంలోనే రాయాలనే నిబంధన ఏమీ లేదు. ప్రతి పేజీలో ఎడమవైపున నిలువుగా మార్జిన్ గీత గీయాలి. సమాధానం రాసే ప్రశ్న నెంబర్ ను మార్జిన్ లో మాత్రమే స్పష్టంగా రాయాలి. సమాధానం రాసే ముందు ఆ ప్రశ్న ఏ సెక్షనుకు సంబంధించిందో ఆ సెక్షన్ నంబరును పేర్కొనాలి. సమాధానాలను పాయింట్లు వారిగా రాసేటప్పుడు పాయింటు నెంబర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ మార్జిన్లో రాయకూడదు. గణితం పరీక్ష సమాధానాలు రాసేటప్పుడు ప్రతి పేజీని నిట్ట నిలువుగా నాలుగు సమాన భాగాలుగా విభజించుకోవాలి. ఎడమవైపు మొదటి భాగాన్ని మిగిలిన మూడు భాగాలతో విభజిస్తూ నిలువు గీత పెన్సిల్ తో గీసి ఈ భాగాన్ని మార్జిన్ గా ఉపయోగించాలి. మిగిలిన మూడు భాగాలలో చివరి భాగాన్ని విభజిస్తూ నిలువు గీతను పెన్సిల్ తో గీయాలి. సమాధానాలను మధ్య భాగంలో రాయాలి. వైపు చివరి నిలువు భాగాన్ని ఆ పేజీలో లెక్కలు సాధించడానికి అవసరమైన చిత్తు పనికి వినియోగించాలి. పార్ట్ బి లో బహుళైచ్చిక ప్రశ్నలకు సమాధానాలు రాసేటప్పుడు సరైన సమాధానం యొక్క ఆప్షన్ అక్షరం ఎలా ఉంటే అలానే నమోదు చేయాలి. ఆప్షన్ కు ఆంగ్లంలోని చిన్న అక్షరము ఉంటే చిన్న అక్షరాన్ని, పెద్ద అక్షరం ఉంటే పెద్ద అక్షరాన్ని మాత్రమే నమోదు చేయాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆప్షన్లు రాసేటప్పుడు కొట్టివేతలు, దిద్దుబాటు చేయకూడదు. చేతిరాత ప్రాక్టీసుకు రోజు అరగంట కేటాయించాలి.

**అక్షరాలను సమానంగా రాయాలి...**

తెలుగులో అక్షరాలు సమానంగా గుండ్రంగా ఉండాలి. అచ్చుల గుర్తులు అన్నిచోట్ల సమానంగా ఉండాలి. అలకట్లు ఒకే ఆకారంలో అక్షరానికి సరిపోయే విధంగా ఇవ్వాలి. సున్నాలను అక్షరం సైజులోనే రాయాలి. ఒత్తులు చిన్నవిగా ఇవ్వాలి. వాక్యంలో పదాలకు మధ్య సరైన నిడివి ఉండాలి. సమాధానం రాసేటప్పుడు ఒకే రకమైన పెన్నును వాడాలి. లేఖ(ఉత్తరం), వ్యాసం, కరపత్రం వంటి వాటికి సమాధానం సాధ్యమైనంత వరకు ఒకే పేజీలో ఉండేలా రాయాలి. ఒకే సమాధానాన్ని రెండు పేజీలలో రాసేటప్పుడు జాగ్రత్త వహించాలి. ఫుల్ స్టాప్(చుక్క గుర్తు), కామా, బ్రాకెట్లు, ఆశ్చర్యార్థకాలు, ఇన్వర్టర్ కామాలు అవసరమైన చోట తప్పక రాయాలి. .

**సరైన నిడివి పాటించాలి...**

హిందీలో ఐదు అంశాల పట్ల జాగ్రత్త వహించి సమాధానాలు రాయాలి. హిందీలో సమాధానాలు రాసేటప్పుడు అక్షరాలు గుండ్రటి కృతిని కలిగి ఉండాలి. నిలువుగీత కలిగిన అక్షరాలను సమానంగా ఒకే ఆకారం(సైజు)లో రాయాలి. ఎడమవైపు గాని, కుడి వైపు గాని వంగినట్లు అక్షరాలను రాయవద్దు. పదాలు, లైన్లకు మధ్య విడితిలో సమానత్వం పాటించాలి. 'ఎ'కీ మాత్ర(అచ్చుల గుర్తులు), ' ఐ ' కీ మాత్ర, ' ఔ ' కీ మాత్రలను మాత్రం ఎడమవైపు వాల్చుతూ సమానంగా రాయాలి. ' ఇ ' కీ మాత్ర, 'ఈ ' కీ మాత్ర అక్షరానికి గుడిష మాదిరిగా, అదే ఈ క్రమంలో కుడి వైపు వాలినట్లు రాయాలి.

**ఒకే ఆకారంలో రాయాలి...**

ఆంగ్లంలో ఏ, సీ, ఈ, ఐ, ఎం, ఎన్, ఓ, ఆర్, ఎస్, యూ, వీ, డబ్ల్యూ, ఎక్స్ అక్షరాలు మధ్య భాగాన వచ్చేటట్లు రాయాలి. బీ, డీ, ఎఫ్, హెచ్, కే, ఎల్, టీ అక్షరాలు పైకి వెళ్ళేలా రాయాలి. జీ, జే, పీ, క్యూ, వై, జడ్ అక్షరాలు కిందకు వచ్చేటట్లు రాయాలి. కర్సివ్ రైటింగ్ గాని, లూసిడా రైటింగ్ గానీ ఏదైనా రాయవచ్చు. అక్షరాలు వాలేటట్లు రాయగూడదు. క్యాపిటల్ లెటర్స్(పెద్ద అక్షరాలు) పెద్ద సైజులో, స్మాల్ లెటర్స్(చిన్న అక్షరాలు) చిన్న సైజులో రాయకూడదు.

**గుర్తులను గుర్తుంచుకోవాలి...**

గణితంలో అంకెలు ఒకటి నుంచి తొమ్మిది వరకు చక్కగా రాయగలగాలి. సున్న అంకె '0' ను 'శీ ' లా రాయవద్దు. సున్న అంకె '0' ను రాయడం బాగా ప్రాక్టీస్ చేయాలి. సున్న, సమానత్వం, లెస్ దాన్(తక్కువ), గ్రేటర్ దాన్(ఎక్కువ), ప్లస్(కూడిక), మైనస్ (తీసివేత), మల్టిప్లికేషన్ లేదా ఇంటు (గుణకారం), డివిజన్ (భాగహారం) గుర్తులు అయిన 0, =, ది, ౧, +, −, ఐ, ÷ గుర్తులను స్పష్టంగా రాయాలి. ఎక్స్(×), వై(ఎ), స్క్వేర్, స్క్వేర్ రూట్ ()లను సరిగ్గా రాయాలి. స్టెప్స్ చిన్నవిగా పెద్దవిగా వచ్చినప్పుడు ఆకట్టుకునేలా రాయాలి. గ్రాఫ్ లను పెన్సిల్ తో గీయాలి. గ్రాఫ్ గీయడానికి పెన్సిల్ ను సన్నగా చెక్కుకోవాలి. స్కేలు ను గ్రాఫ్ పై భాగంలో కుడివైపున పెన్సిల్ తో రాయాలి.

**పెన్సిల్ తో బొమ్మలను గీయాలి....**

సైన్స్ లో భాగమైన భౌతిక రసాయన శాస్త్రం, జీవశాస్త్రం పరీక్షల్లో ప్రశ్నపత్రానికి సమాధానాలు రాసేటప్పుడు అక్షరాలు గుండ్రంగా తప్పులు లేకుండా రాయాలి. తెలుగు మాధ్యమంలో సమాధానం రాసేవారు అక్షరాలను రాసే క్రమంలో తెలుగు రాసేటప్పుడు పాటించే నియమాలను పాటిస్తూ రాయాలి. ఆంగ్ల మాధ్యమంలో సమాధానాలు రాసేవారు ఆంగ్లం రాసేటప్పుడు పాటించే నియమాలను పాటించాలి. ప్రయోగాల పటాలు, బొమ్మలు బాగా వేయాలి. పెన్సిల్ తో పటాలను బొమ్మలను గీసి భాగాలను గుర్తించి వాటి పేర్లను పెన్నుతో రాయవచ్చు. పటాలు బొమ్మల యొక్క భాగాలను గుర్తించి కుడి వైపున రాయాలి.

**మ్యాప్ పాయింటింగ్ లో జాగ్రత్తలు....**

సాంఘిక శాస్త్రం తెలుగు మాధ్యమంలో సమాధానం రాసేవారు అక్షరాలను రాసే క్రమంలో తెలుగు అక్షరాలను రాసేటప్పుడు పాటించే నియమాలు, ఆంగ్ల మాధ్యమంలో సమాధానాలు రాసేవారు ఆంగ్ల అక్షరాలను రాసేటప్పుడు పాటించే నియమాలు పాటిస్తూ సమాధానాలు రాయాలి. మ్యాప్ పాయింటింగ్ సరిగ్గా గుర్తించాలి.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఆరోగ్యశాఖ అధికారి.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ జిల్లాలోని జగన్నాథపురం ఎంపీ బంజర మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆశా డే సందర్భంగా తనిఖీ చేయడం జరిగినది .జగన్నాథపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గ్రామ ప్రజలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ శాశ్వత నిర్మాణం గురించి మాట్లాడడం జరిగినది.ఆషాడే సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో గర్భిణీ స్త్రీల రిజిస్ట్రేషన్ నమోదు ప్రభుత్వఆసుపత్రి లో కాన్పులు జరిపించాలని, సిజేరియన్లకు తావివ్వకూడాదు. గర్భిణీలను నమోదు చేసినప్పటి నుంచి కాన్పు అయ్యేంతవరకు వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి ,ప్రత్యేకంగా గుత్తి కోయ హ్యాబిటేషన్లలో ఈ కార్యక్రమాలు పటిష్టంగా చేపట్టాలి .రికార్డులు సక్రమంగా నిర్వహించాలి . ఎం సి హెచ్ కార్డులు అర్హులందరికీ అందజేయాలని రక్తహీనత రాకుండా వారికి ఐరన్ మాత్రలు ఎప్పటికప్పుడు ఇస్తూ అవసరమైన వారిని ప్రభుత్వాసుపత్రికి తీసుకుని వెళ్లి వారికి రక్తం ఎక్కించాలని తెలియజేశారు అదే విధంగా గర్భిణీ స్త్రీలకు తల్లులకు విహెచ్ఎన్ డి నిర్వహించినప్పుడు వారికి తల్లిపాల ప్రాముఖ్యత వ్యాధి నిరోధక టీకాలు వ్యక్తిగత శుభ్రత చేతుల శుభ్రత గురించి కుటుంబ నియంత్రణ గురించి కచ్చితంగా తెలియజేయాలని సూచించారు జిల్లాలో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతున్న లెప్రసీ నిర్మూలన కార్యక్రమంలో విజయవంతం చేయాలని ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంను కూడాపటిష్టంగా నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని కాలేజీలలో పాఠశాలలలో సమావేశాలను నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని , ఆశలకు ఏఎన్ఎం లకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆశాడే నందు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సూపర్వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు.

# దమ్మపేటలో వినూత్న వ్యవసాయ, పశుపోషణ యూనిట్ల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్

తెలంగాణ పత్రిక దమ్మపేట ఫిబ్రవరి 3

ఈ రోజు జిల్లా కలెక్టర్ మరియు ఆయన తన యానిమల్ హస్బెండరీ ఏడి అమయ్ కుమార్ దమ్మపేట మండలం నాగుపల్లి నందు మహిళా సంఘ సభ్యుల ఆద్వర్యంలో నడుస్తున్న కౌజుపిట్టల పెంపకం యూనిట్ ని పరిశీలించడం జరిగింది. గుడ్లను పొడిగించడం పిల్లల ను పెంపడం వంటి ప్రక్రియను యజమాని ప్రసాద్ ,కృష్ణవేణి దంపతుల ద్వారా తెలుసుకోవడం జరిగింది. ఈ యూనిట్ ద్వారా ఇప్పటికే జిల్లాలో వివిధ మండలలాల కు ఆసక్తి కలిగిన సంఘ సభ్యులకు పిల్లల ను పంపిణీ చేయడం జరుగుతుంది. రాబోయే రోజుల్లో మరింత ఉత్పత్తి పెంచాలని అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు యంత్రాల కొరకు ప్రతిపాధనలు తయారు చేసి నాబార్డ్ ద్వారా అందజేయవలెనని ఎ.పి.యం కి సూచించడం జరిగింది. అదేవిధంగా లింగాలపల్లి గ్రామంలో చాపా బాలకృష్ణ అనే గిరిజన యువరైతు ఉదయ్ ఆక్వా ద్వారా ఏర్పాటు చేసిన కొరమీను చేపల యూనిట్ ని పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఇప్పటికే బాలకృష్ణ తన ఆయిల్ ఫామ్ తోటలో ఏవిదమైన రసాయన మరియు క్రిమి సంహారక మందులు వాడకుండా కేవలం ఘన,ద్రవ జీవామృతాల ద్వారానే మంచి దిగుబడి సాధించడం జరిగింది. అతని ఆసక్తి ని గమనించిన కలెక్టర్ సెర్ఫ్ ద్వారా సమీకృత ప్రకృతి వ్యవసాయం చేయించవలసినదిగా స్థానిక ఎ.పియం కి తెలియజేసినారు. ఈ



కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్ర రెడ్డి తో పాటుగా గ్రామ సమాఖ్య సభ్యులు మరియు స్థానిక సర్పంచ్ పాల్గొన్నారు.

# 41వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి


మిర్యాలగూడ ప్రతినిధి//ఫిబ్రవరి 3:(తెలంగాణ పత్రిక):-

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 41వ వార్డు శాఖ సమావేశం గ్రామ శాఖ కార్యదర్శి గోలి రమేష్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ ఈ 41వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు సిపిఐ పార్టీ సభ్యులు మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ వాళ్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేయాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు వచ్చేటప్పుడు 41వ వార్డుకు ఎక్కువ వచ్చే విధంగా చూడాలని వారన్నారు అదే విధంగా మిర్యాలగూడలో ఉన్న 48వార్డులలో సిపిఐ పార్టీ నాయకులు సభ్యులు సానుభూతి పరులు కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు పై ఓటు వేయాలని వారన్నారు. ఈ సమావేశానికి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అంజన్న పెల్లి రామలింగం మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరి నాగమణి, తెలుగు మహేష్ ఎండి



రైమ్నా గోలి సుజాత, చంద్రకళ, పూలమ్మ గోలి చంద్రయ్య, గుంజ లక్ష్మి, సత్యవతి, విజయ్ కుమారి, మౌనిక లక్ష్మీ, లాజర్ బాబు, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, మంగమ్మ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో



- విలేకరులకు ఎమ్మార్వో పూల్ సింగ్ చౌవాన్ ఘన సత్కారం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక

ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో విలేకరులు ఉప్పల్ మండల ఎమ్మార్వో చౌహన్ పూల్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో విలేకరులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తోందని ప్రశంసించారు ప్రజల సమస్యలను




ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రజల వరకు సమర్థవంతంగా చేరవేయడంలో మీడియా మిత్రుల సహకారం అవసరమని తెలిపారు రాబోయే రోజుల్లో ప్రజా హిత కార్యక్రమాలు సామాజిక సేవా కార్యక్రమాల్లో విలేకరులతో సమన్వయంతో ముందుకు సాగుతామని ఎమ్మార్వో హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్‌తో పాటు పలువురు విలేకరులు పాల్గొన్నారు.

# బోధన్ లో మొదలైన రైల్వే అండర్ గ్రౌండ్ పనులు చేస్తున్నారు

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి.3.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని రైల్వే గేటు పనులు ఈరోజు నుంచి చేపట్టారు కాబట్టి ప్రజలు రైల్వే గేట్ పనులను దృష్టిలో పెట్టుకొని దయచేసి గమనించగలరు రైల్వే శాఖ వారు చేస్తున్న విజ్ఞప్తి బోధన్ పట్టణం నుండి బెల్లాల్, మోస్రా వెళ్లే దారిలో హనుమాన్ టెక్డి వద్ద ఉన్న రైల్వే ట్రాక్ వద్ద చేపడుతున్న అండర్ గ్రౌండ్ పనులను రైల్వే అధికారులు మంగళవారం ప్రారంభించారు. జేసీబీ తో రోడ్డు ను తోడేసి రోడ్డు కు అడ్డంగా ముళ్ల కంచెను ఏర్పాటు చేశారు. రైల్వే అండర్ గ్రౌండ్ పనులు కొనసాగుతున్నందున అటు వైపుగా ప్రయాణించే ప్రయాణికులు, వాహన దారులు, గ్రామస్థులు, ప్రజలు గమనించాలని రైల్వే అధికారులు సూచించారు. బెల్లాల్, అమ్దాపూర్, ఊట్పల్లి, మోస్రా గ్రామాల వైపు వెళ్లే వారు రాకాసిపేట్ మీదుగా వెళ్లాలన్నారు.




# పశువుల దాహాన్ని తీర్చిన సర్పంచ్ అనుముల భాస్కర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో నూతన గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ చేస్తున్న అభివృద్ధి పనులకు గ్రామస్తుల నుండి విశేషమైన ప్రశంసలు అందుతున్నాయి. మంగళవారం పశువుల దగ్గర ఉన్న బోర్‌ను సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో రిపేర్ చేయించడంతో గ్రామంలో సంతోష వాతావరణం నెలకొంది.గత కొన్ని రోజులుగా పశు వులకు నీరు అందించే బోర్ పనిచేయకపోవడంతో పశువులు నీరు తాగడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ఈ విషయాన్ని గమనించిన గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఎలాంటి ఆలస్యం లేకుండా సంబంధిత సిబ్బందిని పిలిపించి మంగళవారం బోర్‌ను పూర్తిగా రిపేర్ చేయించారు. పశువుల నీటి సమస్యను చెప్పిన వెంటనే స్పందించిన సర్పంచ్ అనుముల భాస్కర్ సేవాభావాన్ని గ్రామస్తులు కొనియాడుతున్నారు. "గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా సర్పంచ్ వెంటనే స్పందిస్తున్నారు. పశువుల కష్టాన్ని గుర్తించి బోర్ రిపేర్ చేయించడంతో పశువులకు నీటి సమస్య పూర్తిగా తొలగింది" అని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచే గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచ్ అనుముల భాస్కర్ చురుకుగా



వ్యవహరిస్తున్నారని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ అనుముల భాస్కర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ప్రలోభావాలకు తావు లేదు

- ఎన్నికల సంఘం నియమాలను అనుసరించే గుర్తుల కేటాయింపు
- మున్సిపల్ సాధారణ ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 ఫిబ్రవరి

మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ ఎన్నికల్లో ఎలాంటి ప్రభావాలకు తావు లేదని మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకు రవి కిరణ్ అన్నారు. మంగళవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలోఆర్డీవోలు ,మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. వెస్లీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా, నిష్పక్షపాతంగా,ప్రజాస్వామ్యబద్ధంగా, ఎన్నిక జరగాలని, ఎవరైనా బలవంతంగా ప్రలోభాలు చేసిన, బెదిరించిన, చట్టరీత్యా చర్యలు తప్పవని తెలిపారు. ఎన్నికల సంఘం నియమాలను అనుసరించే గుర్తుల కేటాయింపు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవులు రాజకీయంగా ఎదగాలి.. దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట సర్పంచ్ చేకూటి మహేష్ యాదవ్ తోపాటు యాదవ వార్డు సభ్యులను అఖిలభారత యాదవ మహాసభ గంభీరావుపెట్ మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఘనంగా శనివారం సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా ఎదగాలని ఐకమత్యంగా ఉండాలని కోరారు కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మామిళ్ల రాజు యాదవ్ బురవేణి రాజు యాదవ్ ఎక్కల దేవి చంద్రం యాదవ్ యాదవ సంఘం మల్లారెడ్డిపేట అధ్యక్షులు బండ దేవరాజు యాదవ్ వార్డు మెంబర్లు మౌనిక యాదవ్ చేకూటి పెద్ద అంజయ్య యాదవ్ శ్రవణ్ యాదవ్ గొడుగు దేవయ్య యాదవ్ గుడికడి శ్రీకాంత్ యాదవ్ కొమురయ్య అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడప ప్రచారం నిర్వహించిన

-కాంగ్రెస్ పార్టీ 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గాజుల విమల-రాము



నర్సంపేట ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక

నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 26వ వార్డులో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాజుల విమల-రాము వార్డులోని గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది..ఈ సందర్భంగా 26వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గాజుల విమల-రాము మాట్లాడుతూ చేతి గుర్తు ఓటు వేసి గెలిపించాలని, వార్డు అభివృద్ధికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వార్డును ముందు వరసలో నిలబెడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు పేరం బాబురావు, గాజుల రమేష్, వడ్డే కుమారస్వామి-భాగ్య, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, జూలపల్లి రాజేశ్వర్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల రవి, కొత్తగట్టు ప్రశాంత్, నిరటి శివ, కంకి రాకేష్, తదితరులు పాల్గొన్నారు..